www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

గురువారం | 6-6-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 51 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, వైశాఖమాసం, బహుళపక్షం; తిథి: అమావాస్య సా. 6.09 తదుపరి పాడ్యమి; నక్షత్రం: రోహిణి రా. 8.16 తదుపరి మృగశిర; వర్జ్యం: మ.12.36-2.28, రా.1.44-3.18, దుర్ముహూర్తం: ఉ.10.03-10.55, మ.3.15-4.07, అమృతఘడియలు: సా.5.12-6.44, రాహుకాలం: మ.1.30-3.00, సూర్యోదయం: 5.43, సూర్యాస్తమయం: 6.44 | హైదరాబాద్ సిటీ *

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru




తీన్మార్ మల్లన్న ముందంజ

తొలి రౌండ్‌లో 7,670 ఓట్ల ఆధిక్యం

కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

14

- అమిత్ షాకు శాఖ మార్పు?
- కొత్త కేబినెట్‌లో పలువురు తాజా మాజీలకు ఉద్వాసన
- టీడీపీ, జేడీయూలకు కీలక శాఖలు దక్కే అవకాశం!



ఢిల్లీలో జరిగిన ఎన్డీయే నేతల సమావేశంలో మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జేడీయూ చీఫ్ నితీశ్‌కుమార్

మోదీ.. మూడోస్సారి!

ఎన్డీయే సారథిగా మళ్లీ ఏకగ్రీవ ఎన్నిక

కూటమి భేటీలో బాబుకు ప్రత్యేక ప్రాధాన్యం

రేపు ఎన్డీయే పక్ష ఎంపీల సమావేశం

కూటమి నేతగా లాంఛనంగా మోదీ ఎన్నిక

అనంతరం రాష్ట్రపతిని కలిసి నివేదన

8 లేదా 9న మోదీ సహా కేబినెట్ ప్రమాణం

కేంద్ర మంత్రివర్గంలో చేరతాం

ప్రధాని ప్రమాణానికి హాజరవుతా

12న మా ప్రమాణానికి మోదీని ఆహ్వానిస్తా

టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడి

గెలుపోటములు సహజమే: నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నరేంద్ర మోదీని ముచ్చటగా మూడోసారి ఎన్డీయే సారథిగా భాగస్వామ్య పక్షాల నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 8 లేదా 9న మోదీ, కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఎన్డీయే మిత్రపక్షాల సమావేశం జరిగింది. ఎన్డీయేలో బీజేపీ తర్వాత అత్యధిక స్థానాలున్న చంద్రబాబుకు ఈ భేటీలో ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. మోదీ పక్కనే ఆయన ఆసీనులయ్యారు. దాదాపు గంటన్నర జరిగిన భేటీలో చంద్రబాబుతోపాటు జనతాదళ్ (యు) అధ్యక్షుడు, బిహార్ సీఎం నితీశ్‌కుమార్, శివసేన అధినేత, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, జనసేనాని పవన్ కల్యాణ్, ఎల్‌జేపీ (రాంవిలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ సహా విత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. మోదీనే కూటమి సారథిగా ఎన్నుకోవాలని ప్రతిపాదించారు. సదరు తీర్మానంపై 16 పార్టీలకు చెందిన 21 మంది ఎన్డీయే నేతలు సంతకాలు చేశారు. శుక్రవారం ఎన్డీయే ఎంపీల సమావేశం

మిగతా 2వ పేజీలో...

శిరసా నమామి

నా జీవితంలో ఇంత అద్భుతమైన ప్రజాతీర్పు చూడలేదు

టీడీపీ, ఏపీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలి

పాలకులం కాదు.. ప్రజా సేవకులం

పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ చూపించారు 12

ఆయన పాలనపై జనం తిరగబడ్డారు

దేశవిదేశాల నుంచి వచ్చి ఓట్లేశారు

కూటమికి 55 శాతానికిపైగా ఓట్లు

టీడీపీ అధినేత చంద్రబాబు

వేచి చూస్తాం

బీజేపీ పాలన వద్దని దేశ ప్రజలు తీర్పు ఇచ్చారు

వారి ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రయత్నిస్తాం



ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన ఇండియా కూటమి నేతలు

మోదీకి నైతికంగా ఘోర పరాభవం.. బీజేపీ ఫాసిస్టు పాలనపై పోరాటాన్ని కొనసాగిస్తాం

భావసారూప్య పార్టీలను ఆహ్వానిస్తున్నాం.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

ఆయన నివాసంలో ఇండియా కూటమి నేతల సమావేశం.. భవిష్యత్ కార్యాచరణపై చర్చ

న్యూఢిల్లీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): తమను బీజేపీ ప్రభుత్వం పాలించవద్దని దేశ ప్రజానీకం కోరుకున్నారని, వారి ఆకాంక్షను నెరవేర్చటానికి సరైన సమయంలో సరైన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెప్పారు. తద్వారా కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు అవకాశాలపై వేచి చూసే ధోరణితో ఉన్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. ఎన్నికల్లో దేశప్రజలు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు ఇచ్చారని, బీజేపీకి మెజారిటీ ఇవ్వలేదని గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు బుధవారం ఖర్గే నివాసంలో సమావేశమయ్యారు. రెండు గంటలపాటు జరిగిన ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడారు. తమ కూటమికి ప్రజలు మద్దతు పలికారని, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు బీజేపీకి, ఆ పార్టీ అనుసరించే విద్వేష, విద్వేష పూరిత, అవినీతి రాజకీయాలకు

మిగతా 2వ పేజీలో...



సమావేశానికి ఉద్ధవ్ గైర్హాజరు

కాంగ్రెస్‌పై గుర్రుగా ఉన్నారని ప్రచారం 2



మార్కెట్‌కు చంద్ర కళ

ఎన్డీయేకు బాబు భరోసాతో భారీ కొనుగోళ్లు

సెన్సెక్స్ 2,303 పాయింట్లు అప్

736 పాయింట్లు పెరిగిన నిఫ్టీ

హెరిటేజ్ ఫుడ్స్ 20 శాతం వృద్ధి

రూ.13.22 లక్షల కోట్ల సంపద వృద్ధి 9



హేమపై సస్పెన్షన్?

చర్యలకు సిద్ధమైన 'మా' క్రమశిక్షణ కమిటీ

నేడు అధికారిక ప్రకటన చేసే చాన్స్ 10

హేమను 24 గంటల పాటు కస్టడీకి తీసుకున్న బెంగళూరు సీసీబీ పోలీసులు



బాలుడిని చంపి పీక్కుతిన్నాయి..!! 13

వీధి కుక్కల దాడిలో ఆరేళ్ల పిల్లాడి మృతి

మియాపూర్ డంపింగ్ యార్డులో దారుణం

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ.. ఆత్మప్రబోధానుసారం నడుచుకోండి



బీజేపీతో కేసీఆర్ బేరసారాలు.. మీ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి ఓట్లు బదలాయించారు

అందుకే బీజేపీ గెలిచిన ఏడు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్లు దక్కలేదు

కేసీఆర్ ఉన్నంతకాలం కుట్రలు, కుతంత్రాలు

ఎన్నికల ఫలితాలను ఉగాది పచ్చడిలా స్వీకరిస్తా

ఏపీతో సమస్యల్ని పరిష్కరించుకుంటాం

మోదీని ప్రజలు తిరస్కరించారు.. ఆయన మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదు: సీఎం రేవంత్

డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

సోనియాగాంధీని ఆహ్వానిస్తాం: సీఎం

ఇక ఏటా ఆ రోజున తెలంగాణ తల్లి ఉత్సవం

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బీజేపీతో బేరసారాలు చేసుకుంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఇప్పటికైనా ఆలోచించి.. ఆత్మప్రబోధానుసారం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు ఆత్మబలిదానం చేసుకుని.. అవయవదానం చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించారని అన్నారు. బీజేపీ గెలిచిన 8 సీట్లకుగాను ఏడు సీట్లలో బీఆర్ఎస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. బుధవారం సీఎం రేవంత్ తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల బరిలో కేసీఆర్ బలహీన అభ్యర్థులను నిలిపి.. బీఆర్ఎస్ శ్రేణులను బీజేపీ కోసం పని చేయిస్తున్నారని తాను ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పుడే చెప్పానని గుర్తు చేశారు. సిద్దిపేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో బీఆర్ఎస్‌కు వచ్చిన ఓట్లను చూస్తేనే అది

మిగతా 13వ పేజీలో...

భవిష్యత్తులో బీజేపీ ప్రభుత్వమే

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే సంకేతం

రేవంత్ ఆరు నెలల్లోనే చీకొట్టించుకున్నారు: ఈటల

లాబీయింగ్ చేయను

పార్టీ ఏ పదవి ఇచ్చినా చేస్తా: అరుణ

నోట్ల కట్టలతో దొరికిన దొంగ విమర్శిస్తే ఎలా?

సీఎం రేవంత్‌పై మండిపడ్డ రఘునందన్ రావు 14

జగన్ కేసుల్లో విచారణ వేగవంతం!

దాదాపు 130 డిశ్చార్జి పిటిషన్లు పరిష్కారం కాలేదు

ఈ కేసుల్లో 2023 నవంబరు 24 తర్వాత తీర్పుల్లేవు

సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఆయా కోర్టులకు పంపాలి

రిజిస్ట్రీని ఆదేశించిన తెలంగాణ హైకోర్టు ధర్మాసనం



హైదరాబాద్/అమరావతి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రతినిధులకు సంబంధించిన కేసుల విచారణను వేగవంతంగా పూర్తిచేయడానికి తెలంగాణ హైకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎంపీ, ఎమ్మెల్యేలపై నమోదైన కేసుల విచారణను హైకోర్టులు పర్యవేక్షించాలని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించిన నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ టి. వినోద్‌కుమార్ ధర్మాసనం ప్రత్యేకంగా పిటిషన్‌ను రిజిస్టర్ చేసి విచారణ చేపడుతోంది. ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి దాదాపు 130 డిశ్చార్జి పిటిషన్లు పరిష్కారం కాలేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. వీటి పరిష్కారానికి

మిగతా 12వ పేజీలో...



హైదరాబాద్ నగరంలో చెరువును తలపిస్తున్న రహదారి

తొలకరి పలకరింపు

హైదరాబాద్‌లో కుండపోత.. బేగంబజార్‌లో 8.8 సెం.మీ.

నల్లగొండ జిల్లా మద్దిరాలలో 5, చౌటుప్పల్‌లో 4 సెం.మీ.

భద్రాద్రి, రంగారెడ్డి జిల్లాల్లో పిడుగుపాటుకు ఇద్దరి మృతి

మంగళ్‌హాట్‌లో గుట్టపై నుంచి రాయిపడి చిన్నారి దుర్మరణం

వచ్చే 2 రోజులు వర్షాలే.. పాలమూరు, రంగారెడ్డిలో భారీగా!

హైదరాబాద్‌లో మెట్రో రైలు సర్వీసులకు అంతరాయం 14

మోదీ ప్రభంజనానికి బ్రేక్!



ఎన్డీయే గెలిచినా తగ్గిన నరేంద్రుడి ప్రభ

తొలిసారిగా సంకీర్ణంపై ఆధారపడే పరిస్థితి

కాంగ్రెస్ నేతృత్వంలో పుంజుకున్న ఇండియా కూటమి

ఎన్నికల ఫలితాలపై అంతర్జాతీయ మీడియా స్పందన

వాషింగ్టన్/లండన్, జూన్ 5: భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికలను యావత్ ప్రపంచం ఆసక్తిగా గమనించింది. మంగళవారం విడుదలైన ఫలితాలపై వివిధ దేశాల మీడియా స్పందించింది. భారత్‌లో మోదీ ప్రభంజనానికి బ్రేక్ పడినట్లు అంతర్జాతీయ మీడియా అభివర్ణించింది. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పుంజుకున్నట్లు పేర్కొంది. 543 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగగా.. బీజేపీ 240 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 99 స్థానాల్లో గెలుపొందింది. ఏదేమైనప్పటికీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావాల్సిన 272 సీట్ల

మిగతా 2వ పేజీలో...

కాంగ్రెస్ స్థానం పదిలం! 14

అసెంబ్లీ.. లోక్‌సభల్లో.. 64 సెగ్మెంట్లలో ఆధిక్యం

కంటోన్మెంట్ గెలుపుతో 65కు పెరిగిన బలం

కమలం కమాల్.. కారు ఢమాల్

లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో రాష్ట్రంలో మారిన రెండు పార్టీల స్థానాలు

అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా మెజారిటీల్లో మొదటి రెండు స్థానాల్లో కాంగ్రెస్, బీజేపీ

8 నుంచి 45 స్థానాలకు పెరిగిన బీజేపీ ఆధిపత్యం

39 నుంచి 3 స్థానాలకు తగ్గిన బీఆర్ఎస్ బలం

గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాకలోనే ఎక్కువ ఓట్లు

మజ్లిస్‌కు ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ మెజారిటీ



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామాను సమర్పిస్తున్న మోదీ

17వ లోక్‌సభ రద్దుకు రాష్ట్రపతి ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): దేశంలో 17వ లోక్‌సభ రద్దైంది. బుధవారం ఉదయం ఢిల్లీలోని ప్రధాని నివాసంలో కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఇందులో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కోసం ప్రస్తుత లోక్‌సభ రద్దుకు సిఫారసు చేశారు. అనంతరం మోదీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. తనతో సహా మంత్రివర్గ సహచరుల రాజీనామాలను రాష్ట్రపతి ముర్ముకు అందజేశారు. ఆమె వాటికి ఆమోదం తెలిపారు. కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారం జరిగేవరకు ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని రాష్ట్రపతి కోరారు. ప్రస్తుత లోక్‌సభ కాల పరిమితి జూన్ 16 వరకు ఉంది. కాగా, కొత్త మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి రాష్ట్రపతి భవన్ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇందులోభాగంగా బుధవారం నుంచి 9వ తేదీ వరకు సందర్శకులకు అనుమతి రద్దు చేశారు.

18వ లోక్‌సభకు 74 మంది మహిళలు

న్యూఢిల్లీ, జూన్ 5: తాజా లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 74 మంది మహిళలు ఎంపీలుగా విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో గెలిచినవారితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే. అప్పుడు మొత్తం 78 మంది ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా చూస్తే... పశ్చిమ బెంగాల్ నుంచి అత్యధికంగా 11 మంది మహిళలు ఎంపీలుగా ఎన్నికయ్యారు. కాగా ఈ ఎన్నికల్లో మొత్తం 797 మంది మహిళలు బరిలో నిలిచారు. బీజేపీ అత్యధికంగా 69 మందికి, తర్వాత కాంగ్రెస్ 41 మందికి సీట్లు ఇచ్చాయి. ఎన్నికల కమిషన్ ప్రకటించిన వివరాల ప్రకారం... ఈ ఎన్నికల్లో బీజేపీ నుంచి 30 మంది మహిళలు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ నుంచి 14 మంది, టీఎంసీ నుంచి 11 మంది, సమాజ్‌వాదీ పార్టీ నుంచి నలుగురు, డీఎంకే నుంచి ముగ్గురు, జేడీయూ, ఎల్జేపీ(ఆర్)ల నుంచి ఇద్దరు చొప్పున మహిళలు ఎన్నికయ్యారు. తాజా ఎన్నికల్లో బీజేపీ నుంచి హేమమాలిని, టీఎంసీ నుంచి మహువా మొయిత్రా, ఎన్సీపీ నుంచి సుప్రియా సూలే, ఎస్పీ నుంచి డింపుల్ యాదవ్ తమ సీట్లు నిలబెట్టుకున్నారు. ప్రముఖ బాలీవుడ్ హీరోయిన్ కంగన, మీసా భారతి కూడా ఈ ఎన్నికల్లో విజయం సాధించారు.

ఒడిసా సీఎం నవీన్ పట్నాయక్ రాజీనామా

» 24 ఏళ్లు పదవిలో కొనసాగిన బీజేడీ అధినేత

భువనేశ్వర్, జూన్ 5: ఒడిసా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బిజూ జనతాదళ్ (బీజేడీ) ఓడిపోవడంతో ఆ పార్టీ అధ్యక్షుడు, సీఎం నవీన్ పట్నాయక్ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని బుధవారమిక్కడి రాజ్‌భవన్‌లో గవర్నర్ రఘుబర్ దాస్‌కు అందజేశారు. 2000వ సంవత్సరం మార్చి 5న తొలిసారి సీఎంగా ప్రమాణం చేసిన ఆయన.. 24 ఏళ్లు అప్రతిహతంగా ఆ పదవిలో కొనసాగారు. తాజా ఎన్నికల్లో బీజేపీ అనూహ్యంగా విజయం సాధించింది. 147 స్థానాల అసెంబ్లీలో 78 సీట్లు గెలుచుకుంది. బీజేడీ 51 స్థానాల్లో విజయం సాధించింది. ఇక రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీచేసిన నవీన్.. గంజాం జిల్లాలో సొంత నియోజకవర్గం హింజిలిలో 4,636 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో గెలిచారు. బోలంగీర్ జిల్లా కాంటాబాంజీలో కొత్త అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. 26 ఏళ్ల రాజకీయ జీవితంలో నవీన్ ఓడిపోవడం ఇదే తొలిసారి.

ప్రభుత్వంలో ఉండను.. పార్టీకి పని చేస్తా: ఫడణవీస్

ముంబై, జూన్ 5 : లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో బీజేపీ వైఫల్యానికి పూర్తి బాధ్యత తనదేనని ఆ పార్టీ నేత, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వంలో కొనసాగనని, రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి పని చేస్తానని తెలిపారు. ముంబైలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి తనని తప్పించాలని పార్టీ అధినాయకత్వాన్ని కోరుతానని చెప్పారు. అధిష్ఠానం సూచనల మేరకు ఈ అంశంలో తన కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. ఇక, సీఎం షిండే, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌తో ఉన్న సమన్వయ లోపాలను చర్చల ద్వారా పరిష్కరించుకుంటామని ఫడణవీస్ వివరించారు.

సహస్త్రతాళ్ ట్రెక్కింగ్‌లో తొమ్మిది మంది మృతి

ఉత్తరకాశీ/బెంగళూరు, జూన్ 5: ఉత్తరాఖండ్‌లో ట్రెక్కింగ్‌కు వెళ్లిన తొమ్మిది మంది కర్ణాటకవాసులు ప్రతికూల వాతావరణంలో చిక్కుకొని మరణించారు. కర్ణాటకకు చెందిన 18 మంది, మహారాష్ట్రకు చెందిన ఒకరు, స్థానిక గైడ్‌లు ముగ్గురుతో కూడిన మొత్తం 22 మంది బృందం మే 29న ఎగువ హిమాలయ ప్రాంతంలోని 4,100 నుంచి 4,400 మీటర్ల ఎత్తులో ఉన్న సహస్త్రతాళ్ ఆల్పైన్ సరస్సు వరకు ట్రెక్కింగ్‌కు బయలుదేరింది. ఈనెల 7 నాటికి ఈ బృందం తిరిగి రావాల్సి ఉండగా.. ప్రతికూల వాతావరణం వల్ల బృందం దారి తప్పింది. వారిలో కర్ణాటకకు చెందిన తొమ్మిది మంది మరణించినట్టు సమాచారం అందిందని కర్ణాటక అధికారులు తెలిపారు. మిగిలినవారిలో కొందరిని కాపాడామని, ఇంకొందరి జాడ కోసం వెతుకుతున్నామని కర్ణాటక సీఎం సిద్దరామయ్య తెలిపారు.

క్యూఎస్ టాప్ 150 వర్సిటీల్లో ఐఐటీ బాంబే, ఢిల్లీలు

న్యూఢిల్లీ, జూన్ 5: క్యూఎస్ టాప్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ బాంబే, ఐఐటీ ఢిల్లీ తొలి 150 స్థానాల్లో చోటు దక్కించుకున్నాయి. ఇదే జాబితాలో అమెరికాకు చెందిన మస్సాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ) వరుసగా 13వ సారి 1వ ర్యాంక్ నిలబెట్టుకుంది. రెండో స్థానంలో ఇంపీరియల్ కాలేజ్ లండన్, మూడో స్థానంలో ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ నిలిచాయి. ఈ మేరకు లండన్‌కు చెందిన క్యూఎస్ ప్రపంచ యూనివర్సిటీ ర్యాంకింగ్ -2025 వెల్లడించింది. ఈ జాబితా ప్రకారం గతేడాది 149వ స్థానంలో ఉన్న ఐఐటీ బాంబే ఇప్పుడు 118వ స్థానానికి చేరింది. అలాగే ఐఐటీ ఢిల్లీ 47 స్థానాలు మెరుగుపడి 150వ ర్యాంకు సాధించింది.

సునీతా.. ముచ్చటగా మూడోసారి



భారత సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ బుధవారం మూడోసారి అంతరిక్షంలోకి వెళ్లారు. బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లేందుకు ఉద్దేశించిన ప్రయోగం పలుమార్లు వాయిదా పడగా బుధవారం విజయవంతమైంది. ఆమెతో పాటు బుచ్ విల్‌మోర్ కూడా రోదసీలోకి వెళ్లారు. - హ్యూస్టన్

మోదీ.. మూడోస్సారి!

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుంది. ఆ సందర్భంగా వారంతా మోదీని లాంఛనంగా తమ నేతగా ఎన్నుకుంటారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరతారు. 8 లేద 9వ తేదీన మోదీ ప్రమాణ స్వీకారం చేస్తారు. శుక్రవారం ఎంపీల సమావేశం తర్వాత మిత్రపక్షాల నేతలు వేరుగా భేటీ అవుతారు. మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలి.. ఏ పార్టీకి ఎన్ని పదవులివ్వాలో చర్చిస్తారు. రాజకీయ అనిశ్చితికి ఆస్కారం లేకుండా త్వరత్వరగా ఈ ప్రక్రియ ముగించాలని చంద్రబాబు, నితీశ్ గట్టిగా సూచించినట్లు ఎన్డీయే వర్గాలు తెలిపాయి. కాగా, ఇప్పటివరకు కేంద్రమంత్రులుగా పని చేసిన కొందరికి ఉద్వాసన తప్పదని, అమిత్‌షాకు ఈసారి హోంశాఖ కాకుండా వేరే శాఖను కేటాయించవచ్చన్న ప్రచారం జరుగుతోంది. టీడీపీ, జేడీయూ ఎంపీలకు కీలక మంత్రిపదవులు దక్కే అవకాశాలున్నాయని ఎన్డీయే వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. మోదీ కేబినెట్‌లో చేరాలని తమ పార్టీ నిర్ణయించినట్లు చంద్రబాబు వెల్లడించారు. ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. శుక్రవారం తాను మళ్లీ ఢిల్లీ వస్తానని, మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా హాజరవుతానని ఆయన చెప్పారు. ప్రభుత్వంలో చేరేందుకు తాను ఎలాంటి డిమాండ్లూ పెట్టలేదన్నారు. తన మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీని ఆహ్వానించనున్నట్లు ఆయన వెల్లడించారు.

మోదీ పక్కనే బాబు, నితీశ్

ఎన్డీయే సమావేశంలో చంద్రబాబుకు అత్యంత కీలక ప్రాధాన్యం లభించింది. ప్రధాని తన పక్కనే ఆయన్ను కూర్చోబెట్టుకున్నారు. బాబు పక్కన నితీశ్, ఆయన పక్కన షిండే కూర్చున్నారు. భేటీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఆ పార్టీ అగ్ర నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, ఎన్సీపీ (అజిత్ పవార్) నేత ప్రఫుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో చంద్రబాబుతో పాటు ప్రతి ఒక్కరూ మాట్లాడుతూ మోదీ నాయకత్వాన్ని సమర్థించారు. దేశ నిర్మాణం కోసం ఆయన కష్టపడి పనిచేశారని, ఆయన నాయకత్వంలో దేశం కొత్త పుంతలు తొక్కిందని, ప్రపంచ దేశాల్లో భారత్ గౌరవాన్ని ఇనుమడింపచేశారని ప్రశంసించారు. 'వికసిత్ భారత్'పై ఆయనకు స్పష్టమైన దృక్పథం ఉందని తెలిపారు. పేదరిక నిర్మూలన దిశగా మోదీ కృషిని శ్లాఘించారు. గత పదేళ్లలో మోదీ నాయకత్వంలో అవలంబించిన ప్రజా సంక్షేమ పథకాల వల్ల ప్రతి రంగంలోనూ దేశం అభివృద్ధి చెందిందని, ఆరు దశాబ్దాల తర్వాత భారత ప్రజలు మూడో సారి స్పష్టమైన మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారని తీర్మానంలో పేర్కొన్నారు. భారత దేశ వారసత్వ సంపదను కాపాడుతూ.. ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, దేశాభివృద్ధికి ఎన్డీయే కృషి చేస్తుందన్నారు.



ఎన్డీయే కూటమి నేతల అభివాదం

చరిత్రాత్మక తీర్పు

ఎన్డీయే ప్రభుత్వానికి అనుకూలంగా ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత కేంద్రంలో ఒకే ప్రభుత్వం వరుసగా మూడోసారి కొలువుదీరడం ఇదే ప్రథమమన్నారు. ఈ ఘన విజయంలో చంద్రబాబుది కీలక పాత్రని కొనియాడారు. 543 స్థానాల లోక్‌సభలో ఎన్డీయే తాజా ఫలితాల్లో 293 స్థానాలు సాధించగా.. ఇందులో బీజేపీ వాటా 240. సొంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు 272 స్థానాలు అవసరం కాగా.. ఆ పార్టీ 32 సీట్ల దూరంలో ఉండిపోయింది. ఈ నేపథ్యంలో ఎన్డీయేలో బీజేపీ తర్వాత సంఖ్యాపరంగా టీడీపీ (16), జేడీయూ (12) పెద్ద పార్టీలు కీలకంగా మారాయి.

జయాపజయాలు రాజకీయాల్లో భాగం!

గెలుపు, ఓటమి అనేవి రాజకీయాల్లో భాగమని ప్రధాని మోదీ అన్నారు. గడిచిన పదేళ్లలో బాగా పనిచేశామని, అదే ఒరవడిని కొనసాగిస్తామని చెప్పారు. బుధవారం ఢిల్లీలో ఎన్డీయే సర్కారు చివరి కేబినెట్ భేటీలో మోదీ మాట్లాడారు. పదేళ్లలో ఉత్తమ పనితీరు కనబర్చారంటూ కేంద్ర మంత్రులను ప్రశంసించారు. జయాపజయాలు రాజకీయాల్లో భాగమని, అంకెల క్రీడ కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు.

బాబు బస వద్ద భారీ జన సందోహం

ఢిల్లీలో చంద్రబాబు బస చేసిన అశోకా రోడ్డులోని టీడీపీ ఎంపీ రామ్మోహన్‌నాయుడి నివాసానికి భారీ ఎత్తున జనం తరలివచ్చారు. ఆయన బయటకు రాగానే చంద్రబాబు జిందాబాద్, తెలుగుదేశం జిందాబాద్ అని నినాదాలు చేశారు. టీడీపీ అధినేతను కలుసుకునేందుకు ఢిల్లీలోని ప్రముఖ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, రాజ్‌దీప్ సర్దేశాయ్, వినోద్ శర్మ సహా పలువురు సీనియర్ జర్నలిసులు వచ్చారు. సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, జీవీ రావు కూడా ఆయన్ను కలిశారు. కాగా.. చంద్రబాబు తిరిగి వెళ్లే ముందు తెలంగాణ భవన్‌లో ఉన్న తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

12న బాబు ప్రమాణ స్వీకారం

అమరావతి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఏపీ సీఎంగా చంద్రబాబు ఈ నెల 12న పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తొలుత ఈ నెల 9న ప్రమాణం చేయాలనుకున్నారు. అయితే ప్రధాని మోదీ, కేంద్ర కేబినెట్ 8 లేదా 9న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో 12న తాను పదవీప్రమాణం చేయాలని చంద్రబాబు నిర్ణయించారు.



లోక్‌సభ రద్దుకు ముందు కేంద్ర క్యాబినెట్‌కు రాష్ట్రపతి విందు

చంద్రబాబుతో స్టాలిన్ భేటీ

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ బుధవారం ఢిల్లీ విమానాశ్రయంలో చంద్రబాబును కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించినందుకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం ఆయన ట్వీట్ చేస్తూ..'తలైవర్ కలైంగర్ కరుణానిధికి సుదీర్ఘకాలం మంచి మిత్రుడైన చంద్రబాబును ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కలిశాను. శుభాకాంక్షలు తెలియజేశాను. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నడుమ ఉన్న సోదర సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషిచేస్తాం. కేంద్ర ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని.. దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం కృషిచేస్తారని నాకు నమ్మకం ఉంది' అని తెలిపారు. ఎన్డీయే భేటీకి హాజరయ్యేందుకు చంద్రబాబు అమరావతి నుంచి ఢిల్లీ చేరుకోగా.. ఇండియా కూటమి సమావేశంలో పాల్గొనేందుకు స్టాలిన్ కూడా వెళ్లారు.

మోదీ ప్రభంజనానికి బ్రేక్!

(మొదటి పేజీ తరువాయి)

మార్కుని దాటేసింది. ఈ నేపథ్యంలో ఈ సారి ఎన్నికల్లో భారత ప్రధాని మోదీ ప్రభంజనం తగ్గిందని అమెరికాకు చెందిన ప్రముఖ మీడియా సంస్థ న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. గత పదేళ్లుగా భారత్ అంటే మోదీ... మోదీ అంటే భారత్.. అన్నట్టు ఉందని, అయితే ఈసారి ఫలితాలు ఊహించని విధంగా వచ్చాయని పేర్కొంది. మోదీ పదేళ్ల పాలనలో ఇది తిరోగమనమని చెప్పింది. అందరూ ఊహించినట్టు బీజేపీకి భారీ విజయం దక్కలేదని, విపక్షాల కూటమి అంచనాలకు విఎంచిన ఫలితాలు సాధించిందని 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' తెలిపింది. సార్వత్రిక ఎన్నికలు మోదీని, ఆయన పార్టీని షాక్‌కు గురిచేశాయని, ఓటర్లు విజేతలను ఇరకాటంలో పడేశారని వాషింగ్టన్ పోస్ట్ అభిప్రాయపడింది. 'పదేళ్ల తర్వాత మోదీ తొలిసారిగా సంకీర్ణ భాగస్వాములపై ఆధారపడే పరిస్థితి వచ్చింది' అని సీఎన్ఎన్ పేర్కొంది. మోదీకి మిత్రపక్షాల అవసరం వచ్చిందని 'రాయిటర్స్' పేర్కొంది. ఇక నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై దృష్టి సారించాల్సి ఉంటుందని అభిప్రాయపడింది. కాగా, ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమికి పునరుజ్జీవాన్ని అందించిందని, ఎగ్జిట్ పోల్స్, సర్వేలకు భిన్నంగా ఈ ఫలితాలు ఉన్నాయని బీబీసీ అభిప్రాయపడింది. మోదీ తన బ్రాండ్‌ను కోల్పోతున్నారని ఈ ఫలితాలు చెబుతున్నాయని, ఇది ఆయన పాలన పట్ల వ్యతిరేకతను సూచిస్తోందని పేర్కొంది. అలాగే ప్రతిపక్షాల్లో కొత్త ఆశలు చిగురింపచేశాయని తెలిపింది. గత దశాబ్ద కాలంలో ఎన్నడూలేనంత శక్తిమంతమైన ప్రతిపక్షాన్ని మోదీ ఎదుర్కోబోతున్నారని పేర్కొంది. ఈ ఎన్నికలు కాంగ్రెస్‌కు కొత్త జీవం పోశాయని కెనడాకు చెందిన సీబీసీ న్యూస్ రాసింది. మోదీ తన మూడో పదవీకాలంలో ప్రజా సమస్యలపై దృష్టిపెట్టవచ్చని 'చైనా డైలీ' అభిప్రాయపడింది. మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టాలంటే ముస్లింలతో సఖ్యతగా ఉండే పార్టీలతో కలసి నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఆ పార్టీల దయపై ఆయన ఆధారపడాల్సి వచ్చిందని పాక్ పత్రిక 'డాన్' పేర్కొంది.

వేచిచూస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా దీటైన జవాబుగా అభివర్ణించారు. 'రాజ్యాంగానికి మద్దతుగా ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది. ధరల పెరుగుదలకు, నిరుద్యోగానికి, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ తీర్పు ఇచ్చారు' అని పేర్కొన్నారు. మోదీ నేతృత్వంలో కొనసాగే బీజేపీ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించాలని కూటమి నిర్ణయించిందన్నారు. ఈ మేరకు కూటమి ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించిందని పేర్కొంటూ తీర్మానాన్ని ఖర్గే చదివి వినిపించారు. అంతకుముందు ఇండియా కూటమి నేతల సమావేశాన్ని ఉద్దేశించి ఖర్గే మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలలో మోదీకి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఐక్యంగా పోరాడిందని, భాగస్వామ్య పక్షాలన్నీ సమర్థవంతంగా పోరాడాయని పేర్కొంటూ కూటమి పార్టీల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మోదీకి, ఆయన అనుసరించే రాజకీయాలకు పూర్తి వ్యతిరేకమన్నారు. ఎన్నికల ఫలితాలు మోదీకి రాజకీయంగా తీవ్ర నష్టదాయకమని, నైతికంగా ఆయనకు ఘోర పరాభవాన్ని మిగిల్చాయని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, ప్రజాతీర్పును తుంగలో తొక్కటానికి మోదీ సిద్ధమయ్యారని విమర్శించారు. రాజ్యాంగ విలువలకు, ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయానికి కట్టుబడి ఉన్న పార్టీలను ఇండియా కూటమి ఆహ్వానిస్తుందని ఖర్గే పిలుపునిచ్చారు. కాగా ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలు, కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు గల అవకాశాలు, భవిష్యత్ వ్యూహంపై కూటమి నేతలు చర్చించారు. ఎన్డీఏలో కీలకంగా మారిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ అధినేత నితీశ్‌కుమార్‌లను కూటమిలోకి ఆహ్వానించే అవకాశాలపైనా మాట్లాడుకున్నట్లు సమాచారం. ప్రస్తుతానికైతే ప్రతిపక్షంలో కూర్చోవాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఖర్గేతోపాటు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, జార్ఖండ్ సీఎం చంపై సోరెన్, మాజీ సీఎం హేమంత్ సోరెన్ భార్య కల్పనా సోరెన్, ఎస్పీ అధినేత అఖిలేష్‌యాదవ్, ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్, ఎన్సీపీ (శరద్‌పవార్) పార్టీ నేతలు శరద్‌పవార్, సుప్రియాసూలే, లెఫ్ట్ నేతలు సీతారాం ఏచూరి, డీ రాజా, ఆప్ తరపున రాఘవ్ చద్దా, సంజయ్ సింగ్, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, తృణమూల్ నేత అభిషేక్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్ధవ్ ఠాక్రే గైర్హాజరు

కూటమి సమావేశానికి శివసేన(యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే హాజరుకాలేదు. ఆ పార్టీ ముఖ్య నేతలు సంజయ్ రౌత్, అనిల్ దేశాయ్ హాజరయ్యారు. మంగళవారం లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం ఉద్ధవ్ స్పందిస్తూ.. బీజేపీకి మెజారిటీ దక్కనందున ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బాధ్యత ఇండియా కూటమిపై ఉందని, ఢిల్లీలో జరిగే సమావేశానికి తాను తప్పక హాజరవుతానని, అక్కడే ప్రధాని అభ్యర్థి ఎవరనేది నిర్ణయిస్తామని ప్రకటించారు. అయినప్పటికీ బుధవారం నాటి సమావేశానికి ఆయన గైర్హాజరు కావటం అనుమానాలకు తావిస్తోంది. మహారాష్ట్రలోని సంగ్లీ లోక్‌సభ స్థానంలో తమ పార్టీ అభ్యర్థి ఓడిపోవడానికి కాంగ్రెస్ పరోక్షంగా సహకరించిందని ఆరోపణలు ఉన్నాయి. ఆ విషయంలో ఆయన హస్తం పార్టీపై గుర్రుగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది.



లోకం తీరు



దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 543 లోక్‌సభ స్థానాల్లో ఏ పార్టీ ఎన్ని సీట్లు గెలుచుకుందంటే?

1.	బీజేపీ	240
2.	కాంగ్రెస్	99
3.	సమాజ్‌వాదీ పార్టీ	37
4.	తృణమూల్ కాంగ్రెస్	29
5.	డీఎంకే	22
6.	తెలుగుదేశం పార్టీ	16
7.	జేడీ (యూ)	12
8.	శివ సేన (యూబీటీ)	9
9.	ఎన్‌సీపీ (శరద్ పవార్)	8
10.	శివసేన	7
11.	ఎల్‌జేపీ (రామ్‌విలాస్)	5
12.	వైఎస్సార్‌సీపీ	4
13.	ఆర్జేడీ	4
14.	సీపీఐ (ఎం)	4
15.	ఐయూఎంఎల్	3
16.	ఆప్	3
17.	ఝార్ఖండ్ ముక్తి మోర్చా	3
18.	జనసేన పార్టీ	2
19.	సీపీఐ (ఎంఎల్) (లిబరేషన్)	2
20.	జేడీ(ఎస్)	2
21.	విడుతలై చిరుతైగల్ కట్చి	2
22.	సీపీఐ	2
23.	రాష్ట్రీయ లోక్ దళ్	2
24.	నేషనల్ కాన్ఫరెన్స్	2
25.	యూపీపీ(లిబరల్)	1
26.	అసోం గణ పరిషద్	1
27.	హెచ్ఏఎం(సెక్యులర్)	1
28.	కేరళ కాంగ్రెస్	1
29.	రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ	1
30.	ఎన్‌సీపీ	1
31.	వాయిస్ ఆఫ్ ది పీపుల్ పార్టీ	1
32.	జోరమ్ పీపుల్స్ మూవ్‌మెంట్	1
33.	శిరోమణి అకాలిదళ్	1
34.	రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ	1
35.	భారత్ ఆదివాసీ పార్టీ	1
36.	సిక్కిం క్రాంతికారి మోర్చా	1
37.	ఎండిఎంకే	1
38.	ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షిరాం)	1
39.	అప్నాదళ్ (సోనేలాల్)	1
40.	ఏజేఎస్‌యూ పార్టీ	1
41.	ఏఐఎంఐఎం	1
42.	స్వతంత్రులు	7

అన్నా..గర్విస్తున్నా!

» రాహుల్‌ను ఉద్దేశించి ప్రియాంక పోస్ట్


న్యూఢిల్లీ, జూన్ 5: సత్యసాధన కోసం జరిగే పోరాటంలో రాహుల్ ఆగలేదని, వెనక్కి తగ్గలేదని ఆయన సోదరి, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ మంచి ప్రదర్శన ఇచ్చిన మరునాడు రాహుల్‌ను ఉద్దేశించి ఆమె ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. సాహసోపేత రాజకీయ నేతగా ఆయనను కొనియాడారు. "వాళ్లు నీ గురించి ఏమన్నా, నీకు వ్యతిరేకంగా ఏం చేసినా నువ్వు మాత్రం దృఢంగా నిలబడ్డావు. ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి పోలేదు. నీ సంకల్పాన్ని వాళ్లు శంకించారు. నీకు వ్యతిరేకంగా అబద్ధాలు ప్రచారం చేశారు. అయినా.. సత్యసాధన కోసం జరుపుతున్న పోరాటాన్ని నువ్వు ఆపలేదు. నిత్యం వాళ్లు నీ పట్ల విద్వేషం, ఆగ్రహాలను ప్రదర్శించినా, వాటిని నువ్వు మాత్రం నీ దరికి కూడా రానీయలేదు. నీకు సోదరిని అయినందుకు గర్విస్తున్నాను" అని ప్రియాంక అన్నారు.

ఎంపీలుగా ఉగ్రవాద కేసుల నిందితులు

» ఖడూర్ సాహిబ్ నుంచి అమృత్‌పాల్, బారాముల్లా నుంచి అబ్దుల్ రషీద్ ఎన్నిక

» ఇద్దరూ జైలు నుంచే స్వతంత్రులుగా పోటీ

» ప్రమాణస్వీకారానికి రాజ్యాంగం అవకాశం కల్పిస్తోందన్న రాజ్యాంగ నిపుణుడు ఆచారి



అమృత్ పాల్



అబ్దుల్ రషీద్

న్యూఢిల్లీ, జూన్ 5: కరడుగట్టిన ఖలిస్థానీ వేర్పాటువాది అమృత్‌పాల్ సింగ్, ఉగ్రవాదులకు నిధులను చేరవేశాడన్న ఆరోపణలతో జైలు శిక్ష అనుభవిస్తున్న షేక్ అబ్దుల్ రషీద్ ఈ లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇద్దరిపై ఉగ్రవాద ఆరోపణలున్నాయి. ఇద్దరూ జైలు నుంచే స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేశారు. అమృత్‌పాల్ పంజాబ్‌లోని ఖడూర్ సాహిబ్ నుంచి నామినేషన్ వేయగా, రషీద్ బారాముల్లా నుంచి బరిలో నిలిచారు. బారాముల్లాలో రషీద్ ఏకంగా జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లానే మట్టికరిపించారు. 2 లక్షలకు పైగా ఓట్ల మెజారిటీ సాధించారు. ఖడూర్ సాహిబ్‌లో అమృత్‌పాల్ కూడా 2లక్షల ఓట్ల మెజారిటీ సాధించారు. అయితే, జైలు నుంచే లోక్‌సభకు ఎన్నికైన వీరు ఎంపీలుగా ప్రమాణ స్వీకారం చేయవచ్చా.. అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. దీనిపై ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు, లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ పీడీటీ ఆచారి స్పష్టతనిచ్చారు. జైలు నుంచి ఎన్నికైనప్పటికీ ప్రమాణ స్వీకారం చేయడానికి రాజ్యాంగం అవకాశం కల్పిస్తోందని ఆయన తెలిపారు. అమృత్‌పాల్, రషీద్ ఎంపీలుగా ప్రమాణ స్వీకారం చేయాలంటే ముందుగా వారు జైలు అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. ఆ తర్వాత వారిని భద్రతాధికారులే పార్లమెంటుకు తీసుకువస్తారని, ప్రమాణ స్వీకారం అనంతరం ఇద్దరూ తిరిగి జైలుకు వెళ్లాల్సి ఉంటుందని వివరించారు. మరోవైపు, వారు లోక్‌సభ కార్యకలాపాలకు హాజరుకాలేని పరిస్థితుల నేపథ్యంలో అందుకు గల కారణాలను వివరిస్తూ స్పీకర్‌కు లేఖ రాయాల్సి ఉంటుందని చెప్పారు. పార్లమెంటు ఉభయసభల కార్యకలాపాల్లో పాల్గొనే వెసులుబాటు వారికి ఉండదన్నారు. రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కును గౌరవించాలని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం జైల్లో ఉన్న వీరిద్దరిపై ఉగ్రవాద ఆరోపణలు నిజమని తేలి, దోషులుగా రుజువై రెండేళ్ల కంటే ఎక్కువ జైలు శిక్ష పడితే వారి లోక్‌సభ సభ్యత్వం దానంతట అదే రద్దవుతుంది.

తిహాడ్ జైల్లో రషీద్.. దిబ్రూగఢ్‌లో అమృత్ పాల్

గతేడాది పంజాబ్‌లోని అజ్నాలా పోలీస్ స్టేషన్‌పై వందలాది మంది కత్తులతో దాడి చేసిన కేసులో అమృత్‌పాల్ సింగ్ ప్రధాన నిందితుడు. ఆయన్ని గతేడాడి ఏప్రిల్‌లోనే జాతీయ భద్రతా చట్టం కింద అరెస్టు చేసి అసోంలోని దిబ్రూగఢ్ జైలుకు తరలించారు. మరోవైపు, రషీద్ 2019 ఆగస్టు 9 నుంచి తిహాడ్ జైల్లో ఉన్నారు.

ఒకే విమానంలో నితీశ్, తేజస్వీ

» ఎన్డీయే సమావేశం కోసం ఒకరు..

» ఇండియా భేటీ కోసం మరొకరు

» ఆసక్తి రేపిన బిహారీ నేతల తీరు



పట్నా, జూన్ 5: బిహార్ రాజకీయాలు, అక్కడి నాయకుల తీరు ఒక పట్టాన అంచనాలకు అందవు. బిహార్ సీఎం నితీశ్ కుమార్, ప్రతిపక్ష నేత తేజస్వీ యాదవ్ ఒకే విమానంలో ఢిల్లీకి చేరుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చర్చల కోసం ప్రధాని మోదీ నివాసంలో బుధవారం ఏర్పాటయిన ఎన్డీయే మిత్రపక్షాల సమావేశంలో పాల్గొనడానికి నితీశ్ పట్నా ఎయిర్‌పోర్టులో విమానం ఎక్కారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే నివాసంలో ఏర్పాటుచేసిన ఇండియా కూటమి నేతల భేటీలో పాల్గొనేందుకు తేజస్వీ యాదవ్ అదే విమానంలో ప్రయాణించారు. విమానంలో ఎదురుబొదురు సీట్లలో వాళ్లు ప్రయాణించడం మరో విశేషం. బిహార్‌లోని 40 లోక్‌సభ స్థానాల్లో 12 సీట్లు నితీశ్ నేతృత్వంలోని జేడీ (యు) గెలుచుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ బీజేపీకి కేంద్రంలో రాకపోవడంతో ఇప్పుడు నితీశ్ కీలకంగా మారారు. అదే సమయంలో ఇండియా కూటమిలోకి రావాల్సిందిగా నితీశ్‌కు సంకేతాలు అందినట్టు కూడా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరు ఒకే విమానంలో ప్రయాణించడం కొన్నిగంటలపాటు రాజకీయవేడిని పెంచింది. ఇక...తేజస్వీ నేతృత్వంలోని ఆర్జేడీ నాలుగు స్థానాలు గెలుచుకుంది. మరోవైపు.. "అయోధ్య రాముని ఆశీర్వాదం ఇండియా కూటమికి మాత్రమే లభించింది. మోదీ ప్రభావం ఈ ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఇప్పుడు మోదీ కూటమి అంకెల వెతుకులాటలో పడింది" అని తేజస్వీ ఎద్దేవా చేశారు. ఇక ఎన్డీయే భాగస్వామ పక్షాలైన లోక్ జనశక్తి పార్టీ ఐదు, హిందూస్థానీ అవామ్ మోర్చా ఒక ఎంపీ సీటును దక్కించుకున్నాయి.

నేడు రాష్ట్రానికి జస్టిస్ పీసీ ఘోష్

- 7, 8 తేదీల్లో అన్నారం, సుందిళ్ల పరిశీలన
- రేపు కడెం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో మంత్రి ఉత్తమ్ పర్యటన
- మేడిగడ్డలో నేడు 16, 17 గేట్లు ఎత్తేందుకు కసరత్తు

హైదరాబాద్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ గురువారం హైదరాబాద్‌కు రానున్నారు. 7న అన్నారం, 8న సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించనున్నారు. ఈనెల 10వ తేదీలోపు బ్యారేజీలకు మరమ్మతులు/పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరిన విషయం విదితమే. నిపుణుల కమిటీ కూడా ఇప్పటికే బ్యారేజీలను పరిశీలించింది. పనులు ఎంత వరకూ చేపట్టారన్న విషయాన్ని తెలుసుకోవడానికి పీసీ ఘోష్ క్షేత్రస్థాయిలో పర్యటించనున్నారు. మరోవైపు కడెం ప్రాజెక్టుతోపాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పరిశీలించనున్నారు. కడెం ప్రాజెక్టులో మరమ్మతులకు ప్రభుత్వం రూ.3.81 కోట్లను కేటాయించగా... ఆ నిధులతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పనులను మంత్రి ఉత్తమ్ పరిశీలించి, తగిన ఆదేశాలు ఇవ్వనున్నారు. ఆ తర్వాత సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలనూ పరిశీలించనున్నారు. కాగా, మేడిగడ్డ బ్యారేజీలో 16, 17వ నంబర్ గేట్లను బలవంతంగా ఎత్తే ప్రక్రియ గురువారం చేపట్టనున్నారు. ఈ మేరకు ఈఎన్‌సీ(జనరల్) గుమ్మడి అనిల్‌కుమార్‌తో పాటు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో) ఓరుగంటి మోహన్‌కుమార్ మేడిగడ్డ బ్యారేజీని సందర్శించనున్నారు. మంత్రి ఉత్తమ్‌తోపాటు జస్టిస్ పీసీ ఘోష్ శుక్రవారం రానుండటంతో అక్కడే ఉండి... ఏర్పాట్లు చేయనున్నారు.

కాళేశ్వరంపై కమిషన్‌కు 54 ఫిర్యాదులు

జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్‌కు 54 ఫిర్యాదులు అందాయి. గత మే 31వ తేదీలోగా కమిషన్ కార్యాలయానికి నోటరీ ద్వారా అఫిడవిట్ రూపంలో ఫిర్యాదు చేయాలని కమిషన్ తరఫున నీటిపారుదల శాఖ బహిరంగ ప్రకటన ఇచ్చింది. గడువు పూర్తయిన తర్వాత ఎన్ని ఫిర్యాదులు వచ్చాయని లెక్క తీయగా... 54 దాకా వచ్చినట్లు తేలింది. కాగా, బ్యారేజీల నిర్మాణంలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన అధికారులు, ఇంజనీర్లు, మాజీ ప్రజాప్రతినిధులకు రెండో వారం లేదా మూడో వారంలో కమిషన్ నోటీసులు ఇచ్చే అవకాశాలున్నట్లు తెలిసింది.

మేడిగడ్డలో నిర్మాణ, మట్టి నమూనాల సేకరణ

మహదేవపూర్ రూరల్, జూన్ 5: మేడిగడ్డ బ్యారేజీ వద్ద మట్టి నమూనాలు, నిర్మాణ నమూనాలను సెంట్రల్ సాయిల్ మెటీరియల్ రీసెర్చ్ స్టేషన్ (సీఎస్ఎంఆర్ఎస్) నిపుణులు సేకరించారు. బుధవారం బ్యారేజీ వద్దకు ఏడుగురు సభ్యులతో కూడిన బృందం బ్లాకు-7 వద్ద భూభౌతిక, మృత్తిక, భూసాంకేతిక పరీక్షలను చేపట్టింది. కుంగిన పిల్లర్లతోపాటు అదే బ్లాకులోని 12, 13వ పిల్లర్ల వద్ద 25ఫీట్ల మేర డ్రిల్ చేసి పరీక్షించింది. బ్లాక్-7లోని గేట్ల ముందున్న బే ప్రాంతాల్లో బోర్‌వెల్స్‌తో డ్రిల్ చేస్తూ లోతు ఆధారంగా సేకరించిన నమూనాలను విడివిడిగా ప్యాక్ చేస్తున్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సూచించిన విధంగా బ్యారేజీ పునురుద్ధరణకు అవసరమయ్యే పరీక్షలన్నింటినీ వారం పాటు చేపట్టనుంది. పరీక్షల పూర్తి నివేదికను ఎన్‌డీఎస్‌ఏకు సమర్పించనున్నట్లు తెలిసింది.

నీట్ కౌన్సెలింగ్..

కన్వీనర్ కోటా అంత ఈజీ కాదు!

490కి పైగా మార్కులు సాధిస్తేనే ఎంబీబీఎస్ సీటు.. గత ఏడాది 450 స్కోర్‌కే ఏ కేటగిరి

- ఈసారి రాష్ట్రం నుంచి..
  600+ స్కోర్ చేసిన విద్యార్థులు వెయ్యికి పైనే
- ఆలిండియా ర్యాంకర్లు పెరగడంతో ఆందోళన
- వారం, పది రోజుల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు విడుదల



హైదరాబాద్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): నీట్ పేపర్ ఈజీగా వచ్చింది..! స్కోర్ పెరిగింది..! తెలుగు విద్యార్థులు మంచి ర్యాంకులనే సాధించారు..! దాంతో ఎంబీబీఎస్ ప్రవేశాలకు పోటీ భారీగా పెరిగి, ఈసారి కన్వీనర్ కోటా సీట్లు అంత ఈజీగా వచ్చే సూచనలు కనిపించడం లేదు. గతేడాది 450స్కోర్ ఉన్నా.. వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీటు దక్కిం ది. ఈ సారి మాత్రం 490-500 స్కోరు ఉంటే తప్ప ఆ పరిస్థితి కనిపించ డం లేదు..! ఏటా దేశవ్యాప్తంగా నీట్ రాసేవారి సంఖ్య పెరుగుతోంది. తెలంగాణ నుంచి ఈసారి 77,849పరీక్షకు హాజరవ్వగా.. 47,371 మంది(60%) ఉత్తీర్ణత సాధించారు. గతేడాది ఉత్తీర్ణత శాతం 58గా ఉంది. గతేడాది 100 పర్సంటైల్(720/720 మార్కులు) సాధించిన వారు దేశవ్యాప్తంగా ఇద్దరే ఉండగా.. ఈసారి 67 మంది ఆ ఘనతను సాధించారు. ఆలిండియా టాప్-100 ర్యాంకర్స్‌లో రాష్ట్రానికి చెందిన విద్యార్థి ఒక్కరేఉన్నా.. 700కు పైగా మార్కులొచ్చిన వారు వంద మందికి పైగా, 600మార్కులకు పైగా సాధించిన వారి సంఖ్య వెయ్యికిపైనే ఉందని తెలుస్తోంది. దీంతో కన్వీనర్ కోటాకు పోటీ తప్పదని నిపుణులు చెబుతున్నారు.

490 దాటడం తప్పనిసరి!

మన రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు కలిపి మొత్తం 56 వైద్య కళాశాలలున్నాయి. వాటిల్లో 8,490 ఎంబీబీఎస్ సీట్లున్నాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్(డీజీహెచ్ఎస్) అధికారులు వారం-పది రోజుల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులను విడుదల చేస్తారు. ఆ తర్వాత స్టేట్ ర్యాంకుల వివరాలు తెలుస్తాయి. ఆ వెంటనే కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ వైద్యవిద్య యూజీ ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేస్తారు. వెనువెంటనే అడ్మిషన్స్ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ప్రభుత్వ కాలేజీల్లో 15% సీట్లను ఆలిండియా కోటాకు కేటాయిస్తారు. మిగిలినవన్నీ కన్వీనర్ కోటా(ఏ కేటగిరీ) పరిధిలోకి వస్తాయి. ప్రైవేటు కాలేజీల్లో 50% సీట్లను కన్వీనర్ కోటా కింద భర్తీ చేస్తారు. గతేడాది 450 మార్కులు సాధించిన వారికి కూడా కన్వీనర్ కోటాలో సీటు వచ్చింది. ఈసారి 490-500 మార్కులు వస్తేకానీ సీటు వచ్చే పరిస్థితులు ఉండబోవని నీట్ కోచింగ్ నిపుణులు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా 23.33 లక్షల మంది నీట్ రాయగా, 13.16 లక్షల మంది ఉత్తీర్ణతను సాధించారు. గతేడాదితో పోలిస్తే.. ఈసారి 16.85% అధికంగా ఉత్తీర్ణులయ్యారు. ఈసారి 480 స్కోర్ సాధించిన విద్యార్థికి ఆలిండియా స్థాయిలో 2.50లక్షల ర్యాంకు వచ్చింది. గత ఏడాది 480 స్కోరుకు ఆలిండియా ర్యాంకు 1.30 లక్షల్లోపే ఉంది. దీంతో ఈసారి ఆలిండియా ర్యాంకుల్లో వెనుకబాటు కనిపించింది. ఇది తల్లిదండ్రుల్లో ఆందోళనను రేకెత్తిస్తోంది.

గురుకుల విద్యార్థులను అభినందించిన మంత్రి పొన్నం

నీట్ ఫలితాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యార్థులు ప్రతిభ కనబరిచి.. అత్యుత్తమ ఫలితాలను సాధించారు. మంచి ర్యాంకులు సాధించిన గురుకుల విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆయా గురుకులాల కార్యదర్శులు బడుగుల సైదులు, సీతాలక్ష్మి అభినందనలు తెలిపారు.

నీట్ రద్దుకు విద్యార్థుల డిమాండ్

గత నెల 5న నిర్వహించిన నీట్ పరీక్షను రద్దుచేసి, మళ్లీ నిర్వహించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. ఒకే సెంటర్‌లో పరీక్ష రాసిన వారిలో ఆరుగురు టాప్-1 ర్యాంకును మరో ఇద్దరు ఆ తర్వాతి ర్యాంకులను సాధించడాన్ని విద్యార్థులు కారణంగా చూపుతున్నారు. 67 మంది 720/720 స్కోరుతో మొదటి ర్యాంకును సాధించగా.. ఆ తర్వాతి రెండు ర్యాంకుల్లో ఉన్నవారికి 719, 718 మార్కులు రావడాన్ని తప్పుబడుతున్నారు. ఈ మార్కుల విషయంలో ఎన్‌టీఏ స్పష్టతనిస్తూ.. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 14న ఫలితాలను విడుదల చేయాల్సి ఉండగా.. పది రోజుల ముందే.. అదికూడా లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ రోజే ఎలా ప్రకటిస్తారని సోషల్ మీడియాలో నిలదీస్తున్నారు. కాగా.. నీట్ పరీక్షను రద్దు చేయాలంటూ కొందరు విద్యార్థులు ఈ నెల 1న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం త్వరలో వెకేషన్ బెంచ్ ఎదుట లిస్ట్ అవ్వనుంది.

ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం

- రెండు గంటలపాటు ప్రయాణికుల పడిగాపులు
- విసుగు చెంది శంషాబాద్ విమానాశ్రయంలో ఆందోళన

శంషాబాద్ రూరల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తి నిలిచిపోవడంతో రెండు గంటలపాటు పడిగాపులు కాసిన ప్రయాణికులు విసుగు చెంది శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆందోళనకు దిగారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. బుధవారం శంషాబాద్ విమానాశ్రయం నుంచి గోవాకు వెళ్లాల్సిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో టేకాఫ్‌కు ముందు పైలెట్లు విమానాన్ని విమానాశ్రయంలోనే నిలిపివేశారు. రెండు గంటలు ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పండి. ఎవరూ సరైన సమాచారం ఇవ్వకపోవడంతో విసుగు చెందిన ప్రయాణికులు విమానాశ్రయంలో అందోళనకు దిగారు. పైలెట్లు విమానాన్ని మరమ్మతులు చేయడానికి యత్నించారు. ఎంతకీ సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రయాణికులను రెండు గంటల తరువాత ఇతర విమానాల్లో వారి గమ్యస్థానాలకు పంపించారు. సరైన సమాచారం ఇవ్వని ఎయిరిండియా సిబ్బంది, రెండు గంటలపాటు విమానాశ్రయంలోనే పడిగాపులు కాయడానికి కారణమైన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు ఎయిర్‌పోర్టు అధికారులను కోరారు.

విదేశీయులకు అక్రమ పౌరసత్వం కేసు..

నిందితులపై త్వరలో చార్జ్‌షీట్

- రూ. కోట్లలో లావాదేవీలు జరిగినట్లు గుర్తింపు
- దర్యాప్తు జరుగుతుండగానే.. పలువురు విదేశాలకు

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నకిలీ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి, శ్రీలంక, ఇతర దేశాలకు చెందిన వారికి పాస్‌పోర్టులు ఇప్పించిన అక్రమ పౌరసత్వం కేసులో చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సీఐడీ సిద్ధమవుతోంది. ఈ కేసులో ఇప్పటికే 26 మంది అరెస్టయ్యారు. వీరిలో ఇద్దరు శ్రీలంక జాతీయులున్నారు. చార్జ్‌షీట్ దాఖలుకు కావాల్సిన సాంకేతిక, ఇతర ఆధారాలను దర్యాప్తు అధికారులు సేకరించారు. కాగా.. అక్రమంగా భారత్‌లోకి చొరబడ్డ విదేశీయులకు గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలిప్పించేందుకు ఈ ముఠా వేర్వేరు ప్యాకేజీల్లో రూ.కోట్లలో వసూలు చేసినట్లు సీఐడీ నిర్ధారించింది. భారత్‌లో స్థిరపడడానికి వచ్చిన వారికి కేవలం నకిలీ ధ్రువపత్రాలు ఇవ్వడానికి ఒక రేటు.. ఆ పత్రాల ఆధారంగా భారత పాస్‌పోర్టులు ఇప్పించడానికి ఇంకో రేటు.. జాబ్ కన్సల్టెన్సీల ద్వారా గల్ఫ్ దేశాలకు విజిటింగ్ వీసాలపై పంపి.. అక్కడ ఉద్యోగాలిప్పించడానికి మరో రేటును నిర్ణయించి, ఈ కుంభకోణానికి పాల్పడ్డట్లు గుర్తించింది. ఇలా ఇప్పటి వరకు 125 మందికి భారత పాస్‌పోర్టులు ఇప్పించినట్లు ఆధారాలు సేకరించింది. విదేశాలకు పంపేవారికి 'ఇమిగ్రేషన్ చెక్ నాట్ రిక్వైర్డ్' కేటగిరీలో పాస్‌పోర్టులు ఇప్పించినట్లు గుర్తించింది. ఓవైపు కేసు దర్యాప్తు వేగంగా జరుగుతుండగానే.. నిందితులు పలువురు విదేశీయులను భారత పాస్‌పోర్టుపై గల్ఫ్‌కు పంపినట్లు తేల్చింది. కాగా ఈ కుంభకోణంతో సంబంధమున్న ఆరుగురు స్పెషల్ బ్రాంచ్(ఎస్‌బీ) పోలీసులు కూడా అరెస్టయిన విషయం తెలిసిందే..!

అధిక దిగుబడుల పేరుతో నకిలీ విత్తనాల అమ్మకం

- సూర్యాపేట జిల్లాలో ముగ్గురి అరెస్టు, పరారీలో నలుగురు

సూర్యాపేటక్రైం, జూన్ 5: నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న రెండు ముఠాలకు చెందిన ముగ్గురిని సూర్యాపేట జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురు పరారీలో ఉన్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన అనంతరెడ్డి, సంకేపల్లి సోమిరెడ్డి, ఈదులపర్రెతండాకు చెందిన గుగులోత్ ప్రేమ్‌కుమార్ ఏపీలోని గుంటూరుకు చెందిన నాగమల్లేశ్వర్‌రావు కలిసి ఓ ముఠాగా ఏర్పడి రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు. అలాగే అర్వపల్లి మండలం కోడూరుకు చెందిన కంకరబోయిన ప్రసాద్, పేర్ల వెంకన్న, పేర్ల బుచ్చయ్య మరో ముఠాగా ఏర్పడి రైతులకు ఏపీ నుంచి తెచ్చిన నకిలీ పత్తి విత్తనాలను అమ్ముతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు వారి నివాసాలపై దాడులు నిర్వహించి రూ.1.25లక్షల విలువైన 52కిలోల నకిలీ పత్తి విత్తనాలను, రూ.3.50లక్షల విలువైన 300 లీటర్ల నిషేధిత గడ్డిమందును స్వాధీనం చేసుకున్నారు. సోమిరెడ్డి, ప్రేమ్‌కుమార్, పేర్ల వెంకన్నను అరెస్టు చేశారు. నాగమల్లేశ్వర్‌రావు, అనంతరెడ్డి, పేర్ల బుచ్చయ్య, ప్రసాద్ పరారీలో ఉన్నారని పోలీసులు పేర్కొన్నారు.

సెప్టెంబరులోనే యాదాద్రి 'థర్మల్' వెలుగులు

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దామరచర్లలో 4 వేల మెగావాట్ల సామర్థ్యం, సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లోని రెండు యూనిట్లలో రానున్న సెప్టెంబరులో విద్యుదుత్పాదన ప్రారంభం కానుందని కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) ప్రకటించింది. బుధవారం సీఈఏ తన త్రైమాసిక నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్మాణం కోసం అనుమతి తీసుకున్న ప్లాంట్‌లలో ఉత్పాదన ఎప్పట్లోగా ప్రారంభం కానుందనే సమాచారం సేకరించే ఆ సంస్థ యాదాద్రిలో 1600 మెగావాట్ల ఉత్పత్తిని సెప్టెంబరులో ప్రారంభించే అవకాశాలున్నట్లు వెల్లడించింది.

కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురు

- మధ్యంతర బెయిల్ పిటిషన్ తిరస్కరణ

న్యూఢిల్లీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి) : ఆమ్ ఆద్మీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు న్యాయస్థానంలో మరోసారి చుక్కెదురైంది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్ అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు తిరస్కరించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మే 10 నుంచి జూన్ 1 వరకు కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నెల 2నే ఆయన తీహార్ జైలు అధికారుల ముందు లొంగిపోయారు. అయితే, జైలు అధికారులు తనకు ఇన్సులిన్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, దీనివల్ల బరువు తగ్గానని, ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, మెడికల్ టెస్టులు చేయించుకోవాల్సి ఉన్నదని, అందువల్ల మరోవారం రోజులు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆయన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ తరఫున న్యాయవాది వివేక్ జైన్, ఈడీ తరఫున న్యాయవాదులు ఎస్వీ రాజు, తుషార్ మెహతా వాదనలు వినిపించారు. గతంలోనే ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును మాత్రం ఈనెల 5వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో బుధవారం న్యాయమూర్తి కావేరి భవేజా బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ తీర్పు వెలువరించారు. ఈ నెల 7నే కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్‌పై విచారణ జరగనుంది.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

నవీన్ నిష్క్రమణ

ఒడిశాను ఇరవైనాలుగేళ్ళపాటు ఏకధాటిగా ఏలిన నవీన్ పట్నాయక్ బుధవారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. సార్వత్రక ఎన్నికలతో పాటుగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ బిజూ జనతాదళ్ ఓడిపోయింది. 147స్థానాల శాసనసభలో బీజేపీ 78గెలుచుకొని మెజార్టీమార్కు దాటితే, ఈయన పార్టీ 51 స్థానాల దగ్గర చతికిలబడింది. మరో వైపు 21 లోక్‌సభ స్థానాల్లో ఒకటి కాంగ్రెస్‌కు పోను, 20 స్థానాలను బీజేపీ తన్నుకుపోయింది. ఎదురుదెబ్బలే అలవాటు లేని ఆయన ఇలా ఒకేమారు రెండు దెబ్బలు తిన్నారు. ఈ మారు గెలిచివుంటే దేశచరిత్రలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న రికార్డు ఆయన సొంతమయ్యేది. నవీన్‌బాబుకు ఆ ఘనత దక్కకుండా చేయడంలో తమిళనాడుకు చెందిన వీకే పాండియన్ అనే అధికారి పాత్ర ఎంతో ఉన్నదని కొందరి వాదన.

నవీన్ పట్నాయక్ పుట్టింది కటక్‌లో అయినా, పెరిగిదంతా ఢిల్లీలోనే. ఉన్నత విద్యావంతులు, ప్రపంచస్థాయి ప్రముఖుల, కళాకారుల సాన్నిహిత్యంలో జీవితం హాయిగా, సాఫీగా సాగిపోతున్న తరుణంలో, తండ్రి బిజూ పట్నాయక్ మరణంతో రాష్ట్ర రాజకీయాల్లోకి ఐదుపదుల వయసులో ప్రవేశించాల్సివచ్చింది. అనతికాలంలోనే ఆయన పాలనమీద పట్టు సాధించాడు, ఆకలి, దారిద్ర్యం, కరువుకటకాలకు పేరుపడిన రాష్ట్రాన్ని ఉద్ధరించి, చాలా రంగాల్లో ఉన్నతంగా నిలబెట్టాడు. 2019 ఎన్నికల్లో ఆయన పార్టీకి 113 సీట్లు వచ్చాయి. ఇప్పుడు ఆయన ఎందుకైనా మంచిదని రెండుచోట్ల పోటీచేస్తే ఒకటి ఓడి, మరోచోట నాలుగు వేల మెజారిటీతో బయటపడ్డారు.

ఒడిశాలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆ రాష్ట్రచరిత్రలో ఇదే తొలిసారి. పదిహేనేళ్ళక్రితం వరకూ బీజేపీ–బీజేడీ మధ్య పొత్తు నడిచినా 2009 సార్వత్రక ఎన్నికల ముందు ఆ కూటమి కూలిపోయింది. ఈ ఎన్నికల ముందు కూడా రెండు పార్టీల మధ్యా సీట్ల పంపకాలకు సంబంధించిన ప్రయత్నాలు జరిగి, చివరకు మార్చినెలాఖరులో ఒంటరిపోరుకు పోతున్నట్టు బీజేపీ ప్రకటించింది. ఆ తరువాత, నవీన్‌మీద బీజేపీ నాయకులు చేసిన యుద్ధం భీకరంగా సాగింది. ప్రధాని మోదీ రెండు రోడ్ షోలు నిర్వహించారు, పది ఎన్నికల సభల్లో ప్రసంగించారు. కేంద్ర మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు, సినీనటులు వందలాది సభలతో రాష్ట్రాన్ని చుట్టబెట్టేశారు. బీజేడీ ప్రచారం ఇందుకు పూర్తి భిన్నంగా నిస్తేజంగా సాగింది. ప్రధానంగా బస్సుల్లో తిరగడం, అద్దాల్లోంచి చేతులు ఊపడం తప్ప నవీన్ పెద్దసంఖ్యలో ఎన్నికల ప్రచార సభలు నిర్వహించలేకపోయారు. నవీన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని, ఈ మారు ఆయన గద్దె నెక్కినా ప్రయోజనం ఉండదని బీజేపీ ప్రచారం చేసింది. పట్నాయక్ ఆరోగ్యం క్షీణించడం వెనుక పాండ్యన్ కుట్ర ఉన్నట్టుగా, సీఎం కుర్చీకోసం పాండ్యన్ తల్లడిల్లిపోతున్నట్టుగా ఉధృతంగా ప్రచారం సాగింది. ప్రధాని మోదీ స్వయంగా నవీన్ ఆరోగ్యం మీద ఆందోళన వ్యక్తంచేసి కథనాన్ని రక్తికట్టించారు. అలాగే, పూరీ జగన్నాథుని రత్నభాండార్ (ట్రెజరీ) తాళాలు కనిపించకుండా పోయాయంటూ బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఆ తాళంచెవి పాండ్యన్ దగ్గర ఉన్నదన్న తరహాలో వాదనలు సాగాయి. బిజూ జనతాదళ్ ఈ ఆరోపణలను ధీటుగా తిప్పికొట్టినప్పటికీ, ఆలయం అంశం ప్రజల మనోభావాలమీద పనిచేయలేదని అనుకోలేం. నవీన్ ఆరోగ్యం చుట్టూ సాగిన వాదనలన్నీ అప్పటివరకూ ఒడిశాప్రజలు తాము అభిమానించిన పాండ్యన్‌ను అనుమానించేందుకు ఉద్దేశించినవే. పూరీ జగన్నాథుడి సొమ్ము ఈ పాండియన్ తమిళనాడుకు తరలించేస్తున్నాడని స్వయంగా ప్రధాని విమర్శలు చేశారు. పలు పథకాల సృష్టికర్తగా, నవీన్‌బాబు విశ్వాసపాత్రుడిగా ఆయననూ ఆదరించిన జనంమీద ఈ విమర్శలతో పాటు, ఒడిశా ఆత్మగౌరవం ప్రచారం బాగా పనిచేసింది. ఆత్మవిశ్వాసమో, అహంకారమో తెలియదు కానీ, పాతికేళ్ళుగా తాను సంపాదించుకున్న కీర్తిముందు బీజేపీ నిలువదనీ, దానివి కుప్పిగంతులేనని నవీన్ ఆదిలో భ్రమపడ్డారు. తరువాత ఏవో సవరణలు వివరణలతో జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. తనకు రాజకీయంగా ఏమాత్రం అవసరం లేకున్నా కష్టమైన, క్లిష్టమైన సందర్భాల్లో ఆయన బీజేపీని రక్షించుకొచ్చాడు. మోదీ ప్రభుత్వం తీసుకున్న ప్రతీ నిర్ణయాన్ని సమర్థించి, వివాదాస్పదమైన బిల్లులను సైతం గట్టెక్కించారు. ఇంతకాలమూ ఆ పార్టీని నెత్తిన మోసి, మాటలు పడి, ఆఖరులో దానికే అధికారాన్ని అప్పగించారు.

సునామీని మించిపోయిన ఏపీ ఎన్నికలు!

ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేశారు. అధికార పార్టీ మీద ప్రజల్లో సహజంగానే కొంత వ్యతిరేకత ఉంటుంది. కానీ ఇంతటి వ్యతిరేకత ఉందని విపక్ష పార్టీలు కూడ ఊహించి ఉండవు. 2019లో వైసీపీకి 151 స్థానాలిచ్చిన ప్రజలు ఐదేళ్ళు తిరగ్గానే 11 స్థానాలకు దించేశారు. ఇది ఓటమి మాత్రమే కాదు; ఘోర పరాజయం.

జగన్ ఓటమి మీద రెండు రకాల నేరేటివ్స్ బలంగా వినిపిస్తున్నాయి. జగన్ తన నియంతృత్వ పోకడలవల్ల, ఫ్యాక్షనిస్టు మనస్తత్వంవల్ల, వ్యవస్థల్ని ఓవర్ యూజ్ కాదు; అబ్యూజ్ చేయడం మూలంగా ఓడిపోయారు అనేది మొదటి నేరేటివ్. తెలుగులో దీన్ని "క్రూరంగా చెరచడం" అనవచ్చు. సంక్షేమ పథకాలు – ఉచితాలవల్ల ఓడిపోయారు అనేది రెండవ నేరేటివ్. మొదటి నేరేటివ్‌తో ఎవరికీ అభ్యంతరం ఉండాల్సిన పనిలేదు. కానీ, రెండో నేరేటివ్ మీద కొంత వివేకంతో నిర్ణయాలు తీసుకోవాలి.

అవకాశాలు ఉన్నోళ్ళు అవకాశాలు లేనోళ్ళు కలిసి ఉండే సమాజాల్లో అవకాశాలు లేనోళ్ల మీద ప్రభుత్వాలు అదనపు ప్రేమను చూపించాల్సి ఉంటుంది. దీన్ని వివక్షగా చిత్రించి విమర్శించేవాళ్ళూ సమాజంలో ఉంటారు. వాళ్ళు వీటిని 'ఉచితాలు' అంటూ ఎద్దేవా చేస్తుంటారు. అవకాశాలు ఎక్కువగా ఉన్నోళ్ళు సాధారణంగా ఇలాంటి వాదనలు చేస్తుంటారు. అవకాశాలు లేనోళ్ళను ఆదుకోవడానికి 'సానుకూల వివక్ష' (Positive Discrimination)ను పాటించడం అవసరం. జగన్ ఓటమి కారణంగా భవిష్యత్తులో 'సానుకూల వివక్ష' అనే విధానం మానిపోకూడదు. ఎలాగూ చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో మరిన్ని సంక్షేపథకాలు ప్రకటించారు. సంక్షేమం కొనసాగుతుంది. కొనసాగాలి కూడా.

గత ఏడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఓడిపోయినపుడు, ఆయన్ని అభిమానించే ఓ పత్రికాధిపతి నాకు ఫోన్ చేశారు. 'అనేక రకాల సంక్షేమ పథకాలతో అన్నివిధాలా ఆదుకున్న కేసీఆర్‌ను ప్రజలు ఓడించారు' అనే కాన్సెప్ట్‌తో ఒక వ్యాసం రాసిపంపమన్నారు. 'కేసీఆర్ ఓడిపోవడానికి కారణం సంక్షేమ పథకాలు, నీటి పారుదల ప్రాజెక్టులు కాదు; ఆయన అహంకారం, నిరంకుశత్వం, కుటుంబ పాలన ఆయన్ను ఓడించింది' అన్నాను.

జగన్ విషయంలోనూ సరిగ్గా అదే జరిగింది. రాజశేఖరరెడ్డి హయాంలో మంత్రివర్గంలో గొప్ప టీం ఉండేది. ఆర్థికమంత్రి రోశయ్య, హోంమంత్రి జానారెడ్డి, వ్యవసాయశాఖామంత్రి రఘువీరారెడ్డి, రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావు, మునిసిపల్ శాఖామంత్రి కోనేరు రంగారావు, దేవాదాయ శాఖా మంత్రి జె.సి.దివాకర్ రెడ్డి, నీటిపారుదలాశాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, ఎం.ఎస్.సత్యనారాయణ, డి. శ్రీనివాస్, సబితా ఇంద్రారెడ్డి, నేదురుమల్లి రాజ్యలక్ష్మి, గీతారెడ్డి... ఇలా ఎవరికి వారు తమ శాఖల విషయాల్లో చాలా అప్‌డేట్‌గా ఉండేవారు. డి.శ్రీనివాస్, ఎం.ఎస్. సత్యనారాయణ, జె.సి. దివాకర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి తదితరులు అప్పుడప్పుడు విలేకరుల ముందే వైయస్ మీద కొంత అసంతృప్తిని వ్యక్తం చేస్తుండేవారు. అది వైయస్‌కు కూడ తెలుసు. కానీ అందరూ టీమ్ ధర్మాన్ని పాటించేవారు. అందుకే, విపక్షాలు మహాకూటమి కట్టినా వైయస్ టీం 2009 ఎన్నికల్లో మళ్ళీ గెలిచింది. ఆ టీమ్ వారసత్వం జగన్‌కు లేదు, రాలేదు. జగన్ ఎన్నడూ బహువచనం కాదు, ఏకవచనం.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ప్రధాన రాష్ట్రం. ప్రభుత్వంలో వ్యవసాయ, నీటిపారుదల శాఖలు ప్రాణం వంటివి. వ్యవసాయశాఖామంత్రి వ్యవసాయం గురించి మాట్లాడడం, నీటిపారుదల శాఖా మంత్రి నీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడడం గత ఐదేళ్లలో మనం వినిఉండం. జగన్ కేబినేట్‌లో సకల శాఖలకు ఒకరే మంత్రి– సజ్జల రామకృష్ణారెడ్డి. ఇది ప్రజలకు ఏ మాత్రం నచ్చలేదు. తెలంగాణలో కేటీఆర్, కవిత కలిసి కేసీఆర్‌ను ఓడించినట్టు ఏపీలో సజ్జల రామకృష్ణారెడ్డి ఒంటి చేతి మీద జగన్ను ఓడించారు.

జగన్ నిర్మూలన మీద పెట్టినంత శ్రద్ధను నిర్మాణం మీద పెట్టలేదు. 'వాళ్ళ ఇల్లు కూలగొట్టారు, వీళ్ల ఇళ్ళు కూలగొట్టారు' అనే తరహా వార్తలు తప్ప ఆ ప్రాజెక్టు కట్టించారు, ఈ రోడ్డు వేయించారు అనే వార్తలు ఎక్కడా వినిపించలేదు. చంద్రబాబును అరెస్టు చేయడం దీనికి పరాకాష్ఠ. అప్పట్లో జగన్‌ను అరెస్టు చేయడంవల్ల సానుభూతి పెరిగినట్టు ఇప్పుడు చంద్రబాబు మీద సానుభూతి పెరిగింది. ఈ చిన్న లాజిక్‌ను జగన్ ఎలా మరిచారో?

వైయస్. రాజశేఖర రెడ్డి తన మీద ఫ్యాక్షనిస్ట్ ముద్రపడకుండ జాగ్రత్తలు పడేవారు. జగన్ ఫ్యాక్షనిస్టుగా గుర్తింపు పొందడానికి ఉత్సాహం చూపారు. వారు సాగించిన ప్రతీకార చర్యలు ప్రజలకు నచ్చలేదు. ఆయన 'నవరత్నాల' లబ్ధిదారులు సహితం జగన్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. కులంలేదు మతంలేదు ప్రాంతంలేదు అందరిదీ సింగిల్ పాయింట్ ప్రోగ్రాం– జగన్‌ను దించేయడం. అందరిదీ అంటే అతిశయోక్తి కావచ్చుగానీ, రాష్ట్రంలో కనీసం 60 శాతం మంది జగన్‌ను కచ్చితంగా ఓడించాలనుకున్నారు!

సామ్యవాద, మతసామరస్య భావాలు కలిగిన పౌరసమాజం కూడ ఏపీ ఎన్నికల్లో సైద్ధాంతిక గందరగోళంలో పడిపోయింది. వర్తమాన భారత సమాజంలో పౌరసమాజం ఎదుర్కొనే ప్రధాన సమస్య గుజరాత్ ఆధిపత్య బీజేపీ. మహారాష్ట్ర ఆధిపత్య ఆరెస్సెస్ కన్నా గుజరాత్ ఆధిపత్య బీజేపీ మరింత ప్రమాదకారి అని పౌర సమాజం భావిస్తోంది.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో వెలుగులోనికి వచ్చిన 'ఎద్దేలు కర్ణాటక' (మేలుకో కర్ణాటక) ఉద్యమం అక్కడ అధికార బీజేపీని ఓడించడంలో సఫలం అయింది. దానికి కొనసాగింపుగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన 'జాగో తెలంగాణ' కూడ ప్రభుత్వాన్ని మార్చడంలో తనవంతు పాత్రను పోషించింది.

చంద్రబాబు అరెస్టు వెనుక కేంద్రం హస్తం కూడ ఉందనే మాట బలంగా వినిపించినపుడు ఏపీ పౌర సమాజం ఆలోచనల్లో పడింది. చంద్రబాబును సమర్థించే ప్రధాన మీడియా, సోషల్ మీడియాలు ప్రధాని నరేంద్ర మోదీ మీద కూడ విమర్శలు



అవకాశాలు ఉన్నోళ్ళు అవకాశాలు లేనోళ్ళు కలిసి ఉండే సమాజాల్లో అవకాశాలు లేనోళ్ల మీద ప్రభుత్వాలు అదనపు ప్రేమను చూపించాల్సి ఉంటుంది. అవకాశాలు లేనోళ్ళను ఆదుకోవడానికి 'సానుకూల వివక్ష' (Positive Discrimination) ను పాటించడం అవసరం. జగన్ ఓటమి కారణంగా భవిష్యత్తులో 'సానుకూల వివక్ష' అనే విధానం మానిపోకూడదు. ఎలాగూ చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో మరిన్ని సంక్షేపథకాలు ప్రకటించారు. సంక్షేమం కొనసాగుతుంది. కొనసాగాలి కూడా.


మొదలెట్టాయి. కర్ణాటక, తెలంగాణ మోడల్‌లో ఏపీలో అధికార వైసీపీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష టీడీపీ పక్షం వహించాలనే ఆలోచనలు పౌరసమాజంలో మొదలయ్యాయి. కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి జాతీయ ప్రత్యామ్నాయంగా ఎలాగూ ఉంది. చంద్రబాబు ఇండియా కూటమికి దగ్గర కావచ్చనే ఊహాగానాలు కూడా చెలరేగాయి. పౌరసమాజానికి అలా ఒక సమర్థన దొరికింది.

అయితే, చంద్రబాబు నేరుగా బీజేపీతో ఎన్నికల పొత్తు కుదుర్చుకోవడంతో సన్నివేశం మళ్ళీ మారిపోయింది. మోదీజీ ఎన్నికల ప్రచారంలో ముస్లింల మీద విపరీతమైన ద్వేషాన్ని వెళ్ళగక్కారు. 'ఎక్కువ మంది పిల్లల్ని కనేవారు' వంటి వాఖ్యలు మొదలు పెట్టి 'టోపీవాలే', 'చొరబాటుదార్లు' (ఘూస్ పైఠియే), 'మదరసా', 'ముల్లా', 'మాఫియా', 'ముజ్రా' వరకు ఏ పదాన్నీ వదలలేదు. ఈ స్థితిలో, అన్యమనస్కంగానే అయినా సరే, చంద్రబాబును కాదని జగన్‌ను సమర్థించక తప్పదనే ప్రతిపాదనను ముస్లిం సమాజంలోని కొందరు ముందుకు తెచ్చారు.

విధేయులను తప్ప ముస్లిం సమాజంలో కొంచెం గౌరవమర్యాదలు వ్యక్తిత్వం ఉన్న వారెవర్నీ జగన్ గుర్తించలేదు. పైగా, వై.యస్. రాజశేఖర రెడ్డి ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లను కొనసాగించడం తప్ప కొత్తగా ముస్లింల శ్రేయస్సు కోసం చేసిందేమీ లేదు. జగన్ మీద అసంతృప్తితో ఉన్న ముస్లిం సమాజం ఏపీ ముస్లిం ప్రముఖులు ఇచ్చిన ప్రకటనను పట్టించుకోలేదు. మరోవైపు, బీజేపీతో జతకట్టినా సరే ముస్లింల ప్రయోజనాలనూ కాపాడుతానని చంద్రబాబు ఇచ్చిన హామీ ఆ సమాజం మీద బాగా పనిచేసింది. వాళ్ళు సహితం అటు మొగ్గారు. సునామీ వచ్చినపుడు ఏదీ ఆగదు. ప్రస్తుత ఏపీ ఎన్నికలు సునామీని మించి పోయాయి.

● డానీ
సమాజ విశ్లేషకులు

ఏపీకి ఇప్పుడు 'తన రోజులు' వచ్చాయి!



ఎంత సన్నగా వీచినా రుతుపవనం సోకిన వెంటనే, రోహిణి ఎండలకు ఇక చివరి రోజులని తెలిసిపోతుంది. ఉక్కపోత తగ్గిపోతుంది. ఆర్చుకుపోయిన గుండెలను మృగశిర చల్లారుస్తుంది. అడుగడుగున మొలిచిన అగడ్తలు కొన్నైనా పూడుకుపోతాయి. సంకెళ్లు తెగకపోయినా, కనీసం సడలింపు దొరుకుతుంది. ఎంత కొంచెమైనా స్వేచ్ఛ కలిగించే జీవితేచ్ఛే వేరు.

ఇంతా చేసి, జరిగిందేమీ లేదు. ఆయనే మళ్లీ ప్రధాని అవుతారు. కాకపోతే, మునుపటిలాగా ఉండలేరు. బహుశా కొంత ఒదిగి ఉంటారు. అదుపులో ఉంటారు. అరువురెక్కలతో మాత్రమే ఎగురుతారు. నవ్వుతూ మాట్లాడతారు. ముఖంలోకి ప్రసన్నత తెచ్చుకుంటారు. మొన్నటి ఎన్నికల ప్రచారంలో అట్లా మాట్లాడింది తాను కానే కాదన్నట్టు వ్యవహరిస్తారు. ఇంత మాత్రానికే స్వేచ్ఛలూ సడలింపులూ అని ఆశపడవచ్చా?

ఆయనలో మార్పు వచ్చి, పరిస్థితులు మారడం కాదు. పరిస్థితి మారినందువల్ల, ఆయనలో నిజంగానో, అభినయంలోనో మార్పు అవసరమౌతోంది.

పరిస్థితి ఏమి మారిందో తెలియాలంటే, మంగళవారం మధ్యాహ్నం నుంచే గొంతుసవరించుకుంటున్న జాతీయ మీడియాను చూడాలి. ఇంకా ఒడిలోనే కూర్చున్నా, నాలికకు నరం బిగించుకుంటున్న విన్యాసం చూడాలి. బుధవారం పొద్దుటి నుంచి ఢిల్లీలో రూపొందిన సన్నివేశాలను చూడాలి. సకల రాజకీయ పక్షాలూ రెండు కూటములుగా మోహరించుకుని జరుపుతున్న భేటీలు చూడాలి. ముఖ్యమంత్రులను జైళ్లకు పంపిన పెద్దలతో..... మద్దతులు ఉచితంగా రావని తేల్చిచెబుతున్న చంద్రబాబు, నితిశ్‌లను చూడాలి.

ఎవరు అధికారంలోకి వస్తున్నారు అన్నదే ముఖ్యం అనుకుంటే, ఈ లోక్‌సభ ఫలితాలలో కొత్త ఏమీ లేదు. కొనసాగింపు మాత్రమే చూడదలిస్తే, ఇది ముచ్చటగా మూడోసారి. నెహ్రూ తరువాత నరేంద్రుడే. ఫలితాల సారాంశం చూస్తే, ఏకపక్షం నుంచి తిరిగి సంకీర్ణం. తీవ్రజాతీయవాదానికి, కర్కశ నిర్బంధ విధానాలకు, ప్రత్యర్థుల వేధింపులకు కొద్దిపాటి విరామానికి ఆస్కారం ఉంటుందని, నలిగిన గొంతులకు కొత్త ధైర్యం ఇచ్చే వాతావరణం ఏర్పడుతుందని, లొంగిన వ్యవస్థలకు స్వతంత్రించే అవకాశం వస్తుందని ఆశ కలగడం. మంగళవారం నాటి లోక్‌సభ ఫలితాలలో తక్షణ విజయాలకు మించి, రాబోయే రోజుల వాగ్దానమే ఆకర్షణీయంగా ఉన్నది.

దేశ రాజకీయాలకు సంబంధించి, ప్రజాప్రమేయాన్ని మెరుగుపరిచే పరిణామాలు రావడంలో ఆంధ్రప్రదేశ్ తీర్పు దోహదం చాలా ఉన్నది. మోదీ గనుక తాను అనుకున్న మూడున్నర వందలో నాలుగువందలో సాధించి ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి విజయం ఆ రాష్ట్రం వరకే పరిమితమై ఉండేది. దుష్పరిపాలన అంతం కావడం, రాజధాని మొదలైన అభివృద్ధి సమస్యలకు పరిష్కారం దొరకడం వరకే ఆ విజయానికి ప్రాధాన్యం ఉండేది. కానీ, ఇప్పుడు, రాష్ట్ర అసెంబ్లీ విజయం కంటె లోక్‌సభకు తెలుగుదేశం నుంచి గెలిచిన సభ్యుల సంఖ్యకు అధిక ప్రాధాన్యం ఏర్పడింది, జాతీయ స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ తెలుగుదేశం విజయాలు కీలకంగా మారాయి. తెలంగాణలోనూ, బీజేపీకి లభించిన ఎనిమిది విజయాలు విశేషమైనవి అయినప్పటికీ, జాతీయస్థాయిలో మోదీజోరు తగ్గడంతో పెద్ద సంచలనం కలిగించలేకపోయాయి. మోదీకి పూర్తి మెజారిటీ వచ్చి ఉంటే, చంద్రబాబు ప్రాధాన్యం అత్యంత పరిమితంగా ఉండేది. తెలుగుదేశం బలగం మోదీ ప్రభుత్వ మనుగడకే కీలకం కావడంతో, ఇప్పుడు చంద్రబాబు ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. "భారతదేశంలో ద్వేషం ఓడిపోయింది, ముస్లిముల మీద సానుకూలవైఖరి కలిగిన రెండు పార్టీల దయాదాక్షిణ్యాల మీద మోదీ ప్రభుత్వం ఆధారపడవలసి వస్తోంది" అన్న అర్థంలో ప్రముఖ పాకిస్తానీ పత్రిక 'డాన్' పతాకశీర్షిక పెట్టింది. పశ్చిమ దేశాల మీడియా కూడా, మోదీ బలం తరిగిపోవడం గురించి, తెలుగుదేశం, జనతాదళ్(యు) మీద ఆధారపడి సంకీర్ణం ఏర్పడడం గురించి ప్రముఖంగా రాస్తున్నాయి, చెబుతున్నాయి. బీజేపీ ప్రభుత్వం దూకుడుకు ఈ రెండు పార్టీలు కళ్లెం వేస్తాయని, వేయాలని దేశంలోని వివిధ వర్గాలు కూడా ఆశిస్తున్నాయి. కొన్ని బృందాలైతే ఏకంగా, చంద్రబాబు ఇండియా కూటమిలోకి మారాలని కూడా అభ్యర్థిస్తున్నాయి. బీజేపీతో కూటమి కట్టడానికి తెలుగుదేశానికి నిన్న ఒక కారణం ఉన్నట్టే, తెగదెంపులు చేసుకోవడానికి కూడా రేపు ఒక కారణం ఏర్పడాలి. అంతవరకు, చంద్రబాబు మిత్రధర్మానికే కట్టుబడి ఉండవచ్చు, కాకపోతే, కొన్ని షరతులతో.

విభజనానంతర ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పుడు 'తన రోజులు' వచ్చాయి. రాజధాని శంకుస్థాపనకు వచ్చి, తనవంతు వాటాగా నీళ్లూ మట్టీ ఇచ్చిన నాయకుడు, ఇప్పుడు తన భాగస్వామి అయిన చంద్రబాబు నాయుడి డిమాండ్లను శ్రద్ధగా ఆలకించక తప్పదు, నెరవేర్చకా తప్పదు. కేంద్ర మంత్రివర్గంలో రావలసిన స్థానాలను, తనకు చెందవలసిన అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పుడు సాధికారికంగా రాబట్టుకుంటుంది. ఏకపక్ష పాలనకు, సంకీర్ణ భాగస్వామ్య పాలనకు తేడా ఇదే. ఒకే దేశం ఒకే నాయకుడు అని భ్రమిస్తే, దక్షిణ భారతదేశానికి ఏమి దక్కుతుందో తెలిసిందే. వైవిధ్యభరిత దేశం, బాహుళ్య నాయకత్వం అన్నదే ఉన్నంతలో ప్రజలకు మేలు చేస్తుంది. ఎన్‌డీఏ వెంట ఉంటామని, మోదీ నాయకత్వాన్ని సమర్థిస్తామని సూత్రప్రాయ ప్రకటన చేసినప్పటికీ, అధికారిక ప్రకటన వెలువడే లోపే కావలసిన వాగ్దానాలు పొందాలన్నది తెలుగుదేశం పార్టీకి, యునైటెడ్ జనతాదళ్‌కు, ఇతర చిన్న పక్షాలకు తెలుసు. ఆయా రాష్ట్రాల డిమాండ్లను పరిశీలించి తీరవలసిన అగత్యంలోకి బీజేపీ వెళ్లింది. తన వంతు కోసం ఇండియా కూటమి మాటువేసి ఉన్నంత కాలం, బీజేపీ మీద ఆ ఒత్తిడి పనిచేస్తూనే ఉంటుంది. పాలక కూటముల మధ్య పోటీలో కూడా కొంత ప్రజాప్రయోజనం నెరవేరుతుంది.

తెలుగుదేశం కానీ, నితీశ్ జనతాదళ్ కానీ జాగ్రత్త పడవలసిన విషయం ఒకటి ఉంది. బీజేపీ సొంతంగా సంపాదించుకున్న సంఖ్యకి కనీస మెజారిటీకి మధ్య తేడా 32. మిత్రపక్షాలు చేస్తున్న జోడింపు 52. అంటే మెజారిటీకి మించి కేవలం 20 మాత్రమే ఎన్‌డీఏ దగ్గర ఉన్నాయి. ఈ రెండు పార్టీల దగ్గర ఉన్న 28 మినహా తక్కిన 24 చిన్నా చితకా పార్టీల నుంచి సమకూరినవి. డిమాండ్ల విషయంలో, విధానాల విషయంలో ఈ పక్షాలన్నిటి నుంచి ఒత్తిడిని తప్పించుకోవడానికి బీజేపీ ఇతర మార్గాల నుంచి బలసమీకరణ చేస్తుంది. ఇప్పటికే, ఏ కూటమికి చెందని పదకొండు మంది ఎంపీల మద్దతు సంపాదించినట్టుంది. తమ ప్రాబల్యాన్ని తగ్గించడానికి జరిగే అదనపు బలసమీకరణను తెలుగుదేశం, జనతాదళ్ (యు) గమనిస్తూ ఉండాలి. బీజేపీ తమ మీద ఆధారపడేట్టు చూసుకోవడంలోనే తమ ప్రయోజనాలు నెరవేరే అవకాశం ఉంది. దానదండోపాయాల ద్వారా చీలికలను, చేరికలను కల్పించే ప్రయత్నాల విషయంలో జాగ్రత్తగా మెలగాలి.



■ కె. శ్రీనివాస్

సందర్భం

ఈ జాతీయ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన తీర్పు, ఏకశిలా సదృశమైనది కాదు. అనేకపార్శ్వాల తీర్పు. సర్వం సహాధికారానికి బీజేపీని దూరంగా నిలబెట్టడం ఒక కోణం అయితే, క్షేత్ర స్థాయిలో సానుకూలత ఉన్నా, తగినంత వ్యూహరచన లేకుండా, సన్నద్ధత లేకుండా ఎన్నికల పోరాటం చేసిన ఇండియా కూటమిని కూడా నిరీక్షణలో ఉంచడం మరో పార్శ్వం. ఈ సంకీర్ణత, ప్రజలకు కావలసిన వెసులుబాటు ఇస్తుందని, తమ ఆకాంక్షలను వ్యక్తం చేయడానికి, సమస్యల పరిష్కారానికి పోరాడడానికి వారికి అవకాశం ఇస్తుందని కూడా ఈ తీర్పు భావించింది. ప్రజాశ్రేణులలో ఎంతో వైవిధ్యం, అనేక ప్రాంతాలు, సంస్కృతులు కలగలసిన దేశంలో, అందరికీ చోటు ఉండే పరిపాలన, అందరినీ కలుపుకుపోయే సామరస్యం అవసరం. ప్రధాని పదవికి కూడా మచ్చతెచ్చే విధంగా సాగిన విద్వేష ప్రచారాన్ని ఈ ఎన్నికలలో ప్రజలు తిరస్కరించారు. అటువంటి విభజన రాజకీయాల మీద ఆసక్తి లేని పక్షాల చేతిలో ప్రభుత్వ భవితవ్యాన్ని పెట్టారు. తెలుగుదేశం, జనతాదళ్ వంటి పార్టీలు తమ విజయంలో దాగి ఉన్న జాతీయ కర్తవ్యాన్ని కూడా గుర్తించే ఉంటాయి. అయినా సరే, కొత్త ప్రభుత్వం అనైతిక పద్ధతులతో ప్రజాతీర్పుకు విరుద్ధంగా బలాన్ని పెంచుకుని, సంకీర్ణ ధర్మాన్ని విస్మరించి, గత పదేళ్ల విధానాలనే కొనసాగిస్తే, ప్రజలకు, ప్రాంతీయ పక్షాలకు ఆశాభంగమే మిగలవచ్చు. అందుకే అప్రమత్తత అవసరం.

కూటమిగా మెజారిటీ లభించినప్పటికీ, ఏ ఒక్క పార్టీకీ జనాదేశం లేకపోవడాన్ని పరిగణించాలని, తాము కూడా అధికారాన్ని కోరుకోవడంలో తప్పులేదని ఇండియా కూటమి వాదిస్తోంది. ఎన్నికల ముందు ఏర్పడిన కూటములు ఫలితాల వెంటనే విచ్ఛిన్నం కావు. బలమైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తే, ప్రభుత్వం నుంచి మెరుగైన పాలన అయినా వస్తుంది లేదా అధికార కూటమి అంతర్గత సంక్షోభంలో పడే అవకాశం ఉంటుంది. సమయం కోసం వేచి ఉండడం మంచిది. ప్రపంచమంతా గుర్తిస్తున్నట్టు, ఇప్పుడు మోదీ ప్రభుత్వానికి ఊతకర్రలుగా మారిన రెండు పార్టీలు, ఇండియా కూటమికి కూడా సహజమిత్రులే కదా?

ప్రజాశ్రేణులలో ఎంతో వైవిధ్యం, అనేక సంస్కృతులు కలగలసిన దేశంలో, అందరికీ చోటు ఉండే పరిపాలన, అందరినీ కలుపుకుపోయే సామరస్యం అవసరం. ప్రధాని పదవికి మచ్చతెచ్చే విధంగా సాగిన విద్వేష ప్రచారాన్ని ఈ ఎన్నికలలో ప్రజలు తిరస్కరించారు. అటువంటి విభజన రాజకీయాల మీద ఆసక్తి లేని పక్షాల చేతిలో ప్రభుత్వ భవితవ్యాన్ని పెట్టారు. తెలుగుదేశం, జనతాదళ్‌లు తమ విజయంలో దాగి ఉన్న జాతీయ కర్తవ్యాన్ని గుర్తించే ఉంటాయి. అయినా సరే, కొత్త ప్రభుత్వం అనైతిక పద్ధతులతో ప్రజాతీర్పుకు విరుద్ధంగా బలాన్ని పెంచుకుని, గత పదేళ్ల విధానాలనే కొనసాగిస్తే, ప్రజలకు, ప్రాంతీయ పక్షాలకు ఆశాభంగమే మిగలవచ్చు. అందుకే అప్రమత్తత అవసరం.

మోదీకి పూర్తి మెజారిటీ వచ్చి ఉంటే, చంద్రబాబు ప్రాధాన్యం అత్యంత పరిమితంగా ఉండేది. తెలుగుదేశం బలగం మోదీ ప్రభుత్వ మనుగడకే కీలకం కావడంతో, ఇప్పుడు చంద్రబాబు ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. బీజేపీతో కూటమి కట్టడానికి తెలుగుదేశానికి నిన్న ఒక కారణం ఉన్నట్టే, తెగదెంపులు చేసుకోవడానికి కూడా రేపు ఒక కారణం ఏర్పడాలి. అంతవరకు, చంద్రబాబు మిత్రధర్మానికే కట్టుబడి ఉండవచ్చు, కాకపోతే, కొన్ని షరతులతో.

కాంగ్రెస్‌కు స్థానాలు ఎందుకు తగ్గాయంటే!

తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తీరును పరిశీలిస్తే– అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో జాప్యం, ప్రచార సరళి ఒక లోటుగా కనిపిస్తున్నది. బీజేపీ–బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల క్షేత్రస్థాయిలో దూసుకుపోతున్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాలలో అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయలేకపోయింది. పైగా ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కరే అన్ని చోట్ల తానై ప్రచారం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఎదురు చూస్తున్న నాయకులను చేర్చుకోవడంలో ఆలస్యం చేశారు. పార్టీని నమ్ముకుని ఉన్నవారికి కాకుండా చేర్చుకున్న వారికి వెంటనే కాంగ్రెస్ ఎంపీ టికెట్లు ఇవ్వడంతో కొన్ని చోట్ల ఓటమి పాలయింది. మంత్రివర్గంలోని మిగతా మంత్రులంతా తాము నెరవేర్చిన గ్యారెంటీలను, నెరవేర్చబోయే గ్యారెంటీల ఆలస్యానికి గల కారణాలను ప్రజలకు గ్రామగ్రామాన సమర్థవంతంగా వివరించడంలో వెనకంజలో ఉండడం ఒక కారణం.

బీజేపీ ముందుగా అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసింది. దాంతో ఆయా స్థానాలలో ప్రచారం, టీం వర్క్ సమన్వయంతో పనిచేయడంతో ఆ పార్టీ క్రితంసారి కంటే అధిక స్థానాలలో గెలిచింది. కవితను అరెస్టు చేయకపోవడం వల్ల గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో తీవ్ర ప్రభావం చూపిన అపవాదును ఇప్పుడు తొలగించుకునే ప్రయత్నం చేయడం బీజేపీ విజయంపై గట్టి ప్రభావం చూపించింది. బీఆర్ఎస్ మాత్రం అదే అహంభావ వైఖరితో తమ ఓటమికి ప్రజలే కారణం అన్నట్లు అధినాయకుడి నుంచి ద్వితీయ శ్రేణి నాయకుల వరకు మాట్లాడారు. అందుకే ఆ పార్టీ ఖాతా తెరవలేకపోయింది. పైగా బీఆర్ఎస్ ఓటర్లు బీజేపీకి కలిసి వచ్చినట్టు ఓట్ల సరళిని చూస్తే తెలుస్తున్నది.

– జూకంటి జగన్నాథం

తెలంగాణ నిర్మాణానికి రాళ్లెత్తిన త్యాగధనులెవ్వరు?

కోటి తెలుగుల బంగారు కొండక్రింద
పరుచుకున్నట్టి సరసు లోపల వసించి
ప్రొద్దుప్రొద్దున అందాల పూలుపూయు
నా తెలంగాణ తల్లి; కంజాత వల్లి
వెయ్యి స్తంభాల గుడి నుండి చేయిసాచి
ఎల్లోర గుహలందున పల్లవించి
శిల్పిఉలి ముక్కులో వికసించినట్టి
నా తెలంగాణ, కోటి పుణ్యాల జాణ

మూగవోయిన కోటి తమ్ముల గళాల
పాట పలికించి కవితా జవమ్ము గూర్చి
నా కలానికి బలమిచ్చి నడిపినట్టి
నా తెలంగాణ, కోటి రత్నాల వీణ

తెలంగాణ నిర్మాణం ఒక్క రోజులోనో, ఒక్క సంవత్సరంలోనో జరుగలేదు. వందల సంవత్సరాల చరిత్ర, కోట్లాది మంది శ్రమజీవుల చెమటతో, వేల మంది వీరుల రక్తధారలతో, బలిదానాలతో, కవులు, కళాకారుల, సామాజిక ఉద్యమకారుల మేధస్సుతో బీజాలు వేసుకున్న ఆనాటి తెలంగాణ, నేటి ఆధునిక తెలంగాణగా రూపుదిద్దుకుంది. బమ్మెర పోతన, పాల్కురికి సోమనాథుడు, గోన బుద్ధారెడ్డి, దాశరథి సోదరులు, కాళోజీ, గద్దర్‌లు తెలంగాణ భాషకు, యాసకు సొగసులద్దిన కలం యోధులు. తెలంగాణ ప్రథమ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి, నవ వైతాళికుడు ప్రొఫెసర్ జయశంకర్‌లు తెలంగాణకు వన్నె తెచ్చినవారు. ఒక్కమాటలో చెప్పాలంటే తెలంగాణకు ఉన్న విశిష్టత... గొంగళి భుజాన వేసుకొని డప్పు కొట్టడమైనా, కాలికి గజ్జెకట్టి చిందు వేయడమైనా, గొల్ల సుద్దులైనా, జానపదాలైనా, జంగం కథలైనా, జమిడిక కథలైనా, పైకాని పాటలైనా తెలంగాణ భాష, యాస ఏదైనా కానీ అది ఏ రాష్ట్రం పోటీ పడలేనిది.

కర్నూలు జిల్లాలోని శ్రీశైలం, తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామం, కరీంనగర్ జిల్లాలోని కాళేశ్వరం అనే మూడు శివలింగ క్షేత్రాల మధ్య నెలకొన్న త్రిలింగదేశమే తెలంగాణగా చరిత్రలో పిలవబడింది. ఈ తెలంగాణ నుంచే 'తెలుగు' అనే పదం జనియించింది. శాతవాహనులు, కాకతీయులు, మహమ్మదీయులు, కోస్తా, రాయలసీమ ప్రాంతాలు ఒకనాడు త్రిలింగ దేశంలోనే ఉండేవన్నది చారిత్రక సత్యం. విభిన్న భాషలు–సంస్కృతుల కలయిక తెలంగాణ. విశ్వమానవుల విశ్వవేదిక హైదరాబాద్. 'సౌత్ ఆఫ్ నార్త్, నార్త్ ఆఫ్ సౌత్'గా ఘనతకెక్కిన విశ్వనగరం మన భాగ్యనగరం. గంగ, జమున తెహజీబుల సంస్కృతితో కూడిన ప్రజాదేవాలయం మన తెలంగాణ.

సిరులు కురిపించే తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చుకుందాం. దేశానికి ఆదర్శంగా తెలంగాణ పునర్నిర్మాణం చేసుకుందాం. కుట్రలు, కుహనా ఆలోచనలకు తావులేని, స్వేచ్ఛ, సమానత్వ, స్వాతంత్ర్యాలు విలసిల్లే, వికసించే కోట్లాది మంది భావాల కాణాచిగా మలుచుకుందాం.



కదనాన శత్రువుల కుత్తుకలవలీల నుత్తరించిన బలోన్మత్తులేలిన నేల వీరులకు కాణాచిరా! తెలంగాణ ధీరులకు మొగసాలరా!... అంటూ రావెళ్ళ వెంకట రామారావు పేర్కొన్న విధంగా తెలంగాణ పేరు విన్నా, తెలంగాణ గడ్డ మీద నడయాడినా వీర గాథలతో కూడిన పవిత్ర భావనతో మనసు పులకించే తల్లి తెలంగాణ. అనేక మంది వీరులనుగన్న వీరమాత, ప్రతి చెట్టూ, పుట్టా, ప్రతి గడ్డా వీరుల గాథలను వినిపిస్తాయి. అస్తిత్వం కోసం ఎన్నో పోరాటాలు, ఎన్నో త్యాగాలు, మరెన్నో వేల వేల బలిదానాలు చేసిన ఘన చరిత ఈ మట్టిది. పనిలో, పోరాటంలో ఆడా మగ భేదం లేని గడ్డ మన తెలంగాణ. కత్తి పట్టినా, కదం తొక్కినా పురుషులకు మహిళలు సరిసాటి అని చరిత్ర నిరూపిస్తోంది. కాకతీయ రాజ్యంలో రాణి రుద్రమదేవి అంతర్గత శతృవులతోనైనా, చోరులైనా, ఎవరైనా కదనరంగంలో కదంతొక్కిన రాణి. భూమి కోసం, భూమి పుత్రుల హక్కు కోసం కల్లాకపటం తెలియని తమ జాతి కోసం పోరు సల్పి ప్రాణాలు అర్పించి దేవతలై కోట్లాదిమందితో పూజలు అందుకుంటున్న వీర వనితలు సమ్మక్క–సారలమ్మలు పుట్టిన గడ్డ తెలంగాణ. ఫ్యూడల్ దొరలకు తలెత్తి ఎదురు నిలిచిన వీరవనిత చాకలి అయిలమ్మ తెలంగాణ బిడ్డే. జల్ జమీన్ నినాదంతో పోరుకు ఊపిరులూదిన వీర పుత్రుడు కొమురం భీమ్‌కు జన్మనిచ్చిన వీరమాత తెలంగాణ. తెలంగాణ వీరత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గండర గండుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య.

తెలంగాణకు పర్యాయపదం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. తన గడ్డ కోసం, తను పుట్టిన భూమి కోసం, భుక్తి కోసం, తన బతుకును బతికించుకునేందుకు వెట్టి చాకిరి విముక్తి కోసం, బానిస సంకెళ్ళు తెంచుకునేందుకు మట్టిమనుషులు నడిపిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ విప్లవాల చరిత్రకే మకుటాయమానం. ఆ పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, చండ్ర రాజేశ్వర రావు, పుచ్చలపల్లి సుందరయ్య... చిరస్మరణీయులు. అన్యాయ, అక్రమాలపై నిరంకుశ దోపిడీపై పోరు సలిపి తొలి అమరుడుగా నిలచిన బందగీ, ముష్కరులైన రజాకారుల క్రూర దాడిలో హతమైన కలం యోధుడు షోయబుల్లాఖాన్, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో ఒకరైన మఖ్దూం మొహియుద్దీన్‌లు ముస్లింలే కావడం తెలంగాణ చరిత్రకే గర్వకారణం. ఆనాటి వీర తెలంగాణ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు చిందించిన రక్తంతో ఈ నేల పునీతమైంది. ఈనాటి పోరు తెలంగాణలో 1200 మంది యువకుల బలి దానంతో తెలంగాణ రాష్ట్రం సాకారమైంది. ఆనాటి వీర తెలంగాణ పోరాటంలోనూ, ఈనాటి ప్రత్యేక రాష్ట్ర సాధన పోరు తెలంగాణ ఉద్యమంలోనూ కమ్యూనిస్టుల పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుంది.

1948 సెప్టెంబర్ 17న తొలిసారిగా తెలంగాణకు స్వాతంత్ర్యం ప్రకటించబడింది. ఆ సందర్భంగా 1956లో తెలంగాణకు రక్షణలతో కూడిన పెద్ద మనుషుల ఒప్పందం జరిగింది. కానీ అది ఆదిలోనే ఉల్లంఘనకు గురైంది. తదుపరి అనేక ఉద్యమాలు జరిగాయి. అంతిమంగా 2014, జూన్ 2న తెలంగాణ సాధించుకున్నాం.

పోరాడి సాధించుకున్న తెలంగాణలో పది సంవత్సరాల కాలంలో ఏమి జరుగుతున్నదో అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉద్యమం ద్వారా ఏర్పడిన తెలంగాణలో ఉద్యమ స్ఫూర్తి కోల్పోయిన పరిస్థితికి నెట్టబడ్డాం. ఉద్యమంతో ఏర్పడిన రాష్ట్రంలో మిగిలిన రాష్ట్రాల కంటే భిన్నమైన పరిపాలన కనబడాలి. అది లేకపోగా రాజకీయ మోసాలు, కుట్రలు, కుతంత్రాలు, నిర్బంధాలు ఈ పదేళ్ళ కాలంలో చూశాం. ధిక్కారస్వరమైన తెలంగాణలో నోరు నొక్కివేయబడి మూగ తెలంగాణగా మార్చడం అర్థం కాని వైరుధ్యం. యాస, భాష, అమాయకత్వం, తిరుగుబాటు, పౌరుషం, పరాక్రమం, నిజాయితీల్లో తెలంగాణ ప్రత్యేకతను సంతరించుకుంది. అటువంటి పవిత్రమైన గడ్డను 10 సంవత్సరాలు తమ స్వార్థంతో పాలకులు తూట్లు పొడిచారు. మరోవైపు బీజేపీ ఇచ్చిన వాగ్దానాలు అమలుచేయక నిట్టనిలువునా మోసం చేసింది.

సిరులు కురిపించే తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చుకుందాం. దేశానికి ఆదర్శంగా తెలంగాణ పునర్నిర్మాణం చేసుకుందాం. కుట్రలు, కుహనా ఆలోచనలకు తావులేని, స్వేచ్ఛ, సమానత్వ, స్వాతంత్ర్యాలు విలసిల్లే, వికసించే కోట్లాది మంది భావాల కాణాచిగా మలుచుకుందాం.

■ కూనంనేని సాంబశివరావు
ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

బలాలు తారుమారు!



పార్లమెంట్ ఎన్నికల్లో మహానగర ఓటర్లు భిన్నమైన తీర్పునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించిన పార్టీని పక్కన పెట్టి జాతీయ పార్టీల వైపు మొగ్గు చూపారు. దీంతో పార్టీల వారీగా పోలైన ఓట్ల శాతం భారీగా మారిపోయింది. 2014, 2019 ఎన్నికలతో పోల్చితే.. ఫలితాలు, ఓటింగ్ శాతంలో భారీ వ్యత్యాసం కనిపిస్తోంది.

గణనీయంగా పుంజుకున్న బీజేపీ

- పూర్వ వైభవం దిశగా కాంగ్రెస్
- ప్రాభవం కోల్పోతున్న బీఆర్ఎస్
- గత రెండు లోక్‌సభ ఎన్నికల్లో గట్టిపోటీనిచ్చి తాజాగా తేలిపోయిన వైనం
- అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 30 శాతానికి తగ్గిన గులాబీదళం ఓట్లు

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీల బలాబలాలపై చర్చ జరుగుతోంది. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 16 సీట్లు, 52 శాతానికిపైగా ఓట్లతో అగ్రస్థానంలో నిలిచిన బీఆర్ఎస్ ఇప్పుడు మూడో స్థానానికి పడిపోయింది. ఆ పార్టీకి రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 4.30 లక్షల ఓట్లు మాత్రమే వచ్చాయి. పోలైన ఓట్లతో పోలిస్తే ఇది 13 శాతంలోపే కావడం గమనార్హం. శాసనసభ ఎన్నికల్లో అంతగా ప్రభావం చూపలేక పోయిన బీజేపీ.. ప్రస్తుతం రెండు లోక్‌సభ స్థానాలను దక్కించుకుంది. ఆ పార్టీకి 53 శాతానికిపైగా ఓట్లు దక్కాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఖాతా తెరవని అధికార కాంగ్రెస్ కంటోన్మెంట్ స్థానం దక్కించుకోవడంతోపాటు.. సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానాల పరిధిలో గణనీయమైన ఓట్లు సాధించింది. గత ఎన్నికల్లో పార్టీకి 25 శాతంలోపు ఓట్లు రాగా.. రెండు పార్లమెంట్‌ల పరిధిలో ప్రస్తుతం ఓటింగ్ శాతం 35కు పెరిగింది.

గణనీయంగా కాంగ్రెస్‌కు ఓట్లు

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్రేటర్‌లో పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించింది. జీహెచ్ఎంసీ మేయర్, డిప్యూటీ మేయర్‌తోపాటు బీఆర్ఎస్‌కు చెందిన 17 మంది కార్పొరేటర్లను పార్టీలో చేర్చుకుంది. ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్‌ను చేర్చుకొని సికింద్రాబాద్ నుంచి బరిలో నిలిపింది. విజయం లభించకపోయినా అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్టీకి అనూహ్యంగా ప్రజాదరణ పెరిగింది. పదిశాతానికిపైగా ఓట్లు పెరిగాయి. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో 40.38 శాతం, మల్కాజ్‌గిరిలో 31 శాతం ఓట్లు పార్టీ అభ్యర్థులు

మిగతా 8వ పేజీలో..

కంచుకోటకు బీటలు

మహానగరం.. గత పదేళ్లుగా బీఆర్ఎస్‌కు కంచుకోట. అసెంబ్లీ, జీహెచ్ఎంసీ.. ఎన్నిక ఏదైనా.. నగరవాసులు పట్టం కట్టింది ఆ పార్టీకే. గ్రేటర్‌లో జరిగిన అభివృద్ధి... గతంలో టీడీపీలో ఉన్న మెజార్టీ కేడర్ గులాబీ పార్టీలో చేరడం ఆ పార్టీ బలోపేతం కావడానికి ప్రధాన కారణాలుగా రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. కారు పార్టీ కంచుకోటకు ఇప్పుడు బీటలు వారాయి. రాష్ట్రవ్యాప్తంగా ఓడిని పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించి.. గౌరవప్రదమైన స్థాయిలో సీట్లు దక్కేలా చేసిన సిటీజనులు ఇప్పుడు పక్కన పెట్టారు. ఆరు నెలల క్రితం 50 శాతానికిపైగా ఓట్లు రాగా.. ఇప్పుడు రెండు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 15శాతం దాటకపోవడం విడ్డూరం.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ పతనం

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు బీజేపీకి కలిసిరాగా ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఆశలు గల్లంతు చేశాయి. చేవెళ్ల, మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్‌ను బీజేపీ తుక్కుతుక్కుగా ఓడించింది. దశాబ్ధకాలం కిందట జరిగిన సాధారణ ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీ ఎలా పతనమైందో అచ్చం అలానే ఇపుడు బీఆర్ఎస్ పరిస్థితి మారింది. ఒకప్పుడు ఉమ్మడి జిల్లాను కంచుకోటగా మలుచుకున్న టీడీపీ 2014 ఎన్నికల తర్వాత కోలుకోని విధంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో టీడీపీకి 8 అసెంబ్లీ స్థానాలు లభించాయి. తర్వాత టీడీపీ క్రమేపీ బలహీనపడి కోలుకోలేదు. ఇపుడు బీఆర్ఎస్ పరిస్థితి కూడా అలానే కనిపిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ 10 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ రోజు రోజుకూ బలహీనపడుతోంది. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ తేలిపోయింది. కనీవిని ఎరుగని రీతిలో ఆరు నెలల కాలంలోనే గణనీయంగా ఓటు బ్యాంకు కోల్పోయింది. కనీసం రెండో స్థానం కూడా బీఆర్ఎస్‌కు

మిగతా 8వ పేజీలో..

పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సాధించిన ఓట్లు

కాంగ్రెస్				
నియోజకవర్గం	2014	2019	2024	2023 (అసెంబ్లీ)
సికింద్రాబాద్	1,83,536	1,73,229	4,23,068	2,70,839
మల్కాజిగిరి	2,33,711	6,03,748	5,99,567	6,02,914
మొత్తం	4,66,376	3,76,050	10,22,635	8,73,753
బీజేపీ	2014	2019	2024	2023 (అసెంబ్లీ)
సికింద్రాబాద్	4,38,271	3,84,780	4,73,012	2,16,794
మల్కాజిగిరి	--	3,04,282	9,91,042	3,86,680
మొత్తం	7,49,685	62,484	1,46,4054	6,03,474
బీఆర్ఎస్	2014	2019	2024	2023 (అసెంబ్లీ)
సికింద్రాబాద్	1,43,847	3,22,666	1,29,486	4,63,740
మల్కాజిగిరి	4,94,965	5,92,829	3,00,486	9,38,064
మొత్తం	6,76,232	8,22,594	4,29,972	1,40,1804

హైదరాబాద్‌లో చతికిలపడ్డ బీజేపీ

- నాటి జనసంఘ్ నుంచి ఉద్దండులు తలపడినా విజయానికి దూరంగానే!

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ పార్లమెంట్‌స్థానంపై ప్రతిసారీ బీజేపీ గురి పెడుతున్నది. కానీ లక్ష్యాన్ని సాధించలేకపోతున్నది. నాటి జనసంఘ్ నుంచి నేటి బీజేపీ వరకు ఎంతో మంది ఉద్దండులు మజ్లిస్ అభ్యర్థులతో తలపడినప్పటికీ విజయం సాధించలేకపోతున్నారు. ఈసారి మహిళా నేతకు టికెట్ ఇచ్చినా అదే పరిస్థితి ఎదురైంది. 1962లో జరిగిన ఎన్నికల్లో జనసంఘ్ హైదరాబాద్ నుంచి పోటీ చేసి 3.9 శాతం ఓట్లు సాధించింది. ఆ తర్వాత జనతా పార్టీలో జనసంఘ్ విలీనం కావడంతో 1980లో ఆలె నరేంద్ర ఆ పార్టీ నుంచి పోటీ చేశారు. నరేంద్రకు 1,35,304 ఓట్లు వచ్చాయి. 1984, 1989లో తెలుగుదేశానికి బీజేపీ మద్దతు ఇచ్చింది. 1991లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి దివంగత బద్దం బాల్‌రెడ్డి పోటీ చేసి 4,15,299 ఓట్లు సాధించారు. 1996లో జరిగిన

మిగతా 8వ పేజీలో..

ఓట్లు పెంచుకున్న మాధవీలత

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన మాధవీలత కొంపెల్ల ప్రచారంలో మజ్లిస్‌కు గట్టి పోటీ ఇచ్చారు. 3,23,894 ఓట్లు సాధించి గతం కంటే 88,609 అధిక ఓట్లు సాధించారు కానీ విజయం సాధించలేకపోయారు. ఆమె ముందు నుంచే పాతబస్తీలో ఆధ్యాత్మిక, ధార్మిక, వైద్య, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ముస్లింవర్గాలకు సాయం చేసి వారి మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేశారు. కానీ ఓటు బ్యాంక్‌గా మలుచుకోలేకపోయారు. మరోవైపు ఇక్కడి నుంచి ఎంబీటీ పోటీ చేయకపోవడం మజ్లిస్ భారీ మెజార్టీ సాధించడానికి దోహదపడిందని నాయకులు భావిస్తున్నారు.

తిరుగులేని శక్తిగా మజ్లిస్


- ప్రత్యర్థి పార్టీలు ప్రవేశించకుండా వ్యూహానికి పదును
- ఎస్సీ, ఎస్టీ, బీసీలను సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక

హైదరాబాద్, జూన్ 5(ఆంధ్రజ్యోతి):వరుసగా ఐదోసారి హైదరాబాద్ స్థానం నుంచి భారీ మెజారిటీతో లోక్‌సభకు ఎన్నికైన అసదుద్దీన్‌ఒవైసీ మరో దశాబ్దకాలం తన రాజకీయ ఆధిపత్యానికి తిరుగులేదని నిరూపించారు. సమీప భవిష్యత్‌లో హైదరాబాద్‌లో మజ్లిస్‌ను రాజకీయంగా ఎదుర్కొనేశక్తి మరే రాజకీయపార్టీకి లేదని లోక్‌సభ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. గతంలో ఎప్పుడూ లేనట్టుగా బీజేపీ మహిళా అభ్యర్థి కొంపల్లి మాధవీలతను రంగంలోకి దించినా ఫలితం లేకపోయింది. ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొని 3,38,087 ఓట్ల మెజారిటీతో అసద్ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో 59 శాతం ఓట్లు సాధించగా ఈసారి 61.41 శాతం ఓట్లు పొందారు. మలక్‌పేట, యాకుత్‌పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, కార్వాన్ శాసనసభ

మిగతా 8వ పేజీలో..

రేపటి నుంచి ఇండియన్ ఆర్ట్ ఫెస్టివల్

పంజాగుట్ట, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఆర్ట్ ఫెస్టివల్‌ను ఈ నెల 7నుంచి 9వ తేదీ వరకు మెహిదీపట్నం రేతిబౌలిలోని కింగ్స్ కోహినూర్(క్రౌన్) కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ రాజేందర్ పాటిల్ తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఇండియన్ ఆర్ట్ ఫెస్టివల్ బ్రోచరును హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ రమణారెడ్డి, ఆన్‌లైన్ ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకురాలు దివ్యారెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 250 మంది కళాకారులు, సింగపూర్, బరోడా, కోల్‌కతా, నాగపూర్, పూణె తదితర నగరాలకు చెందిన 30 ఆర్ట్ గ్యాలరీల నిర్వాహకులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. కళాకారులు 3,500కు పైగా కళాఖండాలను ఇందులో ప్రదర్శిస్తారని తెలిపారు. బుక్ మైషోలో టికెట్స్ అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రతి రోజు ఉదయం 11గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఫెస్టివల్ కొనసాగుతుందని వివరించారు.



మైత్రీవనం చౌరస్తాలో వరదనీటి కష్టాలు

ముంచేసిన వరద

- అమీర్‌పేట చౌరస్తాలో ఆగమాగం
- వరదలో కొట్టుకుపోయిన ద్విచక్రవాహనాలు
- సగం నీట మునిగిన కార్లు, బైక్‌లు, ఆటోలు
- కిలోమీటర్ల మేర స్తంభించిన వాహనాలు
- ఐటీకారిడార్‌లోనూ ట్రాఫికర్
- బేగంబజార్‌లో అత్యధికంగా 8.5 సెం.మీ
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- విద్యుత్‌సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): దంచికొట్టిన వాన రహదారులను ముంచేసింది. బుధవారం సాయంత్రం కురిసిన భారీవర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అమీర్‌పేట, వెస్ట్‌శ్రీనగర్ కాలనీ, హైటెక్‌సిటీ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో వరద ఉధృతికి ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. అమీర్‌పేట మైత్రివనం చౌరస్తాలో కార్లు, బైక్‌లు సగానికిపైగా వరదనీటిలో మునిగాయి. వాటిని నీటినుంచి బయటకు తెచ్చేందుకు వాహనదారులు నానా అవస్థలు పడ్డారు. అమీర్‌పేట, యూసుఫ్‌గూడ ప్రధాన రహదారిలో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. మధురానగర్, శ్రీకృష్ణానగర్ ఏ బ్లాక్, వెస్ట్‌శ్రీనివాసనగర్ కాలనీ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ డిజాస్టర్

మిగతా 8వ పేజీలో..

దందాకు అడ్డుకట్ట పడేనా?



ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్‌లు, షూస్, బెల్టుల విక్రయాలపై నిషేధం

- పరేషాన్ అవుతున్న కార్పొరేట్, టెక్నో పాఠశాల యాజమాన్యాలు
- రూ. కోట్ల సంపాదన వచ్చే వాటిపై ఆంక్షలు విధించడంతో ఆందోళన
- తమ వద్దే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిళ్లు

'ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్, షూస్, టై, బెల్టుల అమ్మకాలపై నిషేధం' అని ప్రభుత్వం ఆదేశించినా.. కొందరు దర్జాగా అమ్మకాలు చేపడుతున్నారు. సెలవుల్లోనూ దందా కొనసాగిస్తున్నారు. నో లాస్, నో ప్రాఫిట్ ప్రాతిపదికన పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ అమ్మితే తమకు ఏం మిగులుతుందని నిట్టూర్చుతున్నారు.

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రకటనతో ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్‌లు, షూస్, బెల్టుల దందాకు అడ్డుకట్ట పడుతుందా లేదా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గ్రేటర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ప్రైవేట్ స్టేట్ సిలబస్ స్కూళ్లు 4,875 వరకు ఉన్నాయి. సీబీఎస్ఈ పాఠశాలలు 361, ఐసీఎస్ఈ సిలబస్ స్కూళ్లు 35, ప్లే స్కూళ్లు 220 ఉన్నాయి. 2023-24 విద్యాశాఖ గణాంకాల ప్రకారం ఆయా పాఠశాలల్లో సుమారు 16.25 లక్షల మంది విద్యాభ్యాసం చేస్తున్నారు.

ఏటా రూ.కోట్లలో వ్యాపారం..

వేసవి సెలవుల అనంతరం జూన్ మాసం వచ్చిందంటే చాలు తల్లిదండ్రులు హడలిపోతుంటారు. ప్రధానంగా సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు తమ నెలవారీ వేతనం కంటే అదనంగా మరికొంత పిల్లల పుస్తకాలకు, యూనిఫామ్‌కు, ఫీజులకు చెల్లించాల్సి వస్తుంది. కొత్తగా అడ్మిషన్లు తీసుకునే తల్లిదండ్రులైతే అప్పులు చేయాల్సిందే. బడ్జెట్ స్కూళ్లలో ఫీజుల విషయంలో కొంత మేరకు సర్దిచెప్పి తర్వాత చెల్లించే అవకాశం ఉన్నప్పటికీ.. కార్పొరేట్, టెక్నో స్కూళ్లలో ఎవరి మాటా వినరు. పుస్తకాలు, నోట్‌బుక్స్ యూనిఫాంలు, షూస్, టై, బెల్టులు.. అన్నీ తమ వద్దే తీసుకోవాలని నిబంధనలు విధిస్తుండడంతో తల్లిదండ్రుల జేబులు గుల్ల అవుతుంటాయి. ఫీజులు వినహాయించి 6 నుంచి 10వ తరగతి చదివే ఒక్కో పిల్లాడికి సగటున పుస్తకాలు,

మిగతా 6వ పేజీలో..

గ్రేటర్ పరిధిలో..

- స్టేట్ సిలబస్ స్కూళ్లు: 4,875
- సీబీఎస్ఈ 361
- ఐసీఎస్ఈ 35
- ప్లే స్కూళ్లు 220

బుక్స్, షూస్, టై, బెల్టులకు కలిపి ఒక్కో విద్యార్థిపై ఖర్చు (సుమారుగా)

తరగతి	ఖర్చు
ఒకటో	రూ.6,000
రెండో	రూ.6,000
మూడో	రూ.6,500
నాలుగో	రూ.7,200
ఐదో	రూ.8,200
ఆరో	రూ.9,400
ఏడో	రూ.10,500
ఎనిమిదో	రూ.11,600
తొమ్మిదో	రూ.12,800
పదో	రూ.14,500

నోట్: ఆయా స్కూళ్లను బట్టి ఖర్చు పెరిగే అవకాశం ఉంటుంది.

పారదర్శకంగా గ్రూప్-1 ప్రిలిమినరీ

- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్



అధికారులకు సూచనలిస్తున్న హేమంత కేశవ్

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జూన్ 9న నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్ అన్నారు. ఈ మేరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సరోజినీనాయుడు వనిత మహా విద్యాలయంలోని సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, రీజినల్ కో ఆర్డినేటర్లు, జాయింట్ కస్టోడియన్లతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షకు సంబంధించిన మెటీరియల్‌ను చెక్‌లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరగనున్న పరీక్షకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 9.30 నుంచి విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని, 10.25 నిమిషాలకు అభ్యర్థులకు క్వశ్చన్ పేపర్ ఇవ్వాలని సూచించారు. మధ్యాహ్నం 1.00 గంటలకు ఓఎంఆర్ షీట్లు అభ్యర్థుల నుంచి సేకరించాలని తెలిపారు. సమావేశంలో గ్రూప్-1 పరీక్షల నోడల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, జాయింట్ కస్టోడియన్స్, రీజనల్ కోఆర్డినేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు

నీట్-2024 ఓపెన్ కేటగిరిలో
9 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు సాధించిన 'శ్రీచైతన్య'

- విద్యార్థుల అసాధారణ ప్రతిభతో విజయాలు
- శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ


ఓపెన్ కేటగిరిలో ఆలిండియా స్థాయి ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులతో విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మ

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నీట్- 2024 ఫలితాల్లో ఓపెన్ కేటగిరిలో 9 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు సాధించి శ్రీ చైతన్య విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబర్చారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. 720కి 720 మార్కులతో 9 మంది, 715 మార్కులు 30 మంది, 710 మార్కులకు పైన 57మంది, 700 మార్కులకు పైన 127 మంది, 650 మార్కులకు పైన 852 మంది సాధించి శ్రీచైతన్య విద్యార్థులు సత్తాచాటారన్నారు. ఆలిండియా స్థాయిలో ఫస్ట్ ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులను మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో బుధవారం ఘనంగా సన్మానించి వారికి ఒక్కొక్కరికి రూ.25 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో వి.కళ్యాణ్, పి.పవన్ కుమార్‌రెడ్డి, ముఖేష్ చౌదరి, భాను తేజసాయి, ఇరాన్ ఖ్వాజీ, దర్ష్ పగ్ధార్, ఇషాకొఠారి, ఆదర్శ్ సింగ్ మోయల్, అమీనా ఆరిఫ్ కడివాలా ఫస్ట్ ర్యాంకులు సాధించారని వివరించారు. 2024లో 22 వేలమందికి పైగా విద్యార్థులు నీట్‌లో విజయం సాధించడంతో పాటు 9,512 మందికి పైగా విద్యార్థులు డాక్టర్లు కావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అద్భుత విజయానికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను అభినందించారు.

రేపటి నుంచి ఇగ్నో జూన్ టర్మ్ పరీక్షలు

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) జూన్ 2024 టర్మ్ ఎండ్ ఎగ్జామినేషన్స్ ఈ నెల 7 నుంచి జూలై 15 వరకు నిర్వహిస్తున్నట్లు ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్ర సంచాలకులు డాక్టర్ బి.రాజగోపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీలో, పంజాగుట్టలోని అరోరా బిజినెస్ స్కూల్‌లో, నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని కాలేజీలో, చిక్కడపల్లిలోని అరోరా డిగ్రీ కాలేజీలో, కోఠిలోని ఎస్ఏ స్వార్ బీఎడ్ కాలేజీలో, వరంగల్‌లోని ఎల్‌బీ కాలేజీలో, ఖమ్మంలోని కవితా మెమోరియల్ కాలేజీలో పరీక్షా కేంద్రాలున్నాయని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం నుంచి ఈ పరీక్షలకు 6,251 మంది హాజరవుతారని తమ హాల్ టికెట్లను ఇగ్నో వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అపరాధ రుసుంతో జూన్ 2024 టర్మ్ పరీక్షల హాల్ టికెట్ పొందాలనుకునేవారు రీజినల్ సెంటర్లలో సంప్రదించాలని సూచించారు.

దందాకు అడ్డుకట్ట పడేనా?

(5వ పేజీ తరువాయి)

ఇతర వస్తువులతో కలిపి రూ.10 నుంచి 15వేల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఇంట్లో ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉంటే రూ.40 వేల వరకు ఒకేసారి కట్టాల్సి వస్తున్నది. ఆ వస్తువులను బయట మార్కెట్‌లో కొనుగోలు చేస్తే సగం ధరకే వస్తాయి. అయితే తమ వద్దే కొనాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులకు స్పష్టం చేస్తున్నాయి. ఇలా గ్రేటర్ పరిధిలోని అన్ని స్కూళ్లలో కలిపి ఏటా సగటున రూ.1000కోట్ల నుంచి 1200 కోట్ల వ్యాపారం జరుగుతోందని అంచనా. యూనిఫాంలు, షూ, టై, బెల్టుల ద్వారానే దాదాపు రూ.450 నుంచి 500 కోట్ల వ్యాపారం కొనసాగుతుంది.

హెచ్చరికల నేపథ్యంలో మారేనా?

ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్, షూ, బెల్టులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు హెచ్చరికలు జారీచేశారు. నో లాస్, నో ప్రాఫిట్‌పై పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ మాత్రమే అమ్ముకోవచ్చని, ఇతర వస్తువులను పిల్లల తల్లిదండ్రులు ఎక్కడైనా కొనుగోలు చేసుకోవచ్చని చెప్పారు. అయితే ప్రభుత్వం చెప్పిన విధంగా స్కూళ్లలో ఆయా వస్తువుల అమ్మకాలకు అడ్డుకట్ట పడుతుందా.. లేదా.. అనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే అనేక విద్యాసంస్థల యాజమాన్యాలు బుక్స్, స్టేషనరీ తమ వద్దే తీసుకోవాలని తల్లిదండ్రుల సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు పంపించారు. మెజార్టీ పాఠశాలల యాజమాన్యాలు ఇప్పటికే అమ్మకాలకు తెరదీశాయి. కొంతమంది స్కూళ్లలోనే విక్రయాలు నిర్వహిస్తుండగా, మరికొందరు పాఠశాలల సమీపంలో గదులను అద్దెకు తీసుకుని ప్రత్యేక కౌంటర్ల ద్వారా విక్రయిస్తున్నారు. ఉదాహరణకు హిమాయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్ నిర్వాహకులు సమీపంలోని ఓ షెట్టర్‌ను అద్దెకు తీసుకుని యూనిఫాంలు, షూ, టై, బెల్టులు అమ్ముతున్నారు. నానల్‌నగర్‌లోని మరో స్కూల్ హుమాయున్‌నగర్‌లోని ఓ బుక్‌స్టాల్ నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకుని అక్కడి నుంచి అమ్మకాలు చేస్తున్నారు. వ్యాపారం తమదే అయినా ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాసంస్థల్లో జరగడం లేదు కాబట్టి వారు తప్పించుకోవడానికి ఆస్కారం ఉంటుంది. విద్యాశాఖ అధికారులు ఖచ్చితంగా తనిఖీలు నిర్వహిస్తే తప్ప ఈ పరిస్థితిని అడ్డుకోలేరు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | టివోలి - సికింద్రాబాద్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అట్రియమ్ - గచ్చిబౌలి | మంత్రామాల్ - అత్తాపూర్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఎస్2 సోమ - మల్లాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | సినిమాస్ - బాలానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | సినిమాస్ - చందానగర్ | షా షహెన్‌షా - చింతల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి మాల్ - కాచిగూడ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | లక్ష్మీనరసింహ - మియాపూర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
గలేరియా - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐకాన్ - హైటెక్‌సిటీ | నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఏషియన్ రాధిక - కాప్రా | మూవీటైమ్ - అమీర్‌పేట | అపర్ణ సినిమా - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP


ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | టివోలి - సికింద్రాబాద్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అట్రియమ్ - గచ్చిబౌలి | మంత్రామాల్ - అత్తాపూర్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఎస్2 సోమ - మల్లాపూర్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | సినిమాస్ - బాలానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | బి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | సినిమాస్ - చందానగర్ | షా షహెన్‌షా - చింతల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి మాల్ - కాచిగూడ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | లక్ష్మీనరసింహ - మియాపూర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
గలేరియా - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఐకాన్ - హైటెక్‌సిటీ | నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఏషియన్ రాధిక - కాప్రా | మూవీటైమ్ - అమీర్‌పేట | అపర్ణ సినిమా - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఓటమి ఎరుగని ఎంఐఎం

● ప్రతి ఎన్నికల్లో పెరుగుతున్న మెజార్టీ ● డిపాజిట్లు కోల్పోతున్న ప్రధాన పార్టీలు

ఐదోసారి అసదుద్దీన్ విజయం



చాంద్రాయణగుట్ట/ మదీన, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఓటమి అనేదే లేకుండా వెళ్తున్నారు. వరుసగా ఐదోసారి విజయం సాధించారు. పోటీచేసిన ప్రతీ సారి మజ్లిస్ అభ్యర్థికి విజయం నల్లేరు మీద నడకలాగనే సాగిపోతోంది. ఇతర ప్రధానపార్టీల అభ్యర్థులు కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోతున్నాయి. హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో 1984 నుంచి వరుసగా తండ్రీ కొడుకులే గెలుస్తూ వస్తున్నారు. గతంలో అసదుద్దీన్ ఒవైసీ తండ్రి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ గెలిచారు. అనంతరం ఐదు సార్లు జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అసదుద్దీన్ ఒవైసీ గెలుస్తూ వస్తున్నారు.

1984 నుంచి వరుసగా..

మజ్లిస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ 1984లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. అనంతరం 1989 నుంచి 1999 వరకు మజ్లిస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందుతూ వచ్చారు. తిరిగి 2004 నుంచి సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ పెద్ద కుమారుడు అసదుద్దీన్ ఒవైసీ వరుసగా ఐదు సార్లు విజయం సాధించి హైదరాబాద్ కా బాద్‌షా అని నిరూపించారు.

పెరుగుతున్న ఓటు బ్యాంక్

హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ 2004లో మొదటిసారి పోటీ చేసి 1,00,147 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2009లో 1,13,865 ఓట్ల మెజార్టీ, 2014లో 2,02,454 ఓట్లమెజార్టీ, 2019లో 2,82,186 ఓట్ల మెజార్టీ వచ్చింది. తాజాగా 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ 3,38,087 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి ప్రత్యర్థులకు అందనంత దూరంలో నిలిచారు.

బీజేపీకి ద్వితీయ స్థానమే

హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో 1996లో బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన వెంకయ్య నాయుడు 1991, 1998, 1999లో పోటీచేసిన బద్దం బాల్‌రెడ్డి, 2004లో పోటీచేసిన డిప్యూటీ మాజీ మేయర్ సుభాష్ చందర్‌జీ లాంటి ప్రముఖులు.. సుల్తాన్ సలావుద్దీన్, కుమారుడు అసదుద్దీన్ చేతిలో చిత్తుగా ఓడిపోయారు. అయినా బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్‌పై కాషాయం జెండా ఎగురవేయాలని అప్పటి నుంచి నేటివరకూ పట్టువదలకుండా పోటీచేస్తూనే ఉంది. అయినా బీజేపీ ద్వితీయ స్థానంతోనే సరిపెట్టుకుంటుంది. ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేసిన మాధవీలత విజయం కోసం కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాతబస్తీలో రోడ్‌షో చేశారు. అయినా ఆశించిన ఫలితం రాలేదు. హైదరాబాద్ లోక్‌సభ బరిలో నిలిచిన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు.

మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/HROiaKSలో చదవండి.
Note: Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు.
నోట్: htpps://epaper.andhrajyothy.comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.

నీట్‌లో సత్తాచాటిన గిరిజన విద్యార్థులు



వి. రోహిత్
2379 ర్యాంకు

రాజేంద్రనగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్‌లోని గిరిజన బాలుర స్టడీ సెంటర్ విద్యార్థులు 'నీట్'లో సత్తాచాటారు. 8 మంది విద్యార్థులు 400 మార్కులు పైగా సాధించారు. వారిలో విస్లావత్.రోహిత్ 516 మార్కులతో ఆల్ ఇండియా ఎస్టీ కేటరీలో 2379 ర్యాంకు సాధించాడు. కె.గోపాల్ 447, పి.అశోక్ 446, జే.ప్రవీణ్ 438, జే.శ్రీకాంత్ 436, ఆర్ రాంచందర్ 416, ఎన్ మాన్‌సింగ్ 409, ఎన్ ఆకాశ్ 409 మార్కులు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తంగా 180 గిరిజన గురుకుల స్టడీ సెంటర్లలో ప్రథమ స్థానంలో రోహిత్ నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, గురుకుల కార్యదర్శి సీతాలక్ష్మీ, రీజనల్ కో-ఆర్డినేటర్ కళ్యాణి అభినందించారని ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు.



అలేఖ్య రిసార్ట్స్‌లో సమావేశమైన పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు, కుటుంబ సభ్యులు

సంఘ కాపారులు ఐక్యంగా ముందుకు సాగాలి

● రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సమావేశం

రాజేంద్రనగర్, జూన్5(ఆంధ్రజ్యోతి): సంఘ కాపారులు ఐక్యంగా ముందుకు సాగాలని రెవరెండ్ పి. స్వర్ణకుమార్, రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ల, రెవరెండ్ సీహెచ్ జాన్ జాన్ మోజెస్ సూచించారు. బుధవారం మొయినాబాద్ మండలం ఎన్కేపల్లి గ్రామంలోని అలేఖ్య రిసార్ట్స్‌లో రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ కె.సుందర్ పాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి.స్వర్ణకుమార్, రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ల, రెవరెండ్ సీహెచ్ జాన్‌మోజెస్ పాల్గొని బైబిల్ సందేశాలను అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షుడు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, కోశాధికారి రెవరెండ్ జేపీ పాల్, కమిటీ సభ్యులు రెవరెండ్ రాజారాం, పాస్టర్ పాల్ దేవరాజ్, పాస్టరమ్మల కమిటీ అధ్యక్షురాలు సిస్టర్ పి. అనురాధ, ప్రధాన కార్యదర్శి సిస్టర్ స్వర్ణ రాజారాం, ఉపాధ్యక్షురాలు సిస్టర్ ఎస్.ఏసుమణి, అడ్వయిజరీ కమిటీ సభ్యురాలు సిస్టర్ లీనా కుమారి, పలువురు పాస్టర్లు, పాస్టరమ్మలు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రమేష్‌బాబు, త్రినాథ్‌రావు తదితరులు

12 నుంచి టీటీడీ ఆలయంలో బ్రహ్మోత్సవాలు

హిమాయత్‌నగర్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): టీటీడీ శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 12 నుంచి 17వరకు నిర్వహించనున్నట్లు హైదరాబాద్ టీటీడీ ఏఈఓ రమేష్‌బాబు తెలిపారు. బుధవారం లిబర్టీలోని టీటీడీ ఆలయం ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 12న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవ పూజలు ప్రారంభమవుతాయని, 13న ఉదయం పూజల తర్వాత శేషవాహనంపై స్వామివారిని ఊరేగిస్తామని తెలిపారు. 17వ తేదీ రాత్రి ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆయన తెలిపారు. భక్తుడు త్రినాథ్‌రావు బ్రహ్మోత్సవాలకు సహకారం అందిస్తున్నారని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

ఉద్యోగమిచ్చిన సంస్థకే మోసం

● నగదు తీసుకుని ఉడాయించిన డ్రైవర్

హిమాయత్‌నగర్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఉద్యోగం ఇచ్చిన సంస్థ డబ్బు కాజేసిన డ్రైవర్‌ను, సహకరించిన అతడి తండ్రిని నారాయణగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.5.30లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ శంకర్, సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 22న రేడియంట్ క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీస్ సంస్థకు చెందిన వాహనంలో రూ.5.30లక్షల నగదు మాయమైంది. దీంతో శాలిబండ బ్రాంచ్ హెడ్ పిల్లి రామకృష్ణమూర్తి నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వివిధ కార్పొరేట్ సంస్థలు, షోరూమ్‌ల నుంచి తాము నగదును తమ ఉద్యోగుల ద్వారా సేకరిస్తామని, ఈ క్రమంలో హిమాయత్‌నగర్‌లోని మల్‌బార్ గోల్డ్ షోరూమ్ నుంచి సేకరించిన నగదు మాయమైందని తెలిపారు. అయితే ఆ రోజు నుంచి వాహన డ్రైవర్ విధులకు రావడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు వాహనం డ్రైవర్ మహ్మద్ రహీం పాషానే డబ్బును చోరీ చేసినట్లు తేల్చారు. ఉద్యోగులు షోరూమ్‌లోకి వెళ్లిన సమయం చూసి డ్రైవర్ పాషా వాహనం వెనుకవైపు ఉన్న లాకర్ ఓపెన్ చేసి రూ.5.90లక్షలు కొట్టేసినట్లుగా, ఆ డబ్బును తన తండ్రి మహ్మద్ యాకూబ్‌కు ఇచ్చినట్లుగా పోలీసులు దర్యాప్తులో తేల్చారు. బుధవారం ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పిచ్చి కుక్కదాడిలో చిన్నారులకు గాయాలు



కుక్క కాటుతో గాయాలైన చిన్నారి

నార్సింగ్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పిచ్చి కుక్క దాడిలో ఇద్దరు చిన్నారులు, ఓ మహిళకు గాయాలు అయ్యాయి. ఈ ఘటన బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వికాస్‌నగర్ కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. కాలనీలో తిరుగుతున్న ఓ కుక్క.. సాయంత్రం ఆకస్మాత్తుగా పిల్లలతోపాటు మహిళపై దాడి చేయడంతో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్య చికిత్సల కోసం వారికి ఆర్థిక సాయం అందజేశారు.

స్టాక్‌మార్కెట్ ఐపీవో పేరుతో మోసం

● లోన్ ఇప్పించి.. రూ.34.90 లక్షలు కొట్టేశారు
● వాట్సాప్‌లో మెసేజ్.. '657 ఐసెకన్' పేరుతో గ్రూప్
● ప్రత్యేక యాప్‌తో బురిడీ.. నిలువునా ముంచిన కేటుగాళ్లు

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): స్టాక్ మార్కెట్‌లో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్(ఐపీవో)లో పెట్టుబడి పేరుతో.. సైబర్ కేటుగాళ్లు రుణం ఇప్పించి మరీ ఓ బాధితుడి నుంచి రూ.34.90 లక్షలు కొట్టేశారు. నగరానికి చెందిన సదరు బాధితుడి ఫిర్యాదుతో సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన బాధితుడు వాట్సాప్‌లో స్టాక్‌మార్కెట్ పేరుతో వచ్చిన ఓ లింక్‌ను క్లిక్ చేశాడు. '657 ఐసెకన్' అనే వాట్సాప్ గ్రూపులో అతడు యాడ్ అయ్యాడు. ఆ గ్రూప్‌లో 140 మంది సభ్యులున్నారు. వారంతా రోజువారీ వ్యూహాలు.. లాభాల గురించి చర్చించుకుంటున్నారు. గ్రూప్ అడ్మిన్ నుంచి 'ఇంకా యాప్ డౌన్‌లోడ్ చేసుకోనివాళ్లు కింది లింక్ ద్వారా వివరాలను పంపొచ్చు' అనే సందేశాన్ని పోస్ట్ చేశాడు. దానికి బాధితుడు స్పందించడంతో.. వ్యక్తిగత వివరాలను సేకరించి, అతడితో ఫేక్ బ్రోకరేజ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. అందులో ట్రేడింగ్ చేసే సదుపాయం కల్పించారు. శివం కెమికల్స్ అనే కంపెనీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్స్(ఐపీవో)లో పెట్టుబడులు పెట్టాలంటూ యాప్ ప్రతినిధుల పేరుతో బాధితుడికి ఫోన్లు వచ్చాయి. బాధితుడు దానికి ఒప్పుకోకపోవడంతో.. సెబీ నుంచి భారీ పెనాల్టీ పడుతుందని హెచ్చరించారు. "నా దగ్గర డబ్బుల్లేవు" అని చెబితే.. బజాజ్ క్యాపిటల్ నుంచి భారీగా లోన్ ఇప్పించి, ఇన్వెస్ట్ చేయించారు. లాభాలు కూడా భారీగా వచ్చినట్లు యాప్‌లో కనిపించడంతో.. బాధితుడు విత్‌డ్రా చేసుకునేందుకు యత్నించగా.. ఆ ఆప్షన్ కనిపించలేదు. యాప్ ప్రతినిధులకు కాల్ చేసినా.. స్పందన లేదు. దీంతో బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు.

బీజేపీ నాయకులపై బీఆర్ఎస్ కౌన్సిలర్ దాడి

● దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు

దుండిగల్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద బీజేపీ నాయకులపై బీఆర్ఎస్ కౌన్సిలర్ అనుచరులతో కలిసి దాడిచేశారు. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరుపార్టీల నాయకులపై లాఠీలు ఝుళిపించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బీజేపీ నాయకుడు కేసారం శ్రీనివాస్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్కాజిగిరి ఎంపీగా ఈటల రాజేందర్ విజయం సాధించడంతో మంగళవారం రాత్రి 8గంటల సమయంలో శంభీపూర్ గ్రామంలోని హన్‌మాన్ ఆలయం వద్ద బీజేపీ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఆ సమయంలో అక్కడికి నాలుగు కార్లలో వచ్చిన కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, ఆయన అనుచరులు రమేష్, భిక్షపతి, జీతయ్య, కె.శ్రీశైలం, ఎం.శ్రీశైలం, శ్రీచంద్రశేఖర్, ఎస్.రమేష్, జి.మల్లేష్, కె.వినయ్, కె.అభి, కె.బబ్లూ, ఎ.వికాస్, ఎస్ దీపక్, ప్రభాకర్, మరికొంతమంది వచ్చి ఇక్కడ ఎందుకు సంబరాలు చేసుకుటున్నారని బీజేపీ నాయకులను బెదిరించారు. వారికి కార్లను అడ్డుపెట్టి, ట్రాన్స్‌ఫార్మర్ బంద్‌చేసి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. బీజేపీ నాయకుడు శ్రీనివాస్‌పై దాడి చేసి రెండు సెల్ ఫోన్‌లు లాక్కుని పగలగొట్టారు. కారు (నం. టీఎస్ 08 టీఆర్‌కెఎం1502) అద్దాన్ని పగలు కొట్టి, హ్యాండిల్ విరగొట్టి, బీజేపీ నాయకులను దుర్భాషలాడి, కర్రలు, రాడ్లతో వారిపై దాడి చేశారు.

ఒడిశా నుంచి సికింద్రాబాద్‌కు రైల్లో గంజాయి రవాణా

● 22 కేజీల గంజాయి స్వాధీనం



స్వాధీనం చేసుకున్న గంజాయితో స్మగ్లర్

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బ్యాగ్‌లలో గంజాయి నింపుకొని ఒడిశా నుంచి రైల్లో హైదరాబాద్‌కు వచ్చి పోలీసుల కళ్లుగప్పి సరుకును సరఫరా చేయాలని చూసిన ఘరానా స్మగ్లర్‌ను హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్(హెచ్ న్యూ) పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి రూ. 5.55 లక్షల విలువైన 22 కేజీల గంజాయి బ్యాగ్‌లను, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిక పెరుమాళ్ తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది స్మగ్లర్స్ మాదకద్రవ్యాలను గుట్టుగా నగరానికి తెస్తున్నారు. ఇదే క్రమంలో ఒడిశా గజపతి జిల్లాకు చెందిన కురేష్ షైక్ అలియాస్ కురేష్‌కు నగరంలోని గంజాయి స్మగ్లర్‌తో పరిచయం ఉంది. అతడి ఆదేశాల మేరకు కురేష్ 22 కేజీల గంజాయిని బ్యాగ్‌లలో నింపుకొని రైల్లో సికింద్రాబాద్ చేరుకున్నాడు. అక్కడి నుంచి బయటకు వచ్చి రిసీవర్ కోసం ఎదురుచూస్తున్నాడు. అతడికి సరుకు అందజేసి, డబ్బు తీసుకొని వెంటనే వెళ్లిపోవడానికి వేచి చూస్తున్నాడు. ఇంతలోనే విశ్వసనీయ సమాచారం అందుకున్న హెచ్ న్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డానియేల్ బృందాలు రంగంలోకి దిగాయి. మార్కెట్ పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడి చేసి కురేష్‌ను పట్టుకున్నారు. అతడి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భర్తను భయపెట్టడానికి పురుగుల మందు తాగిన భార్య

భార్యకు లేనిపోని మాటలు చెబుతున్నావని పక్కింటి మహిళపై దాడిచేసిన భర్త

రాజేంద్రనగర్, జూన్5(ఆంధ్రజ్యోతి): నీ భర్త పరాయి మహిళలతో తిరుగుతున్నాడని పక్కింటి మహిళ చెప్పింది. భర్తను భయపెట్టడానికి పురుగుల మందు తాగిన భార్య ఆస్పత్రి పాలైనది. తన భార్యకు లేనిపోని మాటలు చెప్పిన మహిళను నిలదీసి చేయిచేసుకోవడంతో.. ఆ మహిళ తనపై సామ్యూల్ అత్యాచార యత్నానికి పాల్పడ్డాడని రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఒంగోలుకు చెందిన సామ్యూల్ భార్య గోవిందమ్మతో కలసి కిస్మత్‌పూర్‌లో నివాసముంటూ మేస్త్రీ పనులు చేసుకుంటున్నాడు.

ఇందుకోసం ఒంగోలు నుంచి పనివారిని రప్పించి పనులు చేయిస్తుంటాడు. ఈ క్రమంలో గోవిందమ్మకు స్నేహితురాలైన వాణి 'నీ భర్త ఇతర మహిళలతో బైక్‌పై తిరుగుతున్నాడని, అలా తిరిగితే బాగుండదని పురుగుల మందు తాగి చచ్చిపోతానని బెదరించాలని' ఉచిత సలహా ఇచ్చింది. ఆమె మాటలు విన్న గోవిందమ్మ శనివారం భర్తను నిలదీసింది. నీవు ఇతర మహిళలతో కలసి తిరుగుతున్నావని నాకు తెలిసింది, పద్ధతి మార్చుకో లేదంటే నేను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి.. నిజంగానే పురుగుల మందు తాగింది. ఆందోళన చెందిన భర్త సామ్యూల్ భార్యను ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించాడు. భార్య ఆరోగ్యం కుదుటపడ్డాక ఒంగోలుకు తీసుకెళ్లి పుట్టింట్లో విడిచిపెట్టాడు. ఇదంతా జరుగుతుండగానే కిస్మత్‌పూర్‌లో తాము ఉంటున్న ప్రాంతంలోనే ఉండే వాణి సామ్యూల్ దగ్గరకు వచ్చి మీ భార్యకు ఎలా ఉందని అడిగింది. అప్పటికే తన భార్య పురుగుల మందు తాగడానికి కారణం వాణి అని తెలుసుకున్న సామ్యూల్ ఆమెపై చేయిచేసుకున్నాడు. వాణి తనపై సామ్యూల్ అత్యాచార యత్నానికి యత్నించాడని రాజేంద్రనగర్ పోలీసులకు పిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సామ్యూల్‌ను వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి పంపించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కోలేటి ఈతరం యువతకు ఆదర్శం: శృతిలయ సంస్థ కార్యదర్శి ఆమని



దామోదర్‌గుప్తా దంపతులను సత్కరిస్తున్న ఆమని తదితరులు

రవీంద్రభారతి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పలు రంగాల్లో ప్రతిభావంతులను ప్రోత్సహిస్తూ నిరుపేదలను తగిన సహాయం చేస్తున్న పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తకు సర్వీస్ ఐకాన్ బిరుదు ప్రదానం చేశారు. శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, సీల్‌వెల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ బిరుదును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా శృతిలయ సంస్థ కార్యదర్శి ఆమని నేతృత్వంలోని ప్రతినిధుల బృందం కోలేటి దామోదర గుప్తా దంపతులను సత్కరించి అభినందించారు. కళాకారులను, కళా సంస్థలను ప్రోత్సహిస్తున్న కోలేటి ఆయన సేవలను కొనసాగించాలని అన్నారు. ఆయన జీవితం ఈతరం యువతకు ఆదర్శప్రాయమని ఆమని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు సుబ్బారావు, కుసుమ భోగరాజు, కార్తీకేయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పందించిన కోలేటి దామోదర్‌గుప్తా మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సర్వీస్ ఐకాన్ బిరుదును ప్రదానం చేయడం సంతోషకరమని అన్నారు. తన పుట్టినరోజే పురస్కారం లభించడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

అలరించిన 'బాలు పాట - మానోట' సంగీత విభావరి



గాయకుడు నర్సింగ్‌రావును సత్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రఖ్యాత గాయకుడు బాలసుబ్రహ్మణ్యంచే జాలువారిన గీతాలను ఆలపించిన యువ గాయనీగాయకులు ప్రేక్షకుల్ని అలరించారు. మనీషా కల్చరల్ ఆర్గనైజేషన్, తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'బాలు పాట - మానోట' పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ గాయకుడు, రచయిత గంగపుత్ర నర్సింగ్‌రావు, గాయని ఉమానేహలకు బెస్ట్ సింగర్స్ అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి అతిథులుగా సుధీర్ మాధవాది, దైవజ్ఞశర్మ, వెంకట్‌గుప్తా, శ్రీనివాస్ తదితరులు హాజరై అవార్డుగ్రహీతల్ని, గాయకుల్ని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు బాలసుబ్రహ్మణ్యం చేసిన సంగీత సేవలను కొనియాడారు. తెలుగు జాతి ఉన్నంత కాలం, తెలుగు సంగీతం ఉన్నంత కాలం బాలసుబ్రహ్మణ్యం బతికే ఉంటారని వారన్నారు. మనీషా కల్చరల్ సంస్థ ఆధ్వర్యంలో విభిన్నమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

పబ్లిక్ గార్డెన్ పునరుద్ధరణకు నిధులు కేటాయించాలి: అబిద్ అలీ



పబ్లిక్ గార్డెన్‌లో వాక్‌లో పర్యావరణ ప్రేమికులు

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 150 ఏళ్ల ప్రాచీన నాంపల్లి పబ్లిక్ గార్డెన్ పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని సామాజిక కార్యకర్త మహ్మద్ అబిద్‌అలీ డిమాండ్ డిమాండ్ చేశారు. పబ్లిక్ గార్డెన్‌లో బుధవారం వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ అవేర్‌నెస్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ గార్డెన్ పునసుద్ధరణకు నిధులు కేటాయించేలా సీఎం ఆదేశాలు ఇవ్వాలన్నారు. దీని పునరుద్ధరణ అంటే వారసత్వాన్ని గౌరవించడమేనని, సమాజానికి స్థిరమైన భవిష్యత్‌ను కూడా అందిస్తుందన్నారు.

నగరాలు-పర్యావరణంపై అధ్యయనం..!

● ప్లానింగ్ విద్యార్థులకు బహుమతుల ప్రదానం

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా తెలంగాణ రీజనల్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్లానింగ్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో 2024కుగాను నిర్వహించిన పోటీల్లో విజేతలను ప్రకటించారు. డీటీసీపీ డైరెక్టర్ ఎస్.దేవేందర్‌రెడ్డి చైర్మన్, కార్యదర్శి మురళీధర్‌రెడ్డి నేతృత్వంలో 'నగరాలు- పర్యావరణం' అనే థీమ్‌తో మాస్టర్ ఆఫ్ ప్లానింగ్, బ్యాచిలర్ ఆఫ్ ప్లానింగ్ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. దేశంలోని ఏదైనా నగరంలో (నీళ్లు, వాతావరణం, ఎనర్జీ, వెజిటేషన్ తదితర సబ్ థీమ్‌లపై) అధ్యయనం చేసి శాస్త్రీయ విధానంలో పేపర్, పోస్టర్ సమర్పించారు. బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సెమినార్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. త్రిస్సూరు నగరంపై కోల్‌కతా ఎన్ఐటీకి చెందిన విద్యార్థులు అర్షియా, అనుశ్రీ, ఆదర్ష్ అధ్యయనం చేసి 'కర్బన ఉద్గారాలు- ప్రభావాల అంచనా'పై సమర్పించిన పేపర్‌కు ప్రథమ, 'బెంగళూరులో నీటి సంక్షోభం-వ్యూహాత్మక విధానాల విశ్లేషణ'పై హైదరాబాద్ జేఎన్ఏఎఫ్‌యూ విద్యార్థులు గాజుల అంజలి, మేగరాజ్ ధనుంజయ్, అభినయ్‌ఇంద్రాణి పేపర్‌కు ద్వితీయ, 'నీటి లభ్యత-సామాజిక, పర్యావరణ ప్రభావాలు' అంశంపై చెన్నైలో అవలంభిస్తోన్న విధానాలపైన ఎస్‌పీఏ ఢిల్లీ విద్యార్థులు కలంగుట్కర చిన్మయి, దేవేష్ పట్వారిబ్, ధనుష్ కుమార్ సమర్పించిన పేపర్‌కు తృతీయ బహుమతి లభించింది. సెమినార్‌లో వక్తలుగా పాల్గొన్న హైదరాబాద్ అర్బన్ ల్యాబ్స్ డైరెక్టర్ అనంత్ మరిగంటి, హైదరాబాద్ వర్సిటీ ప్రొ. శ్రీనివాస్ పెంటకోటోలు దేవేందర్‌రెడ్డితో కలిసి బహుమతులు ప్రదానం చేశారు.

సౌరశక్తిని ప్రోత్సహిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్



పొదుపు సంఘం ప్రతినిధులకు అవార్డు అందజేస్తున్న వాణీప్రసాద్

హైదరాబాద్ సిటీ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు సౌరశక్తి(సోలార్ పవర్)ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాణీ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ద్వారా వృక్ష సంపదను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, భూ వినియోగ మార్పులు, నీటి వనరుల పర్యవేక్షణకు రిమోట్ సెన్సింగ్‌తో పాటు జీపీఎస్(గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్) సాంకేతికతను వినియోగించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. సభ్య కార్యదర్శి జ్యోతి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. ప్రమాదకరమైన వ్యర్థాలను సరైన రీతిలో నిర్వహించి కాలుష్య నివారణకు సహకరించాలని పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు. చెట్ల పెంపకంలో విద్యార్థులను భాగస్వాములను చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా వివిధ పద్ధతుల ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటు పడుతున్న పరిశ్రమలు, ఆస్పత్రులు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, స్వచ్ఛంద సంస్థలు, పొదుపు సంఘాల ప్రతినిధులకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో పీసీబీ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రఘు, సామాజిక శాస్త్రవేత్త ప్రసన్నకుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఔరంగాబాద్‌లో ఓటమితో

లోకసభలో మజ్లిస్‌కు మళ్లీ ఒక్కడే!

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): గత లోకసభలో ఆలిండియా మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్(మజ్లిస్) పార్టీకి ఇద్దరు సభ్యులుండగా ఈసారి ఒకే ఒక్క సభ్యుడితో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి. హైదరాబాద్ కేంద్రంగా జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న మజ్లిస్ తొలిసారి 1984 పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి లోకసభలో అడుగుపెట్టింది. అప్పటి నుంచి వరుసగా ఆరుసార్లు సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ, అనంతరం ఆయన కుమారుడు అసదుద్దీన్ ఒవైసీ 2004 నుంచి ఇప్పటి వరకు ఐదుసార్లు లోకసభ సభ్యుడిగా వరుసగా ఎన్నికయ్యారు. ఈ సారి అసదుద్దీన్ ఒవైసీ భారీ మెజారిటీతో లోకసభకు ఎన్నికయ్యారు. కాగా, 2019లో మహారాష్ట్రలో జరిగిన రాజకీయ పరిణామాల్లో ఔరంగాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి మజ్లిస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఇంతియాజ్ జలీల్ విజయం సాధించి లోకసభలో అడుగుపెట్టారు. దీంతో గత లోకసభలో మజ్లిస్‌కు ఇద్దరు సభ్యుల బలం ఉండేది. ఈ సారి ఔరంగాబాద్ నుంచి పోటీ చేసిన ఇంతియాజ్ జలీల్ శివసేన అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. అలాగే, బీహార్‌లోని కిషన్‌గంజ్ సీటును కైవసం చేసుకునేందుకు మజ్లిస్ తీవ్రంగా ప్రయత్నించింది. పార్టీ ఆ రాష్ట్రశాఖ అధ్యక్షుడు అక్తరుల్ ఇమాన్‌ను అభ్యర్థిగా ఖరారు చేసింది. పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ సైతం రెండు దఫాలుగా బీహార్‌లో పర్యటించి కిషన్‌గంజ్‌లో అక్తరుల్ ఇమాన్‌ను గెలిపించేందుకు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ విజయం సాధించలేకపోయారు. మూడోస్థానానికి సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో గతంలో లాగే మళ్లీ లోకసభలో మజ్లిస్ పార్టీ ప్రతినిధిగా అసదుద్దీన్ ఒవైసీ ఒక్కరే ప్రాతినిధ్యం వహించనున్నారు.

షెడ్యూల్ కులాల న్యాయ పట్టభద్రులకు ఉచిత శిక్షణ

● రేపటి నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని షెడ్యూల్ కులాలకు చెందిన న్యాయ పట్టభద్రులకు మూడేళ్లపాటు ఉచిత నైపుణ్య శిక్షణ అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పొందేవారికి నెలకు రూ.3 వేల స్టయిఫండ్, రూ.50 వేల డిజిటల్ బుక్స్, ఫర్నిచర్, కంప్యూటర్, డ్రెస్ ఇస్తామని తెలిపారు. బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకునేందుకు ఫీజు కూడా చెల్లిస్తామని పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ నెల 7 నుంచి జూలై 6వ తేదీలోపు tsepass.cgg.gov.in వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

● మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్



మొక్క నాటుతున్న అంజన్‌కుమార్ యాదవ్ తదితరులు

అఫ్జల్‌గంజ్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అంజన్ కుమార్ యాదవ్ పాల్గొని మొక్కలను నాటి నీరు పోశారు. అనంతరం అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి రాబోయే తరానికి మెరుగైన కాలుష్యం లేని వాతావరణాన్ని అందించాలని అన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు. మన వంతు బాధ్యతగా కాలుష్యాన్ని, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టి... మొక్కలను పెంచడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. అప్పుడే ముందు తరాలకు మంచి వాతావరణాన్ని అందించిన వాళ్లవుతామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎం.అనిల్ కుమార్ యాదవ్, ప్రిన్సిపాల్ షాజాన్ ఆంటోనీ, ఎస్.ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలి

● టీపీసీసీ కార్యదర్శి మనీలాల్ షా

గోషామహల్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని టీపీసీసీ కార్యదర్శి మనీలాల్ షా అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మనీలాల్ షా, రాజ్‌కుమార్, అబిద్, తాజ్, హర్షిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

రాజేంద్రనగర్, జూన్5(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని డాక్టర్ గణేశన్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(ఐసీఎం)లో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ గణేశన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది చాలా ప్రాముఖ్యత కలిగిన అంశం అని, దాన్ని గురించి అవగాహన పెంచుకుని అందరు భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంక్(టెస్కాబ్) శిక్షణ కార్యాలయం డైరెక్టర్ ఎం.శ్రీనివాస్‌రావు పాల్గొని ఐసీఎం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఐసీఎం సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ఎల్ఎన్‌టీ శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో క్రమశిక్షణ కలిగిన నీటి వినియోగం, భూమి వినియోగం, పచ్చదనం, పంటల వైవిద్యం, మురుగునీటిని శుద్ధి చేయడం వంటి అంశాలు అధిక ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని పేర్కొన్నారు.



ఐసీఎం అవరణలో మొక్కలు నాటుతున్న అధికారులు

జేఎన్‌టీయూ బీటెక్ ఫైనలియర్ ఫలితాలు విడుదల

హైదరాబాద్ సిటీ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఫైనలియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రాజెక్ట్ మౌఖిక పరీక్షలు గతనెల 28న పూర్తికాగా 10 రోజుల్లోపే ఫలితాలను ప్రకటించడం విశేషం. పరీక్షలకు మొత్తం 465 మంది హాజరు కాగా 453 మంది (97.42%) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహారెడ్డి చెప్పారు. కోర్సుల వారీగా సీఎస్ఈలో 99%, సివిల్‌లో 95%, ఈసీఈలో 92%, మెటలర్జీలో 97% మంది విద్యార్థులు పాసవగా, మెకానికల్, ఈఈఈ, కెమికల్ కోర్సుల్లో 100% మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన వెల్లడించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ సోమవారం నుంచి ధ్రువపత్రాలను అందజేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రభావం చూపని స్వతంత్రులు

● హైదరాబాద్‌లో నోటా కంటే తక్కువ ఓట్లు

హైదరాబాద్ సిటీ, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఎన్నికల నేపథ్యంలో స్వతంత్రులుగా పోటీ చేసిన అభ్యర్థులు ఏమాత్రం ప్రభావం చూపలేదు. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులతో పోల్చితే వారు కనీసం ఒకశాతం ఓట్లు సాధించలేకపోయారు. హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో నోటా కంటే కూడా వారికి తక్కువగా ఓట్లు రావడం చర్చనీయాంశమైంది.

సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని ఈసారి గ్రేటర్‌లోని నాలుగు పార్లమెంట్ స్థానాల్లో మొత్తం 66మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ చేశారు. నామినేషన్లు దాఖలుచేసేందుకు ఉత్సాహం చూపించిన అభ్యర్థులు.. ప్రచారం చేయడంలోనూ, ఓట్లను రాబట్టుకోవడంలోనూ విఫలమయ్యారు. దీంతో కొంతమంది కనీసం 200ఓట్లు కూడా దక్కించుకోలేకపోయారు.

నోటాతో పోటీ పడ్డ స్వతంత్రులు..

హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి మొత్తం 30 మంది పోటీచేశారు. ఇక్కడ మొత్తం 10,74,827 ఓట్లు పోలయ్యాయి. అయితే, ఈ స్థానం నుంచి పోటీచేసిన ఏడుగురు ఇండిపెండెంట్లకు కలిపి 1,078 ఓట్లు మాత్రమే వచ్చాయి. కాగా, ఇదే స్థానంలో నోటాకు 2,906 ఓట్లు రావడం గమనార్హం.



సికింద్రాబాద్‌లో 27 మంది స్వతంత్రులు పోటీచేస్తే.. 7,720 ఓట్లు వచ్చాయి. ఇక్కడ నోటాకు 5,166 పడ్డాయి. అలాగే మల్కాజిగిరిలో పోటీచేసిన 11 మందికి 19,241 ఓట్లు రాగా.. నోటాకు 13,206 పడ్డాయి. చేవెళ్లలో 21 మంది పోటీచేస్తే అందరికి కలిపి 15,011 ఓట్లు వచ్చాయి. ఇక్కడ నోటాకు 6,418 ఓట్లు పడ్డాయి. ఆయా చోట్ల పోటీచేసిన అభ్యర్థులందరూ కలిసి నోటాతోనే పోటీపడడం చర్చనీయాంశంగా మారింది.

'హైదరాబాద్'లో చతికిలపడ్డ బీజేపీ

(5వ పేజీ తరువాయి)

ఎన్నికల్లో 2,47,772 (26.13) ఓట్లు, 1998లో 4,14,173 (38.07) ఓట్లు, 1999లో 3,87,344 ఓట్లు వచ్చాయి. 2004 ఎన్నికల నాటి నుంచి బీజేపీకి ఓట్లు తగ్గుతూ వచ్చాయి. ఆ ఎన్నికల్లో పోటీచేసిన సుభాష్‌చందర్‌జీకి 2, 78, 000 ఓట్లు వచ్చాయి. 2009లో పార్టీ ఘోర పరాజయం పొందింది. బీజేపీ అభ్యర్థి సతీష్ అగర్వాల్‌కు 75వేలు మాత్రమే వచ్చాయి. 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ భగవంతరావు పోటీ చేసి 3,11,414 ఓట్లు సాధించారు. పాతబస్తీలో పార్టీకి పట్టు ఉందని నిరూపించారు. మళ్లీ 2019లో పోటీచేసిన భగవంతరావుకు 2,35,285 ఓట్లు వచ్చాయి.



అమీర్‌పేటలోని శ్రీనివాసనగర్‌లో చెరువును తలపిస్తున్న రోడ్డు

ముంచేసిన వరద

(5వ పేజీ తరువాయి)

బృందాలు రంగంలోకి వరద నీటి తొలగించారు. బేగంబజార్‌లో అత్యధికంగా 8.5 సెంటీమీటర్ల వర్షం కురిసింది.



అమీర్‌పేటలోని మైత్రివనం వద్ద వర్షపునీటిలో ఆగిపోయిన ఆటో

జలమయమైన లోతట్టు ప్రాంతాలు

భారీ వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణానగర్, ఫిలింనగర్, బండ్లగూడ, కూకట్‌పల్లి, అల్లాపూర్, వివేకానందనగర్, గౌలివాడ, బార్కస్, చాంద్రాయణగుట్ట, ఇందిరానగర్, ఆసిఫ్‌నగర్, ఖైరతాబాద్, బోరబండ, విజయ్‌నగర్‌కాలనీ, బాలాజీనగర్, కార్వాన్, రహ్మత్‌నగర్, బండ్లగూడ, మేకలమండి ప్రాంతాల్లో రహదారులపై మోకాళ్లలోతు వరదనీరు నిలిచింది. ఉప్పుగూడ, హైకోర్టు, కంచన్‌బాగ్ ప్రాంతాల్లో భారీవృక్షాలు నేలకొరిగాయి. కేపీహెచ్‌బీ మూడో ఫేజ్ రమ్యగ్రౌండ్ ఆనుకొని ఉన్న బాల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రహరీ కూలింది. వర్షంతో గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మోతీనగర్, బాచుపల్లి, శేరిలింగంపల్లి, బేగంబజార్ ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరాలో అంతరాయాలు నెలకొన్నాయి. టోల్ ఫ్రీ నంబర్‌తో పాటు ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్లకు వందల సంఖ్యలో ఫిర్యాదులందాయి.

వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి: రోనాల్డ్‌రోస్

రోడ్లపై వరద నీరు సమస్య లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సోమాజిగూడ, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ఇంజనీర్ ఇన్ చీఫ్ జియావుద్దీన్‌తో కలిసి పర్యటించారు. మెర్క్యూరీ తాజ్ కృష్ణ హోటల్. ఆర్టీఏ కార్యాలయం, లేక్ వ్యూ గెస్ట్ హౌస్ ప్రాంతాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో సంపులు నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు సూచించారు.

పలు ప్రాంతాల్లో కురిసిన వర్షం (రాత్రి 9 గంటల వరకు)

ప్రాంతం	వర్షపాతం
బేగంబజార్	8.5 (సెం.మీ)
కందికల్‌గేట్	8.1
సర్దార్‌మహల్	8.0
వివేకానందనగర్	7.6
యూసుఫ్‌గూడ	7.4
గౌలివాడ	7.3
చాంద్రాయణగుట్ట	7.1
బండ్లగూడ	6.9
ఆసిఫ్‌నగర్	6.1



హైటెక్స్ రైల్వే బ్రిడ్జి వద్ద ద్విచక్రవాహనదారులు, పాదచారుల అవస్థలు

బలాలు తారుమారు..!

(5వ పేజీ తరువాయి)

పొందారు. 2019 ఎన్నికలతో పోల్చితే మల్కాజిగిరిలో ఓట్లు తగ్గగా.. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీకి 2.70 లక్షల ఓట్లు రాగా.. ఇప్పుడు 4.23 లక్షలకు పెరిగాయి. శాసనసభ ఎన్నికలతో పోలిస్తే మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో 3 వేల ఓట్లు తగ్గాయి.

బీజేపీ జోరు.

సిటింగ్ స్థానం సికింద్రాబాద్‌ను కాపాడుకున్న బీజేపీ దేశంలోనే అత్యధిక ఓటర్లున్న మల్కాజిగిరి నియోజకవర్గంలో మొదటిసారి విజయం సాధించింది. ఇక్కడి నుంచి పోటీ చేసిన ఈటల రాజేందర్ 3.91 లక్షల భారీ మెజార్టీతో గెలుపొందారు. సికింద్రాబాద్ నుంచి కిషన్‌రెడ్డి సుమారు 50 వేల ఆధిక్యంతో విజయం సాధించారు. రెండు పార్లమెంట్ స్థానాల పరిధిలో పార్టీకి ఓట్లు 50 శాతానికి చేరువయ్యాయి. మల్కాజిగిరిలో 51.25 శాతం ఓట్లు రాగా, సికింద్రాబాద్‌లో 45.15 శాతానికి పెరిగింది. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి 2.16 లక్షల ఓట్లు రాగా.. ప్రస్తుతం 4.73 లక్షలు దాటాయి. మల్కాజిగిరిలో 3.86 లక్షల నుంచి 9.91 లక్షలకు పెరగడం గమనార్హం.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్‌ఎస్ పతనం

(5వ పేజీ తరువాయి)

దక్కలేదు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈ రెండు పార్లమెంట్ పరిధిలో బీఆర్‌ఎస్ 11.66లక్షల ఓట్లు కోల్పోవడం గమనార్హం. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి బీఆర్‌ఎస్ కంటే కేవలం 4.8లక్షల ఓట్లు అధికంగా వచ్చాయి. ఈ 4.8లక్షల ఓట్లే రాష్ట్రంలో అధికారం తారుమారు కావడానికి కారణమయ్యాయి. అలాంటిది ఉమ్మడి జిల్లాలోనే ఇపుడు బీఆర్‌ఎస్ ఆరు నెలల కాలంలో దీనికి రెట్టింపు కంటే అధికంగా ఓట్లు కోల్పోవడం చూస్తే భవిష్యత్తులో బీఆర్‌ఎస్ కోలుకునే అవకాశాలు అంతంతమాత్రమేనని చెప్పాలి. అధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ బీఆర్‌ఎస్ పార్టీ ఈ రెండు పార్లమెంట్ స్థానాల్లో మూడోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో బీఆర్‌ఎస్‌కు 40.85శాతం ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీకి 35.2 శాతం ఓట్లు, బీజేపీకి 19.37 శాతం ఓట్లు వచ్చాయి. తాజాగా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు 10.80 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. కాంగ్రెస్‌కు 38.44 శాతం ఓట్లు రాగా బీజేపీకి అనూహ్యంగా 48.77 శాతం ఓట్లు వచ్చాయి. బీఆర్‌ఎస్ ఈ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే దాదాపు 30 శాతం ఓట్లు కోల్పోయింది. తాజాగా మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఎక్కువ కాలం ఆ పార్టీలో కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు.

తిరుగులేని శక్తిగా మజ్లిస్

(5వ పేజీ తరువాయి)

నియోజకవర్గాల్లో పార్టీ బలం కోల్పోయిన ప్రాంతాలను గుర్తించి కాంగ్రెస్ అండతో మైనారిటీ వర్గాలను మచ్చిక చేసుకోగలిగారు. ఈ క్రమంలో మరో పదేళ్ల వరకు హైదరాబాద్‌లో తిరుగులేని రాజకీయ శక్తిగా నిలబడేందుకు మజ్లిస్ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను సమన్వయం చేసుకుని పాతబస్తీలో బీజేపీ ఎదగకుండా వ్యూహాలకు పదునుపెడుతున్నట్లు తెలుస్తోంది.

మోదీ ఎజెండాను తిరస్కరించిన ఫలితాలు : అసదుద్దీన్

లోక్‌సభ ఫలితాలు ప్రధాని మోదీ ఎజెండాను తిరస్కరించినట్లు స్పష్టం చేస్తున్నాయని మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. దేశ ప్రజలు బలమైన ప్రతిపక్షాన్ని ఎంచుకున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎంపీగా గెలిపించిన హైదరాబాద్ పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



సింధు ఇంటి దారి

జకార్తా: ఇండోనేసియా ఓపెన్‌లో ఏస్ షట్లర్ పీవీ సింధుకు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో సింధు 15-21, 21-16, 14-21తో వెన్ చి (చైనీస్ తైపీ) చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. మరో మ్యాచ్‌లో రచనోక్ ఇంటనాన్ 18-21, 6-21 స్కోరుతో ఆకర్షి కశ్యప్‌ను ఓడించింది. మహిళల డబుల్స్ మొదటి రౌండ్‌లో అశ్వినీ పొన్నప్ప-తనీషా క్రాస్టో 21-15, 21-15తో కెనడాకు చెందిన జేకీ డెంట్-క్రిస్టల్ లూపై గెలిచి ముందంజ వేసింది. కాగా, రితుపర్ణ పాండా-శ్వేతపర్ణ పాండా జోడీ 12-21, 9-21తో కొరియాకు చెందిన కిమ్ సో యియాంగ్-కాంగ్ హి చేతిలో పరాజయం పాలైంది.

నా చివరి మ్యాచ్‌గా కాదు..

వరల్డ్ కప్ క్వాలిఫయర్‌గా ప్రాధాన్యమివ్వాలి

కువైట్‌తో పోరుపై సునీల్ ఛెత్రి



కోల్‌కతా : కెరీర్‌లో తనకు చివరి మ్యాచ్ కావడం వల్ల..కువైట్‌తో భారత్ గురువారం ఆడే మ్యాచ్‌కు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని భారత జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి అన్నాడు. ఇది కీలకమైన..వరల్డ్ కప్ క్వాలిఫికేషన్ పోరని, ఆ కోణంలోనే ఆ మ్యాచ్‌కు ప్రాధాన్యమని స్పష్టంజేశాడు. ఈ మ్యాచ్‌లో కనుక విజయం సాధిస్తే క్వాలిఫికేషన్ పోరులో మూడో రౌండ్‌కు భారత జట్టు అర్హత సాధిస్తుంది. ఇక కువైట్‌తో ఈ మ్యాచ్ తన ఫుట్‌బాల్ కెరీర్‌లో ఆఖరిదని గత నెలలో ఛెత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో 19 ఏళ్ల అతడి సుదీర్ఘ కెరీర్‌కు గురువారంతో తెరపడనుంది.

వరల్డ్ కప్ మ్యాచ్ సమయాలు

భారత ఫ్యాన్స్‌కు అనుకూలంగా..

బార్బడోస్ : భారత్‌లో క్రికెట్ అభిమానులను దృష్టిలో పెట్టుకొని ఈసారి టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌ల సమయాలను నిర్ణయించినట్టు వెస్టిండీస్ క్రికెట్ బోర్డు (డబ్ల్యూఐసీబీ) సీఈవో జానీ గ్రేవ్ వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ)కి సింహభాగం ఆదాయం భారత మార్కెట్‌నుంచే సమకూరుతుందని గుర్తు చేశాడు. అందు వల్ల భారత అభిమానుల వీక్షణకు అనుగుణంగా మ్యాచ్ సమయాలను నిర్ణయించడంలో తప్పులేదన్నాడు.

పారాలింపిక్స్‌కు మన షట్లర్లు 13 మంది క్వాలిఫై

న్యూఢిల్లీ : డిఫెండింగ్ చాంపియన్ కృష్ణ నాగర్ సహా మొత్తం 13 మంది భారత షట్లర్లు పారిస్ పారాలింపిక్స్‌కు అర్హత సాధించారు. తొమ్మిది విభాగాల్లో వీరు తలపడతారని ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య బుధవారం తెలిపింది. వచ్చే ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు ఎనిమిది వరకూ జరిగే పారాలింపిక్స్‌లో 16 విభాగాల్లో (12 సింగిల్స్, నాలుగు డబుల్స్) పోటీలు నిర్వహిస్తారు. ఈసారి పారాలింపిక్స్‌లో కొత్త మూడు విభాగాలను ప్రవేశపెట్టారు. 2020 టోక్యో పారాలింపిక్స్ బ్యాడ్మింటన్‌లో భారత్ రెండు స్వర్ణాలు, ఒక్కో రజత, కాంస్య పతకం సాధించింది.

బోణీ అదిరింది..!

● రోహిత్ అర్ధ శతకం ● చెలరేగిన పేసర్లు
● 8 వికెట్లతో టీమిండియా ఘన విజయం
● ఐర్లాండ్ చిత్తు



న్యూయార్క్: టీ20 వరల్డ్‌కప్‌ను భారత జట్టు భారీ విజయంతో ఆరంభించింది. రోహిత్ శర్మ (37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52 రిటైర్డ్ హర్ట్) అర్ధ శతకంతోపాటు పేసర్లు అదరగొట్టడంతో.. గ్రూప్-ఎలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌ను చిత్తు చేసింది. తొలుత ఐర్లాండ్ 16 ఓవర్లలో 96 పరుగులకు కుప్పకూలింది. గారెత్ డిలానె (26) టాప్ స్కోరర్. హార్దిక్ పాండ్యా 3 వికెట్లు పడగొట్టగా.. బుమ్రా, అర్ష్‌దీప్ చెరో 2 వికెట్లు దక్కించుకొన్నారు. అనంతరం ఛేదనలో భారత్ 12.2 ఓవర్లలో 97/2 స్కోరు చేసి గెలిచింది. రిషభ్ పంత్ (26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36 నాటౌట్) రాణించాడు. అడైర్, వైట్ చెరో వికెట్ పడగొట్టారు. పొదుపుగా బౌలింగ్ చేసిన బుమ్రా (2/6)కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

సునాయాసంగా కొట్టేశారు..: స్వల్ప లక్ష్య ఛేదనలో ఓపెనర్ కోహ్లీ (1) విఫలమైనా.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో ముందుండి నడిపించాడు. పంత్‌తో కలసి రెండో వికెట్‌కు 54 పరుగులు జోడించడంతో టీమిండియా అలవోకగా నెగ్గింది. రెండో ఓవర్‌లో లిటిల్ బౌలింగ్‌లో 4,6 బాదిన రోహిత్ మొత్తం 15 రన్స్ రాబట్టాడు. అయితే, ఆ తర్వాతి ఓవర్‌లో అడైర్ బౌలింగ్‌లో కోహ్లీ భారీ షాట్ ఆడే క్రమంలో క్యాచవుటయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 22 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. పంత్.. వీలుచిక్కినప్పుడల్లా షాట్లు ఆడుతూ స్కోరు బోర్డును నడిపించాడు. దీంతో పవర్‌ప్లేలో భారత్ 39/1తో నిలిచింది. పదో ఓవర్‌లో ఫిఫ్టీ పూర్తి చేసుకొన్న రోహిత్ 76/1 స్కోరు వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. విజయానికి 6 పరుగులు కావాల్సి ఉండగా సూర్యకుమార్ (2)ను వైట్ అవుట్ చేశాడు. అయితే, సిక్స్ బాదిన పంత్.. మరో 46 బంతులు మిగిలుండగానే మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు.



పెవిలియన్‌కు క్యూ..: బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్‌పై టీమిండియా పేసర్లు చెలరేగడంతో.. ఐర్లాండ్ బ్యాటింగ్ పేకమేడను తలపించింది. 50/8తో ఇన్నింగ్స్ ఎంతోసేపు సాగదనుకొన్న సమయంలో.. డిలానె ఆదుకోవడంతో కనీసం వంద పరుగుల మార్క్‌కైనా చేరువైంది. జోష్ లిటిల్ (14)తో కలసి తొమ్మిదో వికెట్‌కు 27 పరుగులు జోడించిన డిలానె.. బెన్ వైట్ (2 నాటౌట్)తో కలసి పదో వికెట్‌కు 19 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ధాటిగా ఆడే ప్రయత్నం చేసిన లిటిల్‌ను బుమ్రా బౌల్డ్ చేశాడు. అయితే, అర్ష్‌దీప్ వేసిన 16వ ఓవర్‌లో 4,6,4తో గేర్ మార్చిన డిలానె.. ఫ్రీహిట్ బాల్‌కు రనౌట్ కావడంతో ఐర్లాండ్ ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్‌ను అర్ష్‌దీప్ ఆరంభంలోనే దెబ్బకొట్టాడు. మూడో ఓవర్‌లోనే ఓపెనర్లు పాల్ స్టిర్లింగ్ (2), ఆండ్రూ బాల్‌బిర్నీ (5)లను అవుట్ చేశాడు. మధ్య ఓవర్లలో హార్దిక్ పాండ్యా కూడా విజృంభించడంతో ఐరిష్ టీమ్ కోలుకోలేక పోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన టకర్ (10)ను పాండ్యా పెవిలియన్ చేర్చగా.. టెక్టర్ (4)ను బుమ్రా క్యాచవుట్ చేశాడు. తర్వాత హార్దిక్ బౌలింగ్‌లో క్యాంఫర్ (12) అవుటయ్యాడు. ఆ వెంటనే జార్జ్ డాక్రెల్ (3)ను సిరాజ్ పెవిలియన్ చేర్చడంతో 10 ఓవర్లు ముగిసే సరికి ఐర్లాండ్ 49/6తో నిలిచింది. అడైర్ (3)ను పాండ్యా అవుట్ చేయగా.. మెకార్తీ (0)ని అక్షర్ అద్భుతమైన రిటర్న్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు.

రోహిత్‌కు గాయం?

మ్యాచ్ మధ్యలో రోహిత్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. లిటిల్ వేసిన 9వ ఓవర్ రెండో బంతి శర్మ కుడి చేతిని తాకింది. కానీ, ఆ తర్వాతి ఓవర్ ముగిశాక ఫిజియోతో కలసి మైదానం వీడాడు. దీంతో ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్ ఉండడంతో.. రోహిత్‌కు ఏదైనా గాయమైందనే ఆందోళన ఫ్యాన్స్‌లో వ్యక్తమవుతోంది. పంత్ మోచేతికి కూడా బంతి బలంగా తగిలింది.

1 అత్యధిక విజయాలు సాధించిన టీ20 కెప్టెన్‌గా ధోనీ (43 మ్యాచ్‌లు)తో సమంగా రోహిత్.

4 మిగిలి ఉన్న బంతుల పరంగా (46) టీమిండియాకు ఇది నాలుగో అతిపెద్ద విజయం. స్కాట్లాండ్ (81 బంతులు), బంగ్లా (64), యూఏఈ (59)పై భారత్ భారీ గెలుపులను నమోదు చేసింది.

8 టీ20ల్లో ఐర్లాండ్‌పై టీమిండియాకు ఇది వరుసగా 8వ విజయం

నేటి మ్యాచ్‌లు

పపువా న్యూగినీ × ఉగాండా (ఉ.5 గం.)
ఆస్ట్రేలియా × ఒమన్ (ఉ.6 గం.)
పాకిస్థాన్ × అమెరికా (రాత్రి 9 గం.)

స్కోరుబోర్డు

ఐర్లాండ్: బాల్‌బిర్నీ (బి) అర్ష్‌దీప్ 5, స్టిర్లింగ్ (సి) పంత్ (బి) అర్ష్‌దీప్ 2, టకర్ (బి) హార్దిక్ 10, టెక్టర్ (సి) విరాట్ (బి) బుమ్రా 4, కర్టిస్ (సి) పంత్ (బి) హార్దిక్ 12, డాక్రెల్ (సి) బుమ్రా (బి) సిరాజ్ 3, డిలానె (రనౌట్-సిరాజ్/పంత్) 26, అడైర్ (సి) దూబే (బి) హార్దిక్ 3, మెకార్తి (సి అండ్ బి) అక్షర్ 0, లిటిల్ (బి) బుమ్రా 14, బెన్ వైట్ (నాటౌట్) 2, ఎక్స్‌ట్రాలు: **15, మొత్తం: 16 ఓవర్లలో 96 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-7, 2-9, 3-28, 4-36, 5-44, 6-46, 7-49, 8-50, 9-77, 10-96; **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4-0-35-2, సిరాజ్ 3-0-13-1, బుమ్రా 3-1-6-2, హార్దిక్ 4-1-27-3, అక్షర్ 1-0-3-1, జడేజా 1-0-7-0.

భారత్: రోహిత్ (రిటైర్డ్ హర్ట్) 52, విరాట్ (సి) వైట్ (బి) అడైర్ 1, పంత్ (నాటౌట్) 36, సూర్యకుమార్ (సి) డాక్రెల్ (బి) వైట్ 2, శివమ్ దూబే (నాటౌట్) 0, **ఎక్స్‌ట్రాలు: 6, మొత్తం: 12.2 ఓవర్లలో 97/2; వికెట్ల పతనం:** 1-22, 1-76, 2-91; **బౌలింగ్:** అడైర్ 4-0-27-1, లిటిల్ 4-0-42-0, మెకార్తి 2.2-0-18-0, కాంఫర్ 1-0-4-0, వైట్ 1-0-6-1.



సబలెంకా, రిబకినాకు షాక్

పారిస్ : ఫ్రెంచ్ ఓపెన్‌లో మహిళల రెండో సీడ్ అర్యానా సబలెంకా, నాలుగో సీడ్ ఎలెనా రిబకినాలకు క్వార్టర్‌ఫైనల్లో షాక్ తగిలింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో అన్‌సీడెడ్ మిరా ఆంద్రీవా (రష్యా) 6-7 (5), 6-4 6-4తో సబలెంకా (బెలారస్)ని చిత్తు చేసింది. మరో క్వార్టర్‌ఫైనల్లో 12వ సీడ్ జాస్మిన్ పొలిని (ఇటలీ) 6-2, 4-6, 6-4తో రిబకినా (కజకిస్థాన్)ను ఓడించింది. గురువారం జరిగే సెమీస్‌లో పొలిని-ఆంద్రీవా అమీతుమీ తేల్చుకుంటారు. పురుషుల సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్లో మూడో సీడ్ అల్కారజ్ 6-3, 7-6 (3), 6-3తో తొమ్మిదో సీడ్ సిట్సిపా‌స్‌ను చిత్తు చేశాడు. సెమీస్‌లో రెండో సీడ్ జానిక్ సిన్నర్‌తో అల్కారజ్ తలపడనున్నాడు.

సెమీస్‌లో బోపన్న: భారత ఆటగాడు రోహన్ బోపన్న సెమీస్ చేరాడు. క్వార్టర్‌ఫైనల్లో రెండో సీడ్ బోపన్న/మాథ్యూ ఎడ్బెన్ ద్వయం 7-6 (3), 5-7, 6-1తో బెల్జియం జంట శాండెర్/జొరాన్‌పై విజయం సాధించింది.

కార్ల్‌సన్ చేతిలో ప్రజ్ఞానంద ఓటమి

స్టావాంజర్: నార్వే చెస్ టోర్నమెంట్‌లో మాగ్నస్ కార్ల్‌సన్ చేతిలో ప్రజ్ఞానంద ఓటమి పాలయ్యాడు. ఎనిమిదో రౌండ్ ప్రారంభంలో ప్రజ్ఞానంద దూకుడుగా ఆడుతూ కార్ల్‌సన్‌కు గట్టి పోటీ ఇచ్చినా ఆ తర్వాత అతడి ఉచ్చులో పడి 67వ ఎత్తులో ఓడాడు. ఈ రౌండ్ అనంతరం కార్ల్‌సన్ 14.5 పాయింట్లతో టాప్‌లో ఉండగా, అమెరికా జీఎం హికారు నకమురా 13.5 పాయింట్లతో ద్వితీయ స్థానం, ప్రజ్ఞానంద 12 పాయింట్లతో తృతీయ స్థానంలో నిలిచారు. ఇక, మహిళల విభాగంలో తమిళ జీఎం ఆర్.వైశాలి మరోసారి ఉక్రెయిన్ జీఎం అన్నా ముజిచుక్‌కు షాకిచ్చింది. హంపి చైనా జీఎం టింగ్జి లీ చేతిలో ఓడి, నిరాశపర్చింది. వెన్‌జున్ జు (చైనా) 14.5 పాయింట్లతో టాప్‌లో ఉండగా ముజిచుక్ 13 పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

రెండు నెలల్లో రూ.2150 కోట్లు సమీకరణ

» స్పైస్‌జెట్ చీఫ్ అజయ్ సింగ్



న్యూఢిల్లీ: దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ రాబోయే రెండు నెలల కాలంలో 25 కోట్ల డాలర్ల మేరకు (రూ.2150 కోట్లు) నిధులు సమీకరించనున్నట్టు కంపెనీ చీఫ్ అజయ్ సింగ్ తెలిపారు. ఇటీవల కాలంలో తాము అనేక ప్రతికూలతలు ఎదుర్కొంటున్నామంటూ దాని ప్రభావంతో సంస్థను మూసివేసే కన్నా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన చెప్పారు. పౌర విమానయాన కన్సల్టెన్సీ సంస్థ కాపా సదస్సులో ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు త్రైమాసికాల్లో కంపెనీ పద్దులను ప్రక్షాళన చేయనున్నట్టు తెలిపారు. ఇటీవలే స్పైస్‌జెట్ 15 కోట్ల డాలర్లు సమీకరించింది.

నిధుల సమీకరణ అవకాశాలు పరిశీలిస్తున్న ఇండిగో

వైడ్‌బాడీ విమానాల కొనుగోలుకు అయ్యే వ్యయం కోసం వివిధ మార్గాల్లో నిధుల సమీకరణ అవకాశాలను పరిశీలిస్తున్నామని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. తమ వద్ద పుష్కలంగా నిధులుండడం ఒక సానుకూలత అని ఆయన అన్నారు. మొత్తం 30 ఎ 350-900 విమానాలకు ఆర్డర్ ఇస్తున్నామని, మరో 70 విమానాల కొనుగోలు విషయం కూడా పరిశీలిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఇండిగో వద్ద 360 విమానాలున్నాయి.

విమానయానంలో 8 శాతం వృద్ధి అంచనా

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయానం 6 నుంచి 8 శాతం వృద్ధిని సాధిస్తుందని పౌర విమానయాన సలహా సంస్థ కాపా అంచనా వేస్తోంది. ప్రయాణికులపరంగా చూస్తే 16.1 కోట్ల నుంచి 16.4 కోట్ల మంది ప్రయాణించే ఆస్కారం ఉంది. అలాగే అంతర్జాతీయ విమానయానం కూడా 9-11 శాతం వృద్ధితో 7.5 కోట్ల నుంచి 7.8 కోట్ల ప్రయాణికులకు పెరగవచ్చునని పేర్కొంది. అలాగే లాభాల్లో ఉన్న ఇండిగో వినహా ఇతర విమానయాన సంస్థల కన్సాలిడేటెడ్ నష్టాలు 40 నుంచి 60 కోట్ల డాలర్ల మధ్య ఉండవచ్చునని పేర్కొంది.

రేపే ఆర్‌బీఐ ద్వైమాసిక సమీక్ష

ముంబై: ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశాల్లో ప్రస్తుత ఆర్థిక స్థితిని, ద్రవ్యోల్బణం, ఇతర అంశాలను చర్చిస్తారు. శక్తికాంత దాస్ శుక్రవారం ఎంపీసీ నిర్ణయాలను వెల్లడిస్తారు. ఈ సమావేశాల్లో కూడా ఆర్‌బీఐ కీలక రెపోరేటు తగ్గింపు జోలికి పోకపోవచ్చని ఆర్థిక నిపుణుల అంచనా. గత ఏడాది ఫిబ్రవరి నుంచి ఆర్‌బీఐ రెపో రేటును 6.5 శాతం వద్దే కొనసాగిస్తోంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఇంకా ఐదు శాతానికి చేరువలో ఉంది. వడ్డీరేట్లు అధికంగా ఉన్నా జీడీపీ వృద్ధి జోరు మీద ఉంది. దీంతో ఆర్‌బీఐ ఈ సారి కూడా రెపోరేటు తగ్గింపు జోలికి పోకపోవచ్చని భావిస్తున్నారు.

సంస్కరణలు ఇక కత్తి మీద సామే

» పరపతి రేటింగ్ సంస్థల అంచనా

న్యూఢిల్లీ: లోక్‌సభలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇక ఆర్థిక, ద్రవ్య సంస్కరణలు ప్రభుత్వానికి కత్తి మీద సాములా మారనున్నాయి. కీలకమైన భూ సంస్కరణలు, కార్మిక చట్టాల సంస్కరణలకూ సవాళ్లు తప్పక పోవచ్చని అంతర్జాతీయ పరపతి రేటింగ్ సంస్థలు ఫిచ్, మూడీస్ అంచనా. దీంతో ద్రవ్యలోటు కట్టడి లక్ష్యం కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని ఈ సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో ప్రభుత్వ మనుగడ కోసం ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏ... టీడీపీ, జేడీయూ వంటి మిత్ర పక్షాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఇది బీజేపీ సంస్కరణల ఏజెండాకు దెబ్బని ఫిచ్ రేటింగ్స్ తెలిపింది.

మార్కెట్‌కు 'చంద్ర' కళ

ఎన్‌డీఏకు బాబు భరోసాతో పోటెత్తిన కొనుగోళ్లు.. సెన్సెక్స్ 2,303 పాయింట్లు అప్

» 736 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
» హెరిటేజ్ ఫుడ్స్ 20 శాతం వృద్ధి
» రూ.13.22 లక్షల కోట్ల సంపద వృద్ధి



ముంబై: ఎన్‌డీఏలోనే కొనసాగడంతోపాటు కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించడం స్టాక్ మార్కెట్ వర్గాల్లో మళ్లీ ఉత్సాహాన్ని నింపింది. దాంతో ఇన్వెస్టర్లు ఆందోళన వీడి హుషారుగా కొనుగోళ్లు జరపడంతో సూచీలు ఉవ్వెత్తున ఎగిశాయి. మూడు శాతానికి పైగా లాభపడి మంగళవారం నాటి నష్టాలను సగానికి పైగా పూడ్చుకోగలిగాయి. బుధవారం ట్రేడింగ్ ముగిసే సరికి సెన్సెక్స్ 2,303.19 పాయింట్ల లాభంతో 74,382.24 వద్ద ముగిసింది. నిఫ్టీ 735.85 పాయింట్ల లాభంతో 22,620.35 వద్ద స్థిరపడింది. బ్యాంకింగ్, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ సహా పలు రంగాల షేర్లలో వేల్యూ బైయింగ్ జరగడం ఇందుకు దోహదపడింది. కొనుగోళ్ల జోరుతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ ఒక్కరోజులోనే రూ.13.22 లక్షల కోట్లు పెరిగి రూ.408.06 లక్షల కోట్లకు (4.89 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. మరిన్ని ముఖ్యాంశాలు..

• సెన్సెక్స్‌లోని 30 లిస్టెడ్ కంపెనీలూ లాభపడ్డాయి. బీఎస్ఈలోని మిడ్‌క్యాప్ సూచీ 4.41 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 2.93 శాతం వృద్ధి చెందాయి. అన్ని రంగాల సూచీలూ పాజిటివ్‌గా ముగిశాయి.

• స్టాక్ మార్కెట్లో ఒడుదుడులకు సంకేతమైన ఇండియా వీఐఎక్స్ సూచీ 29.39 శాతం తగ్గి 18.89 పాయింట్లకు జారుకుంది. మంగళవారం ఈ సూచీ 50 శాతం మేర పెరిగింది.

• అదానీ గ్రూప్ కంపెనీలు పదింటిలో 9 కంపెనీల షేర్లు భారీగా పుంజుకుని మంగళవారం నాటి భారీ నష్టాలను పూడ్చుకున్నాయి. అదానీ గ్రూప్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.15.57 లక్షల కోట్లుగా నమోదైంది.

హెరిటేజ్, అమరరాజా, కేసీపీ షేర్లు జూమ్

ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయంతో చంద్రబాబునాయుడు స్థాపించిన హెరిటేజ్ ఫుడ్స్ షేరు ఏకంగా 20 శాతం ఎగబాకి సరికొత్త ఏడాది గరిష్ఠ స్థాయి రూ.546.95 వద్దకు చేరుకుంది. వరుసగా గత మూడు సెషన్లలో ఈ షేరు దాదాపు 38 శాతం పెరిగింది. అలాగే, టీడీపీ మాజీ పార్లమెంట్ సభ్యుడు గల్లా జయదేవ్‌కు చెందిన అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ షేరు 12.27 శాతం వృద్ధితో రూ.1,216కు చేరుకుంది. ఏపీ రాజధానిగా అమరావతిని పునరుద్ధరిస్తామన్న చంద్రబాబు ప్రకటనతో ఈ ప్రాంతానికి దగ్గర్లో సిమెంట్ యూనిట్ కలిగిన కేసీపీ లిమిటెడ్ షేరు 19.55 శాతం ఎగబాకి రూ.201.80 వద్ద ముగిసింది.

ఎన్‌ఎస్ఈ ప్రపంచ రికార్డు

దేశంలో అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎన్‌ఎస్ఈ (నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్) బుధవారం 1,971 కోట్ల ఆర్డర్లు, 28.55 కోట్ల ట్రేడ్స్ ప్రాసెసింగ్ ద్వారా సరికొత్త ప్రపంచ రికార్డును సృష్టించింది. ఎన్‌ఎస్ఈ సీఈఓ ఆశిష్ చౌహాన్ ఈ విషయాన్ని ఎక్స్‌లో (గతంలో ట్విటర్) పోస్ట్ చేశారు.

కోటక్ జనరల్ ఇన్సూరెన్స్‌లో వాటా విక్రయానికి అనుమతి

తన పూర్తి అనుబంధ విభాగమైన కోటక్ మహీంద్రా జనరల్ ఇన్సూరెన్స్‌లో 70 శాతం వాటాను జ్యూరిచ్ ఇన్సూరెన్స్ కంపెనీకి విక్రయించేందుకు ఆర్‌బీఐ ఆమోదం తెలిపిందని కోటక్ బ్యాంక్ బుధవారం వెల్లడించింది. ఈ డీల్‌కు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) గతనెలలోనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కోటక్ మహీంద్రా జనరల్ ఇన్సూరెన్స్‌లో వాటా కొనుగోలు చేయబోతున్నట్లు గత నవంబరులో జ్యూరిచ్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. మూలధనం సమకూర్చడంతోపాటు షేర్ల కొనుగోలు ద్వారా తొలుత 51 శాతం వాటా దక్కించుకోనున్నట్లు.. ఆ తర్వాత మూడేళ్లలో మరో 19 శాతం వాటాను రూ.5,560 కోట్లకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపింది. ప్రస్తుత నియంత్రణ నియమావళి ప్రకారం.. విదేశీ సంస్థలు దేశీయ బీమా సంస్థలో 74 శాతం వరకు వాటా కొనుగోలు చేసేందుకు అనుమతి ఉంది.

ఇక్సిగో ఇష్యూ ధరల శ్రేణి రూ.88-93

ట్రావెల్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ ఇక్సిగో మాతృసంస్థ లే ట్రావెన్యూస్ టెక్నాలజీ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ఈనెల 10న ప్రారంభమై 12న ముగియనుంది. ఈ ఇష్యూ ద్వారా విక్రయించనున్న షేర్ల ధరల శ్రేణిని కంపెనీ రూ.88-93గా నిర్ణయించింది. గురుగ్రామ్‌కు చెందిన ఈ కంపెనీ ఐపీఓలో భాగంగా రూ.120 కోట్ల విలువైన తాజా ఈక్విటీ జారీతోపాటు ప్రస్తుత షేర్‌హోల్డర్లకు చెందిన రూ.620 కోట్ల విలువైన 6.66 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా ఈ కంపెనీ మొత్తం రూ.740 కోట్లు సమీకరించనుంది.

క్రోనాక్స్ ల్యాబ్ ఇష్యూకు 117 రెట్ల బిడ్లు

ప్రత్యేక రసాయనాల తయారీ సంస్థ క్రోనాక్స్ ల్యాబ్ సైన్సెస్ ఐపీఓ చివరి రోజు ముగిసేసరికి, ఇష్యూ సైజుకు 117.25 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించింది. ఎన్‌ఎస్ఈ డేటా ప్రకారం.. కంపెనీ ఆఫర్ చేసిన 66,99,000 షేర్లకు గాను 78,54,49,390 షేర్ల కొనుగోలుకు బిడ్లు దాఖలయ్యాయి.

1ప్రతికూల మార్కెట్ పరిస్థితుల కారణంగా తన అమెరికా అనుబంధ విభాగమైన నోవెలిస్ ఇంక్ ఐపీఓను వాయిదా వేసుకుందని ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థ హిండాల్కో బుధవారం ప్రకటించింది. సానుకూల సమయం కోసం వేచిచూడనున్నట్లు స్పష్టం చేసింది.

పెరగనున్న బేసిక్ సర్వీస్ డీమ్యాట్ ఖాతా పరిమితి

న్యూఢిల్లీ: బేసిక్ సర్వీస్ డీమ్యాట్ ఖాతా (బీఎస్‌డీఏ) పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని సెబీ భావిస్తోంది. ప్రస్తుతం ఈ పరిమితి రూ.2 లక్షలు మాత్రమే. దీనికి సంబంధించి ఒక చర్చా పత్రం విడుదల చేసింది. సంబంధిత వర్గాలు దీనిపై తమ అభిప్రాయాలు, సూచనలు ఈ నెల 26లోపు అందజేయాలని కోరింది. ఈ పరిమితి పెంపు ద్వారా సెక్యూరిటీల మార్కెట్‌లో రిటైల్ మదుపరులు మరింత చురుగ్గా పాల్గొనేందుకు వీలవుతుందని సెబీ భావిస్తోంది. కొద్ది మొత్తాల్లో పెట్టుబడులుండే చిన్న మదుపరులపై డీమ్యాట్ చార్జీలు తగ్గించేందుకు సెబీ 2012లో బీఎస్‌డీఏను ప్రవేశ పెట్టింది. ప్రస్తుతం బీఎస్‌డీఏ ఖాతాల్లో రూ.2 లక్షల వరకు రుణ పత్రాలు, రూ.2 లక్షల వరకు ఇతర సెక్యూరిటీలు ఉంచుకోవచ్చు. ఈ రెండింటి పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని సెబీ భావిస్తోంది.

బిజినెస్

భెల్‌కు అదానీ భారీ ఆర్డర్

న్యూఢిల్లీ: ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌లో నిర్మిస్తున్న థర్మల్ పవర్ ప్రాజెక్టుకు అవసరమైన పరికరాల కోసం అదానీ పవర్ లిమిటెడ్ నుంచి ప్రభుత్వ రంగంలోని భెల్‌కు భారీ ఆర్డర్ లభించింది. ఈ ఆర్డర్ విలువ రూ.3500 కోట్లు. ఈ మేరకు ఉభయ సంస్థల మధ్య కాంట్రాక్టుపై బుధవారం సంతకాలు జరిగాయని భెల్ ఎక్స్ఛేంజిలకు పంపిన ప్రకటనలో తెలిపింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఆ 2 x 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు కోసం బాయిలర్, టర్బైన్, జనరేటర్లు తాము అందించాల్సి ఉంటుందని తెలియచేసింది.

ద్వితీయ శ్రేణి నగరాల్లో పెరిగిన కొలువులు

న్యూఢిల్లీ: మెట్రోపాలిటన్ నగరాలతో పోల్చితే మే నెలలో ద్వితీయ శ్రేణి నగరాల్లో నియామకాల వృద్ధి అధికంగా ఉంది. ప్రధానంగా కోచి, కోయంబత్తూర్, జైపూర్ నియామకాల కేంద్రాలుగా మారాయి. మౌలిక వసతుల అభివృద్ధి, ప్రభుత్వాల ఉద్యోగ అనుకూల విధానాలు, విద్యావంతుల పెరుగుదల ఇందుకు కారణాలని క్వెస్ కంపెనీ ఫౌండిట్ (గతంలో మాన్‌స్టర్ ఏపీఏసీ అండ్ ఎంఈ) సీఈఓ శేఖర్ గరిశ తెలిపారు. ప్రధానంగా తయారీ (29 శాతం), ఐటీ సాఫ్ట్‌వేర్ సర్వీసులు (17 శాతం), రియల్ ఎస్టేట్ 98 శాతం), విద్య (8 శాతం) రంగాలు నియామకాలకు ఊతంగా నిలిచాయని ఫౌండిట్ ఆ నివేదికలో తెలిపింది. ఇక మెట్రో నగరాల్లో కోల్కతా, ఢిల్లీ ఎన్‌సీఆర్ నియామకాల్లో అగ్రగామిగా ఉన్నాయి.

మందగించిన సేవల రంగం వృద్ధి

న్యూఢిల్లీ: దేశంలో సేవల రంగం వృద్ధి మే నెలలో ఐదు నెలల కనిష్ఠ స్థాయికి దిగజారింది. ఏప్రిల్ నెలతో పోల్చితే హెచ్ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ ఇండెక్స్ 60.8 పాయింట్ల నుంచి 60.2 పాయింట్లకు దిగజారింది.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	72,650 ▼	66,600 ▼	96,200 ▼
ముంబై	71,990 ▲	65,940 ▲	88,530 ▼

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



6వ తేదీ			
హైదరాబాద్	430	విజయవాడ	450
వరంగల్	432	గోదావరి	445
చిత్తూరు	533	విశాఖపట్నం	450
		దజను గుడ్లు రూ. 72	

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	147	గోదావరి	149
వరంగల్	147	విజయవాడ	149
కరీంనగర్	147	గుంటూరు	149
మహబూబ్‌నగర్	147	ఒంగోలు	149
కర్నూలు	147	చిత్తూరు	144
విశాఖపట్నం	135		

ఆంధ్రజ్యోతి
నవ్య | చిత్రజ్యోతి
గురువారం • 6 జూన్ 2024
cinema@andhrajyothy.com

సెకండ్ ఇన్నింగ్స్ సూపర్

రాహుల్



కార్తికేయ గుమ్మకొండ, రాహుల్ టైసన్ హీరోలుగా నటించిన 'భజే వాయువేగం' చిత్రం ఇటీవల విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'హ్యాపీ డేస్' చిత్రంలో నలుగురు హీరోల్లో ఒకరిగా నటించి, 'టైసన్' పాత్రతో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ 'భజే వాయువేగం' సినిమాతో సెకండ్స్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అన్ని వర్గాల ప్రేక్షకులూ చిత్రాన్ని బాగా ఆదరిస్తున్నారనీ, తన పాత్రకు కూడా మంచి స్పందన వస్తోందని రాహుల్ 'చిత్రజ్యోతి'కి తెలిపారు. 'ఈ సినిమా విడుదలకు ముందు ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్, యూనిట్ సభ్యులందరం కలసి చూశాం. సినిమా బాగా వచ్చిందనీ, తప్పకుండా హిట్ అవుతుందని మా అందరికీ నమ్మకం కలిగింది. అదే అభిప్రాయాన్ని ప్రేక్షకులు కూడా వ్యక్తం చేస్తున్నారు. నా సెకండ్ ఇన్నింగ్స్ మరో మంచి సినిమాతో ప్రారంభించినందుకు ఆనందంగా ఉంది' అన్నారు రాహుల్.

ఈ సినిమాలో అవకాశం ఎలా వచ్చిందని అడిగితే 'యూవీ క్రియేషన్స్ ఓ చిన్న సినిమా ప్లాన్ చేస్తూ నాకు హీరోగా అవకాశం ఇచ్చింది. ఆ సినిమా పేరు 'గోడ' అది నిర్మాణంలో ఉండగానే యూవీ క్రియేషన్స్ నిర్మాతలే 'భజే వాయు వేగం' సినిమా ప్రారంభించారు. కార్తికేయ హీరోగా నటించే ఆ సినిమాలో సెకండ్ హీరో కోసం వెదుకుతుంటే ఆ చిత్ర దర్శకుడు ప్రశాంత్‌రెడ్డికి నా పేరు సూచించారు యూవీ క్రియేషన్స్ అధినేతలు. 'గోడ' సినిమాలో నేను చేసిన వర్క్ చూసి సంతృప్తి చెంది ప్రశాంత్‌రెడ్డి ఇందులో అవకాశం ఇచ్చారు. ఒకే సంస్థలో రెండు మంచి చిత్రాలు రావడం.. రియల్లీ ఐయామ్ లక్కీ' అని చెప్పారు రాహుల్. ఈ సినిమాతో కార్తికేయ రూపంలో మంచి స్నేహితుడు లభించాడనీ, సినిమాలో తామిద్దరి మధ్య మంచి కెమిస్ట్రీ కుదిరిందని ఆయన తెలిపారు. కార్తికేయ, తను, తనికెళ్ల భరణి మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్నాయని చెప్పారు.

తన కొత్త సినిమాల గురించి వివరిస్తూ 'గోడ' చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో నాకు అది సెకండ్ ఫిల్మ్ అవుతుంది. మూడో సినిమా ఇప్పుడు నిర్మాణంలో ఉంది. వార్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకొనే ఆ చిత్రాన్ని నా స్నేహితుడే నిర్మిస్తున్నారు. అది నా డ్రీమ్ ప్రాజెక్ట్. చాలా కాలం నుంచి దాని మీద వర్క్ చేసి ఇప్పుడు షూటింగ్ ప్రారంభించాం. శివ అని కొత్త దర్శకుడిని పరిచయం చేస్తున్నాం. ఇందులో నేను సోలో హీరోగా నటిస్తున్నాను. ఆర్మీలో ఆయుధాలను ఎలా ఉపయోగిస్తారో, వాళ్ల ట్రైనింగ్ ఎలా ఉంటుందో నాలుగు నెలల పాటు ఓ ఆర్మీ పర్సన్ దగ్గర శిక్షణ తీసుకున్నాను. దీని తర్వాత టైమ్ ట్రావెల్ ఫిల్మ్ చేస్తున్నాను. ఈ చిత్రాలన్నీ నాకు మంచి పేరు తెస్తాయనే నమ్మకంతో ఉన్నాను' అన్నారు రాహుల్.

తొలిసారి ఇటువంటి పాత్ర చేశా



టాలీవుడ్ చందమామగా పేరు తెచ్చుకున్న స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటించిన పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్ 'సత్యభామ'. నవీన్‌చంద్ర కీలక పాత్ర పోషించగా, సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మించారు. రేపు ఈ సినిమా విడుదల వుతున్న సందర్భంగా కాజల్, చిత్ర నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి మీడియాతో ముచ్చటించారు "దర్శకుడు సుమన్ చిక్కాల ఈ సినిమా కథ చెప్పిన వెంటనే ఒక్క క్షణం కూడా ఆలోచించ కుండా ఓకే చేశా. ఒక పోలీసాఫీసర్ ఎమోషనల్ జర్నీ ఇది. నేను ఇప్పటివరకూ ఎన్నో పాత్రలు చేశాను.. కానీ ఇటువంటి ఎమోషనల్ యాక్షన్ రోల్‌లో నటించడం ఫస్ట్ టైమ్. ఇందులోని యాక్షన్ సీక్వెన్స్ అన్నీ సహజంగా ఉంటాయి. సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్ ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం చాలా బాగా నచ్చుతుంది. మీరు ట్రైలర్‌లో చూసిన దాని కంటే ఎన్నో ట్విస్ట్‌లు సినిమాలో ఉంటాయి. శ్రీచరణ్ పాకాల ఈ సినిమాకు అద్భుతమైన సంగీతంతో పాటూ అదిరిపోయే నేపథ్య సంగీతం ఇచ్చారు" అని చెప్పారు. చిత్ర నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి మాట్లాడుతూ "ఇండస్ట్రీలో మా తొలి ప్రయత్నంలోని ఇటువంటి పవర్‌ఫుల్ సినిమాను నిర్మిస్తున్నందుకు ఆనందంగా ఉంది. మంచి కంటెంట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనేది మా ఉద్దేశం. సుమన్ చిక్కాలకు ఇది తొలి సినిమా అయినా ఎక్కడా తడబడలేదు. ఒక అరవై ఏళ్ల క్రితం ఇంగ్లాండ్‌లో జరిగిన సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. ఇందులో కాజల్ పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఆమె నటన సినిమాకే హైలెట్ అవుతుంది" అని చెప్పారు.

ప్రియమైన మామయ్యకు...

చంద్రబాబు, బాలకృష్ణకు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగు దేశం పార్టీలోని పలువురు నేతలకు జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. బుధవారం ఉదయం ఆయన సోషల్ మీడియా వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని మామయ్య, బాలకృష్ణను బాబాయ్, పురందేశ్వరిని అత్త అని సంబోధిస్తూ ఈ ట్వీట్ చేయడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. "ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో చరిత్రాత్మక విజయం సాధించిన ప్రియమైన మామయ్య నారా చంద్రబాబు నాయుడుకు నా హృదయపూర్వక అభినందనలు. మీ ఈ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపున నడిపిస్తుందని ఆశిస్తున్నాను. మంగళగిరిలో అద్భుతమైన మెజారిటీతో గెలిచిన నారా లోకేశ్‌కి, మూడోసారి హిందూపూర్‌లో జయభేరి మోగించిన బాలకృష్ణ బాబాయికి, ఎంపీలుగా గెలిచిన భరత్, పురందేశ్వరి అత్తకి నా శుభాకాంక్షలు. అలాగే ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన పవన్‌కల్యాణ్‌కు కూడా నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

హేమను సస్పెండ్ చేస్తున్న 'మా'?



రేవ్ పార్టీ కేసులో అరెస్టైన నటి హేమపై మూవీ ఆర్టిస్టు అసోసియేషన్ ('మా') కమిటీ క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఆమె దోషిగా తేలితే చర్యలు తప్పవని 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు ఇటీవల పేర్కొన్నారు. అందులో భాగంగా ఆయన కమిటీ సభ్యులు అభిప్రాయాలను కోరినట్లు తెలిసింది. మెజారిటీ సభ్యులు హేమను సస్పెండ్ చేయాల్సిందేనని వెల్లడించినట్లు సమాచారం. రేవ్ పార్టీ కేసు నుంచి హేమకు క్లీన్ చిట్ వచ్చేంత వరకూ 'మా' నుంచి సస్పెండ్ చేసేందుకు 'మా' కార్యవర్గం సిద్ధమైనట్లు తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన గురువారం వెల్లడయ్యే అవకాశం ఉంది.

24 గంటల కస్టడీ

ఇదిలా ఉంటే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న హేమను సీసీబీ పోలీసులు బుధవారం కస్టడీకి తీసుకున్నారు. ఆనేకల్ జేఎంఎఫ్‌సీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసి, 24 గంటలపాటు విచారణ కోసం అనుమతి తీసుకున్నారు. సీసీబీ పోలీసులు హేమను అరెస్టు చేసిన రోజే ప్రాథమికంగా విచారించారు. మరింత సమాచారం కోసం ఆమెను కస్టడీకి తీసుకున్నారు.

ప్రతి ఒక్కరూ రిలేట్ అవుతారు



దర్శకధీరుడు రాజమౌళి శిష్యుడు అవనీంద్ర దర్శకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'లవ్ మౌళి'. నవదీప్ హీరోగా నటించిన ఈ చిత్రంలో పంఖురి గిద్వాని, భావన సాగి హీరోయిన్లుగా నటించారు. సి స్పేస్, నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ నిర్మించారు. రేపు ఈ సినిమా విడుదలవుతున్న సందర్భంగా దర్శకుడు అవనీంద్ర మీడియాతో ముచ్చటించారు.

"నా తొలి ప్రాజెక్టును ఏదైనా కొత్త కథతో విభిన్నంగా.. వైవిధ్యంగా తెరకెక్కించాలనిపించింది. దానిక్కారణం అప్పటికే నేను చాలా కమర్షియల్ సినిమాలకు వర్క్ చేశాను. కాబట్టి ఒక పొయెటిక్ లవ్ స్టోరీని ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా రాయాలనిపించింది. ఇందులో లీడ్ రోల్ కోసం చాలా మందిని అనుకునే సమయంలో నవదీప్ అయితే పర్ఫెక్ట్‌గా ఉంటారని భావించి ఆయన్ని అప్రోచ్ అయ్యా. ఆయన కథ విని.. ఇలాంటి సినిమాలో నటించేందుకే ఎదురుచూస్తున్నాను అని వెంటనే ఓకే చేశారు. మేఘాలయాలో మొదటి సారి షూటింగ్ జరుపుకొన్న చిత్రమిదే. కొన్ని వాస్తవ సంఘటనలకు ఫిక్షన్, ఫాంటసీ కలిపి తెరకెక్కించిన కథ ఇది. సినిమాలో నవదీప్ క్యారెక్టర్‌లో చాలా విభిన్నమైన షేడ్స్ ఉంటాయి. ఇది ఒక చిత్రకారుడి ఎమోషనల్ జర్నీ. నిజమైన ప్రేమకు సరికొత్త నిర్వచనం ఇస్తుందీ సినిమా. ఇందులోని బోల్డ్ డైలాగ్స్, లిప్‌లాక్స్ కథకు అవసరమై పెట్టినవే. ప్రశాంతంగా లవ్ మూడ్‌లో కూర్చున్న శివుడిని మౌళి అంటారు అందుకే ఈ టైటిల్ పెట్టాం. ఈ సినిమాతో ప్రతీ ఒక్కరు ఏదో ఒక విషయంలో రిలేట్ అవుతారు. ఈ సినిమాలో మ్యూజిక్ చాలా కీలకం. గోవింద్ వసంత అద్భుతమైన పాటలు ఇచ్చారు" అని చెప్పారు.

ఒక్క క్షణం కూడా బోర్ ఫీలవ్వరు



మలయాళ బ్లాక్‌బస్టర్ 'హృదయమ్' సినిమాతో మ్యూజిక్ ప్రియులకు చేరువయ్యారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వహాబ్. ఆయన తెలుగులో సంగీతం అందించిన 'ఖుషి', 'హాయ్ నాన్న' చిత్రాల్లోని పాటలు అందరినీ ఆకట్టుకుని చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి.ఆయన మ్యూజిక్ అందించిన లేటెస్ట్ చిత్రం 'మనమే'. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్, కృతి శెట్టి హీరోహీరోయన్లుగా నటించగా, టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. శుక్రవారం సినిమా విడుదలవుతున్న సందర్భంగా ఆయన మీడియాతో ముచ్చటించారు.

"నేను ఇప్పటివరకూ సంగీతం అందించిన చిత్రాల్లో ఇది చాలా ప్రత్యేకం. ఇందులో 16 పాటలను కంపోజ్ చేశాను. మొదట కేవలం 7 పాటలే అనుకున్నాం. కానీ తరువాత ఒక్కోటి పెరుగుతూ మొత్తం 16 పాటలయ్యాయి. అన్ని పాటలూ ఆకట్టుకుంటాయి. దర్శకుడు ఈ సినిమా కథను చాలా బాగా తెరకెక్కించారు. ఈ మధ్య కాలంలో వచ్చిన ఉత్తమ కుటుంబ కథా చిత్రాల్లో ఇది ఒకటిగా ప్రేక్షకుల మదిలో నిలిచిపోతుంది. భావోద్వేగాలు, వినోదం కలగలసిన సినిమా ఇది. శర్వానంద్‌ని మునుపటికన్నా ఎనర్జిటిక్‌గా ఇందులో చూస్తారు. కృతి శెట్టి తన పాత్రకు న్యాయం చేశారు. థియేటర్స్‌లో చూసే ప్రేక్షకులు ఒక్క క్షణం కూడా బోర్ ఫీలవ్వరు" అని చెప్పారు.

కార్మిక రాజ్య బీమా సంస్థ

కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం

क.रा.बी.नि.
ESIC

ప్రాంతీయ కార్యాలయం, 5-9-23, హిల్ ఫోర్ట్ రోడ్, ఆదర్శ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-63. ఫోన్: 040-23232357/58/59.
ఇ-మెయిల్ ఐడి: ins3.ts@esic.nic.in

ప్రకటన

జారీ చేయబడిన సి-18 ప్రకటనల కొరకు సంబంధిత అధికారి ముందు స్వయం విచారణకు హాజరు కావలసిందిగా దిగువ యజమానికి ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమైనది.

క్ర. సం.	కోడ్ నంబర్	ఫ్యాక్టరీ/Est. పేరు	యూనిట్ చిరునామా	సి-18 అడ్‌హాక్ ప్రకటన తేదీ	కాలం	విరామాల క్లెయిమ్ మొత్తం	స్వయం విచారణ కొరకు అధీకృత అధికారి
1.	52000420230001001	సువాని ఎంటర్ ప్రైజెస్	ఇ.నం.3-53, తూముకుంట (గ్రామం) శామీర్‌పేట్ (మండలం), రంగారెడ్డి (జిల్లా) -500078	03-03-23	1/18-12/22	రూ.5,59,598	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
2.	52000420410000999	వెట్స్ సొసైటీ ఫర్ ఎనిమల్ వెల్ఫేర్ & రూరల్ డెవలప్‌మెంట్	ఇ.నం.బిఎస్ 414, రోడ్‌నం.5, బలరామ్‌నగర్, సఫిల్‌గూడ, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్. 500 047 500047	25-10-23	04/19-04/23	రూ.1,88,034	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
3.	52000420920001002	తేజస్ రిటైల్	7-1-70, 71, ధరమ్‌కరమ్ రోడ్, అమీర్‌పేట, హైదరాబాద్ 500016	13-10-23	09/15 నుండి 03/20	రూ.2,81,084	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
4.	52000426310000606	లక్ష్మీ జ్యోతి ఫ్యాబ్రికేటర్స్	ప్లాట్ నం.157/ఎ, ఫేజ్-5, ఐడిఎ జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ (మండలం) రంగారెడ్డి జిల్లా 500055	20-01-21	02/17 నుండి 03/20	రూ.40,368	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
5.	52000431160000699	ఎమ్ఎస్ యాదగిరి సుక్కయ్య	ఇ.నం.1-71, నాగారం, రంగారెడ్డి, కీసర మండలం. 500083	20-01-21	04/18 నుండి 10/20	రూ.55,960	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
6.	52000431490001009	కెంబిఎమ్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్	డి.నం.6-3-787, ఫ్లాట్ నం.513, రాయల్ పెవిలియన్ అపార్ట్‌మెంట్స్, దుర్గానగర్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016	21-05-21	07/17 నుండి 02/21	రూ.54,516	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
7.	52000432590000606	శివ శక్తి ఇండస్ట్రీస్	ప్లాట్ నం.124/02, ఫేజ్-2, ఐడిఎ చెర్లపల్లి, హైదరాబాద్ 500051	12-03-21	09/19 నుండి 03/20	రూ.12,936	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
8.	52000434180001102	ఐస్రా టీ కాఫీ & స్నాక్స్	9-8-110/సి/44, ధాన్‌కోట, గోల్కొండ, హైదరాబాద్ 500008	03-02-23	11/17 నుండి 09/20	రూ.1,10,485	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
9.	52000434440000999	కెన్‌స్టార్ సెక్యూరిటీ & మెయింటెనెన్స్	7-9-111/1 సంతోష్‌నగర్ హైదరాబాద్ 500059	03-03-23	1/18-11/19	రూ.1,58,235	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
10.	52000436420001099	ఎ శశిరెడ్డి కాంట్రాక్టర్	ప్లాట్ నం.16/బి, రోడ్ నం.10, ఫేజ్-2, జయలక్ష్మీ నగర్, బీరంగూడ, అమీన్‌పూర్, పటాన్‌చెరు, మెదక్-502032	01-03-23	1/18-12/22	రూ.3,21,668	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
11.	52000439110001009	పి దేవేందర్ కాంట్రాక్టర్	ఇ.నం.18-8-302/4, తానాజీ నగర్, ఉప్పుగూడ 500053	03-03-21	08/17 నుండి 10/20	రూ.98,637	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
12.	52000439310001099	ఐ ఏ ఖాన్ ఎలక్ట్రికల్ & సివిల్ వర్క్స్	ఇ.నం.10-1/21, షాప్ నం.2 నెహ్రూ నగర్, హెచ్‌సిఎల్ క్రాస్ రోడ్స్ సమీపాన, ఇసిఐఎల్ పోస్ట్-500062	05-05-21	04/20 నుండి 03/21	రూ.6,468	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
13.	52000443030001018	జుధా సెక్యూరిటీ సర్వీసెస్	షాప్ నం.1, మొదటి అంతస్తు, భాగ్యరేఖ అపార్ట్‌మెంట్స్, బాబూజీ నగర్, 500040	31-01-23	1/18-7/22	రూ.3,06,075	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
14.	52000445050001301	విజేత విద్యాలయ	ప్లాట్ నం.7, సర్వే నం.844, మధురానగర్, బీరంగూడ, పటాన్‌చెరు, మెదక్, 502324	31-01-22	11/16-నుండి 8/21	రూ.5,69,712	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
15.	52000450570001019	చిల్పూర్ (గ్రామం) బ్యాక్‌వర్డ్ క్లాస్ కాంట్రాక్ట్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ	ఇ.నం.1-100, చిల్పూర్ (గ్రా) ఘన్‌పూర్ (మం.) 506170	09-12-21	10/17 నుండి 9/21	రూ.1,06,722	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
16.	52000450570001019	చిల్పూర్ (గ్రామం) బ్యాక్‌వర్డ్ క్లాస్ కాంట్రాక్ట్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ	ఇ.నం.1-100, చిల్పూర్ (గ్రా) ఘన్‌పూర్ (మం.) 506170	09-12-21	05/21-05/21	రూ.10,164	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
17.	52000452400000899	వైష్ణవి పేపర్ ప్రొడక్ట్స్	ప్లాట్ నం.335, బి.ఎన్.రెడ్డి నగర్, ఫేజ్-1, చెర్లపల్లి, 500041	24-04-23	10/22-2/23	రూ.23,100	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
18.	52000452840000905	బిఎల్‌ఎమ్ ఎలక్ట్రికల్	11-4-322/20/42/ఎ/3, శ్రీనివాస నగర్ కాలనీ, చిలకల్‌గూడ, సికింద్రాబాద్ 500061	08-02-21	03/16 నుండి 10/20	రూ.9,17,202	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
19.	52000453720001099	టర్బో ఇంజినీర్స్ & కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్	3-6-198, వాసవి శ్రీముఖ బిల్డింగ్స్, మేయిన్ రోడ్, హిమాయత్‌నగర్, హైదరాబాద్ 500029	08-01-21	11/19 నుండి 10/20	రూ.33,264	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
20.	52000453830001099	కామ్‌తనాథ్ సెక్యూరిటీ సర్వీసెస్	డి.నం.సి-301, మైల్‌స్టోన్ హిల్స్, కొండాపూర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ 500084	19-04-21	11/19 నుండి 10/20	రూ.1,33,056	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
21.	52000453840001099	సాల్యూట్ సెక్యూరిటీ & మ్యాన్‌పవర్ సర్వీసెస్	# 6-77 శాంతి నగర్ కాలనీ, నాదర్‌గుల్ సరూర్‌నగర్ హైదరాబాద్ 501510	08-03-21	01/16 నుండి 11/20	రూ.2,20,869	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
22.	52000454500001302	ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్	ఇక్రిసాట్, పటాన్‌చెరు, మెదక్ జిల్లా 502324	24-04-23	ఏప్రిల్-21	రూ.23,100	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
23.	52000459030000999	ఇన్ఫోసియాన్ టెలి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్	బ్లాక్ నం.13, ఫ్లాట్ నం.13, కేంద్రీయ విహార్, మయూరీ నగర్, మియాపూర్, హైదరాబాద్-500049	14-12-20	11/15 నుండి 07/20	రూ.36,037	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
24.	52000459510000911	డి స్క్వేర్ టెక్ లాబ్ (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్	ప్లాట్‌నం.14డి, 74,75, ఫ్లాట్ నం.101, ఓఎస్ రెసిడెన్సీ, డైమొండ్ ఎన్‌క్లేవ్, మాధాపూర్, హైదరాబాద్-500081	13-01-21	12/15 నుండి 10/2020	రూ.4,42,629	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
25.	52000464870001099	జి.చంద్రకాంత్ ట్రాన్స్‌పోర్టర్ & కార్గో మూవర్స్	డి.నం.24-738/5, పంచశీల కాలనీ, రంగారెడ్డి నగర్, కుత్బుల్లాపూర్ (మం.), 500037	17-05-20	11/20 నుండి 2/22	రూ.73,920	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
26.	52000467080001008	వై కె సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్	యూనిట్ నం.320 3వ అంతస్తు, మంజీర మ్యాజిస్టిక్ కమర్షియల్ జెఎన్‌టియు హైటెక్ సిటీరోడ్ కెపిహెచ్‌బి కాలనీ, 500072	10-02-20	04/16 నుండి 10/20	రూ.3,47,408	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
27.	52000467710000999	మాణిక్యశ్రీ ఇంటీరియర్స్	ఇ.నం.7/1/413/11 ఎస్ఆర్ మైత్రివనం, అమీర్‌పేట్, హైదరాబాద్ 500016	21-01-2021	11/15 నుండి 10/20	రూ.3,74,220	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
28.	52000468040001018	వారియర్ ప్రొటెక్షన్ గార్డ్ ప్రైవేట్ లిమిటెడ్	ఎస్ఆర్‌టి-961, ఫ్లాట్ నం.201, సనత్‌నగర్ 500018	08-03-21	01/16 నుండి 09/20	రూ.1,63,202	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
29.	52000468560000009	అర్పిట్ హెర్బికమ్	ప్లాట్ నం.35/ఎ, సర్వే నం.860, ఐడిఎ, భువనగిరి 508114	13-01-22	11/16 నుండి 6/21	రూ.3,46,830	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
30.	52000471690000699	బ్రిక్‌మోర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్	# 104, సౌత్‌బ్లాక్, జయభేరి ట్రిస్టిలింగ్ కోర్ట్, జయభేరి పైన్ వ్యాలీ, గచ్చిబౌలి, హైదరాబాద్ 500081	04-02-21	1/19 నుండి 10/20	రూ.23,793	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
31.	52000472150000999	అరిడి సెక్యూరిటీ & డిటెక్టివ్ సర్వీసెస్	5-9-774, గన్‌ఫౌండ్రీ, అబిడ్స్ నాంపల్లి, హైదరాబాద్ 500001	06-01-21	11/15 నుండి 07/20	రూ.1,44,144	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
32.	52000472550001101	ఒరిజినల్ ఫుడ్ గ్రూప్	ప్లాట్ నం.1299/ఎఫ్ రోడ్ నం.68 జూబ్లీ హిల్స్, 500033	18-11-22	10/19 నుండి 12/20	రూ.76,230	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
33.	52000472960001018	శ్రీ రఘురామ ఎంటర్‌ప్రైజెస్	7-108, గ్యాస్ శ్రీను రోడ్, సారపాక, బర్గంపహాడ్ మండలం ఖమ్మం 507114	31-12-20	11/15 నుండి 07/20	రూ.3,60,360	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
34.	52000474100000606	కె కిరణ్ గౌడ్ మ్యాన్‌పవర్ సప్లై	డి.నం.1-26, తుర్కపల్లి, బొల్లారం సికింద్రాబాద్, హైదరాబాద్ 500010	01-02-21	01/20 నుండి 02/20	రూ.17,556	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
35.	52000474100000606	కె కిరణ్ గౌడ్ మ్యాన్‌పవర్ సప్లై	డి.నం.1-26, తుర్కపల్లి, బొల్లారం సికింద్రాబాద్, హైదరాబాద్ 500010	20-01-21	05/17 నుండి 12/19	రూ.4,23,539	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
36.	52000474620001099	లాస్ట్ మైల్ ఐటి సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం.504, డి.నం.7-1-621/259/ఎస్ఎ/504, 6వ అంతస్తు, సాహితి ఆర్కేడ్, ఎస్ఆర్ నగర్, 500038	13-12-20	11/15 నుండి 09/20	రూ.3,28,020	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
37.	52000477890000999	అమర్ బయోటెక్ లిమిటెడ్	6-2-913/914, 4వ అంతస్తు, ప్రోగ్రెసివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ 500004	03-12-20	10/15 నుండి 09/20	రూ.12,37,377	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
38.	52000479510001102	ఆహార్ ది రెస్టారెంట్	నం.3-11-100, గ్రౌండ్ ఫ్లోర్, షాప్ నం.1,2,3 సాయి శివాని కామిశెట్టి మాల్, రామంతపూర్ 500013	20-11-20	09/15 నుండి 06/20	రూ.5,49,698	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
39.	52000483680001401	సాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్	ఇ.నం.9-184, పోలీస్‌స్టేషన్ ఎదురుగా, ఎన్‌హెచ్-9, పటాన్‌చెరు, మెదక్ జిల్లా - 502319	06-01-21	02/16 నుండి 09/20	రూ.3,18,162	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
40.	52000484080000999	సామల ఆనంద్‌కుమార్	# 16-9-613/1 ఓల్డ్ మలక్‌పేట్ 500036	31-01-22	11/16 నుండి 8/21	రూ.3,91,678	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
41.	52000484280000999	ఎస్ఎస్ ఇంజినీర్స్ & కాంట్రాక్టర్స్	ప్లాట్‌నం.202, ఫ్లాట్ నం.33, విజేత థియేటర్ ఎదురుగా, సారథినగర్, మోతినగర్, హైదరాబాద్ 500018	04-06-21	09/18 నుండి 11/20	రూ.1,99,700	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
42.	52000484500001001	కృష్ణ సేయిల్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్	204, రాయల్ కేడర్, కెపిహెచ్‌బి కాలనీ, 6వ ఫేజ్, హైదరాబాద్ 500072	30-12-20	10/15 నుండి 07/20	రూ.7,31,445	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
43.	52000485060001302	శ్రీ సాయి సరస్వతి విద్యామందిరం హైస్కూల్	# 1-1-9/284, శివాజి చౌక్, తాండూర్, రంగారెడ్డి జిల్లా, 501141	06-01-21	12/15 నుండి 11/20	రూ.6,84,913	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
44.	52000491060000999	మారుతి అసోసియేట్స్	ఇ.నం.8-6-25/1ఎ ఫ్రెండ్స్ కాలనీ ఓల్డ్ బోయిన్‌పల్లి సికింద్రాబాద్ 500011	25-10-23	08/18 నుండి 07/23	రూ.3,08,963	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
45.	52000495360000999	శివ శక్తి సెక్యూరిటీ & అలైడ్ సర్వీసెస్	9-10-14/54, సర్వే నం.20, 24, 25,26, రోషన్ దౌలా బాలాపూర్, రంగారెడ్డి, సరూర్‌నగర్ 500069	21-11-23	03/23 నుండి 09/23	రూ.22,638	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
46.	52000495920000999	HRTR హాస్పిటాలిటీ & సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్	ఇ.నం.7-7, ప్రకాష్‌నగర్, హఫీజ్‌పేట్, హైదరాబాద్ 500049	03-01-22	1/19 నుండి 3/21	రూ.45,623	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
47.	52000495980001101	శంకా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్	డి.నం.8-2-293/82/J-III/13, ఫ్లాట్ నం.13, రోడ్ నం.82, జూబిలీ హిల్స్, హైదరాబాద్ -500033	03-08-22	11/20 నుండి 2/22	రూ.81,312	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
48.	52000498840000999	ఎల్ ఎస్ ఇంటీరియర్స్	ఇ.నం.18-1-544 కందికల్ గేట్ ఉప్పుగూడ 500054	01-12-22	11/17 నుండి 7/22	రూ.3,21,090	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
49.	52000499250000999	నిఖిల మ్యాన్ పవర్ సప్లయర్స్	5-1-209/1, జెజె నగర్ యాప్రాల్, సికింద్రాబాద్ 500086	08-06-22	05/17 నుండి 12/21	రూ.66,759	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
50.	52000499980000606	జొగ్య సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్	ప్లాట్ నం.488 & 489 3వ అంతస్తు, అయ్యప్ప సొసైటీ మాదాపూర్ 500081	05-10-20	09/15 నుండి 07/20	రూ.7,79,279	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
51.	52000500430001008	వైయస్ కమ్యూనికేషన్ ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం.29,30,31 గోయల్ సొసైటీ, తిరుమలగిరి క్రాస్ రోడ్, సబా హిందాయి లేన్ ప్రక్కన, సికింద్రాబాద్ 500015	03-03-21	04/20 నుండి 11/20	రూ.29,568	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
52.	52000500730000999	జయగణేష్ సెక్యూరిటీ సర్వీసెస్	5-90/7, ఫ్లాట్ నం.16, చింతల్, కుత్బుల్లాపూర్, 500054	05-12-22	10/19 నుండి 3/20	రూ.49,896	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
53.	52000505450000999	సిరి సెక్యూరిటీ & మ్యాన్‌పవర్ సర్వీసెస్	ప్లాట్ నం.618, ఫ్లాట్ నం. జి2, శేషసాయి రెసిడెన్సీ, డిఫెన్స్ కాలనీ, నేరేడ్‌మెట్, ఆర్‌కె పురం, నేరేడ్‌మెట్ 500056	24-11-22	10/17 నుండి 5/22	రూ.6,38,715	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
54.	52000506120001099	శ్రీ శివోహం సేల్స్ కార్పొరేషన్	ప్లాట్ నం.79, 1/31/581 కృష్ణా ఎన్‌క్లేవ్, ఖానాజీగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ 500011	05-05-21	02/16 నుండి 1/21	రూ.3,71,993	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
55.	52000507760000999	హిరణ్మయి ఇంజినీరింగ్ కార్పొరేషన్	23-6-74/4, హంటర్ రోడ్ న్యూ శ్యాంపేట్, హన్మకొండ, వరంగల్ 506001	31-01-23	11/20 నుండి 10/22	రూ.1,10,880	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
56.	52000507790000699	శ్రీ కృష్ణ ఫ్యాబ్రికేటర్స్	3-1/53, ఫ్లాట్ నం. 13, రెడ్డి ఎన్‌క్లేవ్, మియాపూర్, 500081	31-01-22	01/17 నుండి 06/21	రూ.3,36,105	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
57.	52000508750000606	సి.సి.ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం.4-227/1, గీతానగర్ ఫిరోజ్‌గూడ, బాలానగర్, సికింద్రాబాద్-500011	10-06-22	04/19 నుండి 04/22	రూ.22,985	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
58.	52000508920000699	వాయుపుత్ర ఇండస్ట్రీస్	ప్లాట్ నం.34/4, సర్వే నం.374, గాంధీనగర్, బాలానగర్, హైదరాబాద్-500037	30-12-20	08/18 నుండి 07/20	రూ.2,72,927	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
59.	52000509730001304	వైష్ణవి టిటిడి కాలేజ్ (డా.YSR మెమోరియల్ క్రిస్టియన్ ఎడ్యుకేషన్ సొసైటీ)	డి.నం.5-15/1, నర్సాపూర్ (గ్రామం) మెదక్ జిల్లా -502313	08-03-21	01/16 నుండి 11/20	రూ.3,68,115	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
60.	52000509760001403	ఫస్ట్ హెల్త్ డయాగ్నస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం.2, పి.నం.5, 13/14,6, సర్వే నం.30, గ్రౌండ్ ఫ్లోర్ అర్బన్ రైజ్ అపార్ట్‌మెంట్, ఉప్పర్‌పల్లి (గ్రామం), రాజేంద్రనగర్ (మండలం), రంగారెడ్డి జిల్లా 500091	10-06-22	08/19 నుండి 9/21	రూ.55,440	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
61.	52000511960000999	పి అశోక్‌రెడ్డి	7-114/4/1 శంకర్ పల్లి రంగారెడ్డి 501401	01-12-22	11/17 నుండి 9/22	రూ.6,60,660	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
62.	52000513310000699	సుదర్శన్ ఇంజినీర్స్	2వ అంతస్తు, ఫ్లాట్ నం.1183, ఇ.నం.8-3-430/1/23, వీధి నం.10, ఎల్లారెడ్డి గూడ 500073	12-03-21	05/18 నుండి 12/20	రూ.37,653	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
63.	52000514350001101	వి గ్రాండ్ హోటల్	ఇ.నం.6-3-131/19, నర్సాపూర్ క్రాస్ రోడ్, బాలానగర్, హైదరాబాద్ 500037	31-01-22	10/16 నుండి 8/21	రూ.3,61,433	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
64.	52000514800000999	కూల్ ట్రూప్ సర్వీసెస్	గోల్నాకా న్యూ బ్రిడ్జ్ సమీపాన వాహిద్ నగర్, హైదరాబాద్-36 500036	23-11-22	10/17 నుండి 8/22	రూ.2,33,253	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
65.	52000515390001102	కోమలి హాస్పిటాలిటీ కేటరింగ్ సర్వీసెస్	8-3-230/బి/115, వెంకటగిరి శ్రీ కృష్ణానగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్ 500045	14-12-20	12/15 నుండి 10/2020	రూ.2,21,315	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
66.	52000515840000999	వి 24 7 సెక్యూరిటీ సర్వీసెస్	ఇ.నం.1-1-298/25/302, ఫ్లాట్ నం.25, అరుల్ కాలనీ, డా. ఎ ఎస్ రావ్‌నగర్, కీసర, రంగారెడ్డి 500062	14-12-20	12/15 నుండి 03/20	రూ.2,01,911	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
67.	52000515900000606	మెటల్ మేక్ ఇంజినీరింగ్ వర్క్స్	ఇ.నం.44-90/18, న్యూ శ్రీనగర్ కాలనీ, మౌలాలి, హైదరాబాద్-500040	11-01-21	06/19 నుండి 10/19	రూ.20,970	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
68.	52000516010001001	శ్రీ మణికంఠ లేబర్ కాంట్రాక్టర్	ఇ.నం.2-82, నందిగామ్ (మం), కొత్తూర్ మండల్ 509228	09-12-20	11/15 నుండి 06/19	రూ.3,00,300	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
69.	52000516380000606	ఏ.పి. ఇంజనీరింగ్ వర్క్స్	ఇ.నం.30-2-23, ప్రశాంత్ నగర్ కాలనీ, పోలంచ ఖమ్మం 507115	03-03-21	03/19 నుండి 03/20	రూ.1,13,421	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
70.	52000516510001019	వి ఎస్ మ్యాన్ పవర్ సొల్యూషన్స్	# 2-9-236, వికాస్ నగర్, హన్మకొండ 506001	21-11-20	06/17 నుండి 06/20	రూ.2,18,815	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
71.	52000517270001018	గ్రాండ్ టెక్నికల్ సెక్యూరిటీ సర్వీసెస్	2-3-703/1, 2వ ఫ్లోర్, శ్రీ పాద రెసిడెన్సీ, మారుతీ నగర్ అంబర్‌పేట్, హైదరాబాద్ 500013	10-12-20	11/15 నుండి 06/20	రూ.1,43,748	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
72.	52000517940000905	ఆర్‌కె ఇన్‌ఫ్రాటెక్	ప్లాట్ నం.57/2, దేవీనగర్, శైలివాస్ కాలనీ, కాప్రా, ఇసిఐఎల్ పోస్ట్, కీసర, హైదరాబాద్ 500052	07-01-20	09/15 నుండి 05/20	రూ.7,23,690	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
73.	52000518360001001	సేన క్రియేషన్స్	5-9-22, ఫ్లాట్ నం.12, ఆదర్శ్ హైట్ అపార్ట్‌మెంట్, ఆదర్శ్ నగర్ హైదరాబాద్ 500063	07-10-20	01/16 నుండి 05/20	రూ.5,44,632	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
74.	52000518760001001	అగ్ని-డి-అసోసియేట్స్	# MIC-II, ఫ్లాట్ నం.3, బ్లాక్-21 సాయిబాబా దేవాలయం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ 500044	06-01-21	04/16 నుండి 07/20	రూ.66,710	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
75.	52000518770000999	శ్రీ బాలాజీ సెక్యూరిటీ సర్వీసెస్	ఇ.నం.9-7-352, శ్రీ సాయి సుజిత్ అపార్ట్‌మెంట్స్, మారుతి నగర్, చంపాపేట, రంగారెడ్డి 501401	11-01-21	11/15 నుండి 10/20	రూ.7,48,440	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
76.	52000518890001018	అడ్వాన్స్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్	# 6-2-129/30, ఫ్లాట్ నం.5 జైప్రకాశ్ నగర్ కాలనీ, న్యూ బోయిగూడ, సికింద్రాబాద్ 500003	10-12-20	01/17 నుండి 08/20	రూ.8,44,074	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
77.	52000519240001099	అలర్ట్ స్ట్రైక్ ఫోర్స్	8-3-228/757, రహమత్ నగర్ యుసఫ్‌గూడ, హైదరాబాద్ 500045	07-10-20	09/15 నుండి 06/20	రూ.3,66,465	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
78.	52000519600001009	యువనేష్ ఎంటర్‌ప్రైసెస్	7-1-304/6/5, 2వ ఫ్లోర్, ఇఎస్ఐ పార్క్ దగ్గర, శాంతి హై స్కూల్ ప్రక్కన, సనత్‌నగర్, హైదరాబాద్ 500018	13-01-23	11/17 నుండి 09/22	రూ.3,30,330	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
79.	52000519710000999	రవిచంద్ర ఎంటర్‌ప్రైజెస్	ఇ.నం. 4-99/1/3, గ్రౌండ్ ఫ్లోర్ గోపి కృష్ణ కాలనీ, రామ్‌పల్లి క్రాస్ రోడ్ కుషాయిగూడ, నాగారం (పోస్ట్) కీసర (మం) 500083	22-06-22	01/20 నుండి 12/21	రూ.55,440	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
80.	52000521470000506	ఎమ్ ఎస్ మయూర్ స్టోన్స్	ఫ్లాట్ నం.-23, గ్రీన్ అవెన్యూస్, నిజాంపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్ 500072	09-11-21	10/16 నుండి 07/21	రూ.3,92,495	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
81.	52000522260000999	ఆర్ ఆర్ కోచ్ బిల్డర్స్	ఇ.నం.3-10-104/సి గోకులే నగర్ రామంతపూర్, రంగారెడ్డి 500013	10-11-21	10/16 నుండి 07/21	రూ.6,98,610	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
82.	52000527140001017	ఆర్ కృష్ణ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఎల్ఎల్‌పి	ఫ్లాట్ నం.-501, ఇంద్ర ధనుష్ పావని ఎస్టేట్, బంజారాహిల్స్ రోడ్ నెం.2 హైదరాబాద్ 500034	05-01-21	09/16 నుండి 05/20	రూ.45,211	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
83.	52000529840000999	గో భారతి అగ్రోఇండస్ట్రీస్ మరియు సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్	బ్లాక్స్:6, ఫ్లాట్ నం.1, విజ్ఞాన్ పురి కాలనీ, విద్యా నగర్, ఓయు రోడ్, హైదరాబాద్ 500044	28-02-23	1/18 నుండి 9/22	రూ.2,20,721	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
84.	52000530890000606	ఎఎమ్‌టి పవర్ ట్రాన్స్‌మిషన్	5-5-35/315/2, సాయిబాబా నగర్, విజ్ఞాన్‌పురి కాలనీ కూకట్‌పల్లి 500072	31-05-23	ఏప్రిల్ 20	రూ.18,480	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
85.	52000531030000999	శాతవాహన ఇన్వెస్టిగేషన్ మరియు ప్రొటెక్షన్ ఫోర్స్	# 1-3-954/955 కావాడిగూడ, హైదరాబాద్ 500080	31-12-20	1/16 నుండి 07/20	రూ.1,32,990	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
86.	52000531290001099	ఓమ్ సెక్యూరిటీ సర్వీసెస్ మరియు మ్యాన్‌పవర్ సప్లై	ఫ్లాట్ నం.2-21, ఇ.నెం.1254, గండి మైసమ్మ బౌరంపేట కుత్బుల్లాపూర్, రంగారెడ్డి జిల్లా తెలంగాణ 500043	10-12-20	11/15 నుండి 09/20	రూ.3,69,600	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
87.	52000531460001099	కె.వి.ఆర్ ఎలక్ట్రికల్స్	ఫ్లాట్ నం.158/ఎ, అయ్యప్ప నిలయం, శ్రీనివాస కాలనీ, మనసూరాబాద్, ఎల్.బి.నగర్, రంగారెడ్డి 500074	10-11-21	11/18 నుండి 10/20	రూ.66,990	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
88.	52000531500000011	డీవైజ్ బ్యాంకింగ్ కంపెనీ ఎల్.ఎల్.పి	8-2-293/82/జె/బి-30, ఫ్లాట్ నం బి-30, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ 500033	08-03-21	09/17 నుండి 09/20	రూ.2,37,584	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
89.	52000532430001002	కోజార్క్ ఇన్‌ఫ్రా అండ్ సోలార్ ప్రాజెక్ట్స్	ఫ్లాట్ నెం.2, ఇ.నం.4-12-48/ఎ, సాయినగర్ కాలనీ, ఆటో నగర్ హైదరాబాద్ 500070	27-11-20	11/15 నుండి 06/20	రూ.3,55,740	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
90.	52000533010001099	ఆర్‌మన్ ఎంటర్ ప్రైజెస్	ఫ్లాట్ నం.137, శ్రీనివాస నగర్ కొంపల్లి 500014	09-12-21	10/16 నుండి 06/21	రూ.7,04,385	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
91.	52000536130000999	అర్నవ్ ఇన్‌ఫ్రా	డోర్.నం.201-62, పాత నల్లకుంట, హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం 500044	03-03-23	1/18 నుండి 11/22	రూ.3,24,555	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
92.	52000537840000911	ఫాడ్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్	ఫ్లాట్ నం.852, 2వ ఫ్లోర్ బ్లాక్-ఎ అయ్యప్ప సొసైటీ, మాధాపూర్ హైదరాబాద్ 500081	10-12-20	01/16 నుండి 07/20	రూ.3,49,635	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
93.	52000538340001009	బాబా క్రుప డెవలపర్స్ మరియు బిల్డర్స్	#37-72/2/4 ఫ్లాట్ నం ఎ-47 జె.జె.నగర్, సైనిక్‌పురి సికింద్రాబాద్ 500094	30-12-20	03/18 నుండి 07/20	రూ.1,75,560	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
94.	52000538600000999	బెల్లా డిజైన్ కాంసెప్ట్స్	ఫ్లాట్ నం.49, సర్వే నం.10, మాధాపూర్, హైదరాబాద్ 500081	12-02-21	1/19 నుండి 10/20	రూ.1,18,971	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
95.	52000538630001015	ఓమ్ శ్రీ సాయిరాం ఎంటర్‌ప్రైజెస్	డో.నం.1-103, కిస్మత్‌పూర్ రాజేంద్ర నగర్ మండల్ ఆర్.ఆర్ జిల్లా, హైదరాబాద్ 500086	13-12-20	12/15 నుండి 10/2020	రూ.6,86,235	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC
96.	52000538700001001	ఎస్‌విఆర్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ	డి.నం.6-81/బి, నార్కట్‌పల్లి, నల్గొండ, తెలంగాణ 508254	16-03-21	01/19 నుండి 02/20	రూ.16,401	లాలీసన్ ఖోంగ్సాయ్, అసిస్టెంట్ డైరెక్టర్, ESIC

* వార్తా పత్రికలో ప్రచురణ తేదీ నుండి 15 రోజులకు లేదా ఆలోగా స్వయంగా విచారణకు ఆఖరి తేదీగా ఉంటుంది.

* సంబంధిత రికార్డులు/దాఖలుతో స్వయంగా విచారణకు హాజరు కావల్సిందిగా యజమానులకు సూచించడమైనది. లేనిచో సెక్షన్ 45-A క్రింద ఈ కార్యలయంలో లభించే రికార్డులతో ఉత్తర్వు జారీచేయబడుతుంది.

పైన తెలిపిన నిర్దిష్ట కాలంలోగా క్వొశ్చన్‌లోని సదరు కాలం కొరకు వాస్తవ బకాయిలు తెలియజేస్తూ మీరు మీ వివరణ మరియు/లేదా నివేదిక ఈ కార్యాలయానికి ఇవ్వకపోతే యోగ్యత ప్రకారం కేస్ కొనసాగుతుంది మరియు ESI (జనరల్) రెగ్యులేషన్స్, 1950 లోని రెగ్యులేషన్ 31 A క్రింద చెల్లింపులో విఫలమైన లేదా జాప్యమైనా ప్రతీ రోజుకు సదరు మొత్తం పై చెల్లించాల్సిన వడ్డీతో కలిపి మీ నుండి కాంట్రిబ్యూషన్ బకాయి మొత్తాలను నిర్ధారిస్తూ చట్టంలోని సెక్షన్ 45 ఎ క్రింద ఉత్తర్వు జారీ చేయబడుతుందని, చట్టంలోని సెక్షన్ 45 C నుండి 45 I క్రింద ల్యాండ్ రెవెన్యూ ఏరియర్స్‌గా అవి రాబట్టుకొనబడతాయని యజమానులు గమనించగలరు.

రీజనల్ డైరెక్టర్ (ఇంఛార్జ్) తరపున,
ప్రాంతీయ కార్యాలయం తెలంగాణ.

ప్రభుత్వ సలహాదారు పదవికి సజ్జల రాజీనామా

అమరావతి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన రెండో రోజున ప్రభుత్వ సలహాదారు పదవికి సజ్జల రామకృష్ణారెడ్డి రాజీనామా చేశారు. సహజంగా ఫలితాల సరళి తెలిసిన మరుక్షణమే నైతిక బాధ్యతను వహిస్తూ పదవికి రాజీనామా చేయడం ఆనవాయితీ. కానీ.. సజ్జల మాత్రం.. ఫలితాలు మంగళవారం వెలువడితే తాపీగా రెండో రోజు బుధవారం తన పదవికి రాజీనామా చేశారు.

'పద్మనాభ రెడ్డి'గా పేరు మార్చుకుంటున్నా:ముద్రగడ

కిర్లంపూడి, జూన్ 5: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో చేసిన సవాల్ మేరకు ఓటమిని అంగీకరిస్తూ తన పేరును 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా మార్చుకుంటున్నట్లు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రకటించారు. "ఎన్నికల్లో వైసీపీ అధినేతకు పరాజయం వచ్చింది. కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతున్నా. గతంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఒక సవాల్ విసిరాను. పిఠాపురంలో ఆయన్ను ఓడించి పంపుతానని, ఓడించకపోతే పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకుంటానని చెప్పాను. సవాలులో ఓడిపోయాను కాబట్టి పేరు మార్చుకోవడానికి సిద్ధమవుతున్నా. అన్నమాట ప్రకారం పద్మనాభరెడ్డిగా మార్చమని అప్లికేషన్ పెట్టుకుంటున్నా. గెజిట్ పబ్లికేషన్ కోసం పేపర్లు రెడీ చేసుకున్నా' అని తెలిపారు.

పట్టాభి గాంధీగిరి!

అరెస్టు చేసిన ఐపీఎస్ జాషువా ఇంటికి వెళ్లిన టీడీపీ నేత

ఎస్పీ లేకపోవడంతో కుర్చీలో పుష్పగుచ్ఛం పెట్టిన పట్టాభి

విజయవాడ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): తనను అన్యాయంగా అరెస్టు చేసి, చిత్రహింసలు పెట్టిన ఐపీఎస్ అధికారి ఇంటికి వెళ్లి టీడీపీ నేత పట్టాభి గాంధీగిరి ప్రదర్శించారు. ఆయన ఇంటిలో లేకపోవడంతో ఇంటి ఆవరణలో ఉన్న కుర్చీలో పుష్పగుచ్ఛం, శాలువా పెట్టి వచ్చారు. జగన్ ప్రభుత్వంలో పి.జాషువా కృష్ణా జిల్లా ఎస్పీగా పనిచేసిన సమయంలో టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిని అరెస్టు చేసి, అర్ధరాత్రి వేళ తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఫలితాలు విడుదలైన నేపథ్యంలో తాడేపల్లిలోని విజయవాడ క్లబ్ రోడ్డులో ఉన్న ఆయన ఇంటికి పట్టాభి వెళ్లారు. అప్పటికే జాషువా బయటకు వెళ్లిపోయారు. 2023 ఫిబ్రవరి 20వ తేదీన తనను అక్రమంగా అరెస్టు చేసి తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని, అర్ధరాత్రి విద్యుత్ తీసేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించి రాచమర్యాదలు చేశారని తెలిపారు. ఆయన ప్రస్తుతం విజయవాడ సమీపంలో ఏడున్నర ఎకరాల విలాసవంతమైన అతిథిగృహంలో ఉన్నారని తెలుసుకుని ఇక్కడికి వచ్చానని పట్టాభి తెలిపారు. తనకు చేసిన మర్యాదలకు సత్కరించడానికి ఇక్కడికి వచ్చానని చెప్పారు. తమ ప్రభుత్వంలో ఇలాంటి అధికారులను ఎలా సత్కరించాలో తెలుసునని చెప్పారు.

కూటమి అభ్యర్థులకు రికార్డు మెజార్టీలు

అమరావతి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): ఈసారి ఎన్నికల్లో రికార్డుల మీద రికార్డులు నమోదయ్యాయి. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనంతగా పదుల సంఖ్యలో అభ్యర్థులు భారీ మెజార్టీలు సాధించారు. గాజువాక నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ 95,235 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్‌పై గెలుపొందారు. ఇక భీమిలిలో టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు 92,401 ఓట్ల మెజార్టీతో వైసీపీ సిటింగ్ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావుపై గెలుపొందారు. మంగళగిరిలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ 91,413 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యపై విజయం సాధించారు. పెందుర్తిలో జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ 81,870 ఓట్ల మెజార్టీతో అన్నంరెడ్డి అదీప్ రాజ్‌పై గెలుపొందారు. నెల్లూరు సిటీలో నారాయణ 72,489 ఓట్ల మెజార్టీతో ఎండీ ఖలీల్ అహ్మద్‌పై గెలిచారు. కొన్ని నియోజకవర్గాలలో అభ్యర్థులు 10 వేల లోపు మెజార్టీతో బయటపడ్డారు. మడకశిరలో టీడీపీ అభ్యర్థి ఎంఎస్ రాజు అత్యల్పంగా 351 ఓట్ల మెజార్టీతో గెలిచారు. గిద్దలూరులో టీడీపీ అభ్యర్థి బి.అశోక్ రెడ్డి 973 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. దర్శిలో వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి 2,456 ఓట్ల అధిక్యంతో టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మీపై గెలిచారు. రాయచోటిలో టీడీపీ అభ్యర్థి ఎం.రామ్‌ప్రసాద్ రెడ్డి 2,495, అలూరులో వైసీపీ అభ్యర్థి విరూపాక్షి 2,831, ధర్మవరంలో బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ 3,734 మెజార్టీతో బయటపడ్డారు.

మళ్లీ చక్రం తిప్పనున్న బాబు!

ఎన్డీయేలో ఇంకోసారి ముఖ్య భూమిక.. జాతీయ మీడియా విశ్లేషణలు



న్యూఢిల్లీ, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టీడీపీ కూటమిని ఘన విజయ పథంలో నడిపిన టీడీపీ అధినేత చంద్రబాబు పేరు ఇప్పుడు మరోసారి జాతీయ యవనికపై మార్మోగుతోంది. గతంలో 1996లో యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటు, ప్రధానమంత్రులుగా హెచ్‌డీ దేవెగౌడ, ఐకే గుజ్రాల్ నియామకాల్లో కీలక భూమిక పోషించిన ఆయన.. వాజపేయి హయాంలోనూ ఎన్డీయే కన్వీనర్‌గా చక్రం తిప్పిన వైనాన్ని జాతీయ మీడియా విశేషంగా ప్రస్తావిస్తోంది. 2014లోనూ ఎన్డీయేలో ఉన్నా.. ప్రత్యేక హోదాపై విభేదించి బయటకు వెళ్లిపోయిన వైనాన్ని గుర్తుచేస్తోంది. తిరిగి మొన్న ఎన్నికల ముంగిట రాష్ట్రంలో జనసేనతో కలిసి బీజేపీతో పొత్తు పెట్టుకోవడం.. 25 లోక్‌సభ స్థానాలకు గాను 21 చోట్ల కూటమి విజయం సాధించడం.. ఒడిసా తప్ప మిగతా దేశంలో బీజేపీ మెజారిటీ దారుణంగా పడిపోవడం.. 303 స్థానాల నుంచి 240 స్థానాలకు తగ్గిపోవడం.. సొంతంగా టీడీపీ 16 స్థానాలు సాధించిన నేపథ్యంలో చంద్రబాబు మద్దతు కీలకం కావడంతో బీజేపీ అగ్ర నేతలు ఆయనకు అధిక ప్రాధాన్యమివ్వక తప్పదని జాతీయ మీడియా అంటోంది. బుధవారం ఢిల్లీలో ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని.. కేంద్రంలో మూడోసారి మోదీ ప్రభుత్వ ఏర్పాటు, దాని సుస్థిరతకు ఆయన కీలకమని చెబుతోంది. సంకీర్ణ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయన.. ప్రస్తుత రాజకీయ పరిణామాల్లో ఎలాంటి పాత్ర పోషిస్తారనే అంశంపై రాజకీయ విశ్లేషకులు జాతీయ చానళ్లలో పలురకాలు విశ్లేషణలు చేస్తున్నారు. ఎన్‌డీటీవీ, సీఎన్ఎన్-న్యూస్ 18, రిపబ్లిక్ వంటి జాతీయ మీడియా సంస్థలు ఆయనపై బుధవారం ప్రత్యేక బులిటెన్లు ప్రసారం చేయడం విశేషం. కొత్త ప్రభుత్వంలో టీడీపీకి లోక్‌సభ స్పీకర్ పదవితో పాటు ఐదు మంత్రిపదవులు ఇవ్వాలని చంద్రబాబు కోరినట్లు ఎన్‌డీటీవీ పేర్కొంది. ప్రతి ముగ్గురు ఎంపీల్లో ఒకరికి కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని అడిగినట్లు తెలిపింది. ఎన్డీయేలో బీజేపీ తర్వాత 16 సీట్లతో అతిపెద్ద పార్టీ టీడీపీయే కావడంతో బీజేపీ పెద్దలు కూడా జాతీయ స్థాయిలో చంద్రబాబుకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

శిరసా నమామి!

నా జీవితంలో ఇంత అద్భుత ప్రజాతీర్పు చూడలేదు: చంద్రబాబు.. టీడీపీ, రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలి

- పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ చూపించారు
- కూటమికి 55 శాతానికిపైగా ఓట్లు
- అయితే ఓటువేసి ఊరుకోవడం కాదు మా తప్పొప్పులు చెప్పాలి:చంద్రబాబు



అమరావతి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): 'నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇంత అద్భుతమైన తీర్పు ఎప్పుడూ చూడలేదు. తెలుగుదేశం పార్టీ, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన తీర్పును ప్రజలు ఇచ్చారు. వారికి శిరసు వంచి నమస్కరిస్తున్నా..' అని టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. టీడీపీ ఆవిర్భవించాక జరిగిన తొలి ఎన్నికలో ఉమ్మడి రాష్ట్రంలో 202 సీట్లు వచ్చాయని, 1994 ఎన్నికల్లో ప్రతిపక్షానికి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా ప్రజలు తీర్పు ఇచ్చారని.. వాటన్నిటినీ మించిన తీర్పు ఈసారి వచ్చిందని అన్నారు. 'ఇందుకు కారణాలేమిటో నేను చెప్పనక్కర్లేదు. ప్రజలకు తెలుసు. రాష్ట్రంలో మాట్లాడే స్వేచ్ఛ లేదు. బతికే స్వేచ్ఛ లేదు. నేను ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో ముఖ్యమంత్రులను చూశాను. కానీ ఈ ఐదేళ్లలో చూసింది వేరు. ప్రతి రంగం, ప్రతి వ్యవస్థ నాశనమయ్యాయి. దీనిపై ప్రజలు తిరగబడ్డారు. ఎక్కడో అమెరికా నుంచి రూ.5 లక్షలు ఖర్చు పెట్టుకుని వచ్చి మరీ ఓట్లు వేశారు. హైదరాబాద్‌లో కూలి పనులు చేసుకొనే పేదలు తరలివచ్చారు. రాష్ట్రం నిలవాలి.. ప్రజలు గెలవాలని మేం ఇచ్చిన పిలుపునకు స్పందించారు. నాకిది పదో ఎన్నిక. నేను స్వయంగా ఎన్నో ఎన్నికలు నిర్వహించా. పార్టీలు, వ్యక్తులు అశాశ్వతం. ప్రజాస్వామ్యం శాశ్వతం. అదే నిరూపితమైంది. ఇప్పటివరకూ వచ్చిన వివరాల ప్రకారం మా కూటమికి 55 శాతానికి పైగా ఓట్లు వచ్చాయి. వైసీపీకి 39 శాతం ఓట్లు దక్కాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఒకప్పుడు భారీ మెజారిటీ అంటే చార్మినార్ కనిపించేది. 80-90 వేలు అక్కడ వచ్చేది. తర్వాత స్థానం కోసం కుప్పం, సిద్దిపేట పోటీపడేవి. ఈసారి ఎన్నికల్లో సునాయాసంగా అనేక నియోజకవర్గాల్లో మెజారిటీలు వేలకు వేలు దాటిపోయాయి. గాజువాక, భీమిలి, మంగళగిరిలో టీడీపీ అభ్యర్థులకు 90 వేలకు పైగా ఆధిక్యాలు వచ్చాయి. ఆయన పేర్కొన్నారు. పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ చూపించారని, ఇక నువ్వే వద్దని ప్రజలు జగన్‌కు చెప్పారని ఆయన వ్యాఖ్యానించారు. 'ప్రజలు కూడా ఓటు వేసి ఊరుకోవడం కాదు. మేమెలా పనిచేస్తున్నామో.. తప్పొప్పులు ఏమిటో మాకు నిత్యం చెప్పి నడిపించాలి' అని విజ్ఞప్తి చేశారు. టీడీపీ కేడర్ ఈ ఐదేళ్లలో నిద్రలేని రాత్రులు ఎన్నో గడిపారని చంద్రబాబు అన్నారు. 'మెడ మీద కత్తిపెట్టి జై జగన్ అనమంటే నిరాకరించి జై టీడీపీ అన్న తోట చంద్రయ్యను పల్నాడులో గొంతు కోసి కిరాతకంగా చంపారు. అటువంటి ఎందరో కార్యకర్తల త్యాగాల ఫలితమే ఈ తీర్పు' అని వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్‌కు కూడా ఇటువంటి వేధింపులు తప్పలేదని, విశాఖ వెళ్తే అక్కడ ఉండడానికి వీల్లేదంటూ నగర బహిష్కరణ చేశారని ధ్వజమెత్తారు. 'వీళ్ల దిగజారుడు అంతా ఇంతా కాదు. నిండు శాసనసభలో నా భార్యను అనరాని మాటలు అన్నారు. నా మీద క్లైమోర్ మైన్స్‌తో దాడి జరిగినప్పుడు కూడా నేను అంత బాధపడలేదు. కౌరవ సభను గౌరవ సభగా చేసే తిరిగి వస్తానని ప్రతిజ్ఞ చేసి వెళ్లాను. దానిని ప్రజలు తీర్చారు. నా గౌరవాన్ని నిలబెట్టిన ప్రజలకు నా ధన్యవాదాలు. ఎంతో కష్టపడి నిలబెట్టిన రాష్ట్రాన్ని పతనం చేశారు.. 30 సంవత్సరాలకు సరిపోను నష్టం చేశారు' అని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకూడదని పవన్ కల్యాణ్ ముందుకు వచ్చి కూటమి ఏర్పాటుకు బీజం వేశారని ఆయన ప్రశంసించారు. తమతో బీజేపీ కూడా చేరడంతో ముగ్గురం కలిసి ఏ భేషజాలు లేకుండా పనిచేశామని తెలిపారు. ప్రధాని మోదీ, అమిత్ షా, పురంధేశ్వరి, పవన్ సహా అందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. తాము ఎన్డీయేతోనే ఉన్నామని, కూటమి సమావేశానికి హాజరవుతున్నానని చెప్పారు.

బాబు నివాసం వద్ద జాతీయ చానళ్ల సందడి

జాతీయ టీవీ చానళ్ల ప్రతినిధులు బుధవారం ఉదయం చంద్రబాబు నివాసం వద్ద కిటకిటలాడారు. విలేకరుల సమావేశంలో వారంతా ఇండియా కూటమి, ఎన్డీయేపై ప్రశ్నలు సంధించే ప్రయత్నం చేశారు. కానీ ఆయన సమాధానం ఇవ్వలేదు. తాను ఢిల్లీ వెళ్తున్నానని, వచ్చిన తర్వాత మాట్లాడతానంటూ దాటవేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన కొందరు మీడియా ప్రతినిధులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ రాజకీయాల్లో మళ్లీ చంద్రబాబు పాత్ర పెరిగిందన్నారు. 'ప్రధాని పదవి, హోం మంత్రి పదవి తప్ప మరేది అడిగినా టీడీపీకి ఇవ్వడానికి బీజేపీ నాయకత్వం సిద్ధంగా ఉంది' అని ఒకరు వ్యాఖ్యానించారు.

బాబును అరెస్టు చేసిన.. తాడేపల్లి 'సిట్'కు తాళం

- కొల్లి రఘురామిరెడ్డి పోస్టులన్నీ తప్పించిన డీజీపీ

అమరావతి, జూన్ 5(ఆంధ్రజ్యోతి): చంద్రబాబును రాజకీయంగా వేధించడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తాడేపల్లిలోని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) కార్యాలయానికి తాళం పడింది. అడిషనల్ కమాండెంట్ బెటాలియన్స్ ప్రకాశ్ నేతృత్వంలోని బృందం బుధవారం ఇక్కడకు చేరుకుంది. కార్యాలయానికి సీలు వేసేందుకు డీఎస్పీ ధనుంజయ్ నిరాకరించారు. అక్నాలెడ్జ్ కావాలని అడగ్గా, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కలగజేసుకున్నారు. ఆయన ఆదేశంతో ప్రధాన ద్వారానికి సీల్ పడింది. తక్షణమే పోస్టులన్నీ వదిలేసి హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని సిట్ అధిపతి కొల్లి రఘురామిరెడ్డిని డీజీపీ గుప్తా ఆదేశించారు. దీంతో రఘురామిరెడ్డి డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేశారు. జగన్ హయాంలో ఏకకాలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, సిట్ అధిపతిగా ఉన్న కొల్లి రఘురామి రెడ్డి పనిచేశారు. వాస్తవానికి జగన్ అధికారంలోకి రాగానే చంద్రబాబును టార్గెట్ చేశారు. అసైన్డ్ భూముల కేసు పెట్టించారు. అమరావతి ప్రాంత అభివృద్ధిలో భాగంగా డిజైన్ చేసిన ఇన్నర్ రింగ్ రోడ్డులో అక్రమాలు జరిగాయంటూ మరో కేసు, రాష్ట్ర ప్రజలకు అతి తక్కువ ధరకు నెట్‌తోపాటు టీవీ చానెళ్లు ఇచ్చిన ఫైబర్ నెట్, నిరుద్యోగుల ఉపాధి కోసం నైపుణ్యం పెంచిన స్కిల్ డెవలప్‌మెంట్‌లోనూ అక్రమాలు జరిగాయంటూ అక్రమ కేసులు ఆయనపై పెట్టారు. వీటన్నింటికీ వైసీపీ ఖాకీగా పేరు ఉన్న కొల్లి రఘురామిరెడ్డిని ఎంపిక చేసుకుని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేశారు. చంద్రబాబుతో పాటు ఆయన కుటుంబ సభ్యులందరినీ 'సిట్' వేధించింది. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అర్ధరాత్రి నంద్యాలలో అరెస్టు చేసి రాజమహేంద్రవరం జైలులో 52రోజుల పాటు బంధించింది. మిగతా కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ తెచ్చుకోవడంతో 'సిట్' పని ఆగిపోయింది. తాజాగా ఎన్నికల్లో జగన్ పార్టీ ఓడిపోవడంతో ఎటువంటి అవకతవకలు జరగకుండా పోలీసుశాఖ సిట్ కార్యాలయానికి తాళం వేసింది.

మీ సేవలిక చాలు!

- త్వరగా సెలవుపై వెళ్లిపోండి
- సీఎస్ జవహర్‌రెడ్డికి సంకేతాలు
- ఎన్నికల ముందు జగన్ సర్కారుకు ఏకపక్షంగా పనిచేశారని విమర్శలు
- కొడుకుపై అవినీతి ఆరోపణలు
- బాబుతో సీఎస్, డీజీపీ, అధికారుల భేటీ



అమరావతి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు ఎదుర్కొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డిని పక్కన పెట్టాలని కొత్త ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. సెలవుపై వెళ్లాలని ఆయనకు సంకేతాలు పంపినట్లు సమాచారం. తాజాగా వెల్లడైన ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఫలితాల వెల్లడి తర్వాత ఆయనకు ఈ మేరకు సంకేతాలు అందినట్లు చెబుతున్నారు. జగన్ ప్రభుత్వంలో ఆయన ఏకపక్షంగా పనిచేయడంతో పాటు తీవ్ర ఆరోపణలు రావడం ఇందుకు కారణమని తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రధాన కార్యదర్శిగా జవహర్ రెడ్డి ఉండటాన్ని అప్పటి ప్రధాన ప్రతిపక్షం టీడీపీ వ్యతిరేకించింది. ఆయనను బదిలీ చేయాలని కోరుతూ ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తులు పంపింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం వైసీపీకి మేలు కలిగేలా ఆయన నిర్ణయాలు తీసుకొంటున్నారని ఆ పార్టీ ఫిర్యాదులు చేసింది. ముఖ్యమంత్రి ఏనాడో బటన్ నొక్కిన పథకాలకు సరిగ్గా పోలింగ్ ముందు లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు విడుదల చేయాలని అధికార యంత్రాంగం చూడటం కూడా ప్రతిపక్ష పార్టీల విమర్శలకు దారితీసింది. చివరకు ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని పంపిణీని నిలిపివేయించింది. ఇక విశాఖ చుట్టుపక్కల ఎసైన్‌మెంట్ భూములను జవహర్ రెడ్డి కుమారుడు అక్రమంగా కొనుగోలు చేశారని జనసేన, టీడీపీలు బహిరంగంగా ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఆయనను సీఎస్‌గాకొనసాగించడం వాంఛనీయం కాదని టీడీపీ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసే నాటికే తప్పుకొని సెలవుపై వెళ్తే బాగుంటుందని ఆయనకు సమాచారం పంపారని ప్రచారం జరుగుతోంది.

చంద్రబాబుతో అధికారుల భేటీ

బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో జవహర్ రెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబును ఆయన నివాసంలో కలిశారు. ఆయన కలిసిన సమయంలో చంద్రబాబు ముభావంగా ఉన్నట్లు సమాచారం. డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, జవహర్ రెడ్డి, మరి కొందరు అధికారులు చంద్రబాబు నివాసానికి వెళ్లారు. చంద్రబాబు మొదట డీజీపీని పిలిపించి కొద్దిసేపు మాట్లాడారు. ఆయన వెళ్లిపోయిన తర్వాత జవహర్ రెడ్డి సహా ఐఏఎస్ అధికారులు అందరినీ ఒకేసారి తన గదిలోకి పిలిపించారు. వారంతా ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చారు. జవహర్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చే సమయంలో చంద్రబాబు ఎలాంటి ప్రతిస్పందనా వ్యక్తం చేయకుండా ముభావంగా ఉన్నారు. కొన్ని విషయాలు వివరించాల్సి ఉందని జవహర్ రెడ్డి చెప్పగా, ఇప్పుడేమీ అవసరం లేదని చంద్రబాబు బదులిచ్చారు. ఈ సంభాషణంతా రెండు నిమిషాల్లోనే ముగిసింది. చంద్రబాబు లేచి నిలబడటంతో వారంతా కూడా లేచి ఆయన గదిలో నుంచి బయటకు వచ్చేశారు.

వైసీపీలో కలకలం

జగన్ వల్లే ఈ ఘోర పరాజయం.. ఎమ్మెల్యేలు, ఎంపీలను పట్టించుకోలేదు

- సంక్షేమం తానే కనిపెట్టినట్లు గొప్ప
- ఓడిన అభ్యర్థుల్లో అంతర్మథనం
- కోటరీ, జగన్‌పై మండిపాటు
- నేరుగా ధ్వజమెత్తిన జక్కంపూడి
- ఇతర అభ్యర్థులదీ అదే పరిస్థితి
- తాడేపల్లి వైపు వచ్చేందుకు విముఖత

(అమరావతి - ఆంధ్రజ్యోతి)



సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాభవానికి జగన్, ఆయన చుట్టూ ఉన్న కోటరీ, సీఎం కార్యాలయ అధికారులే కారణమని ఓటమిపాలైన వైసీపీ అభ్యర్థులు రగిలిపోతున్నారు. కొందరు సీఎంవోను తప్పుపడుతుండగా... మరి కొందరు జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలే ఈ దుస్థితి కారణమని నేరుగా మండిపడుతున్నారు. మంగళవారం జక్కంపూడి రాజా నేరుగా సీఎం మాజీ కార్యదర్శి ధనుంజయరెడ్డిపైనే ధ్వజమెత్తారు. మరోవైపు... వైసీపీ ముఖ్యనేతలెవరూ తాడేపల్లి వైపు చూడడంలేదు. చివరికి... గెలుపొందిన పది మంది అభ్యర్థులు కూడా జగన్‌ను మర్యాదపూర్వకంగా కలవలేదు. 'వైనాట్ 175' అంటూ బీరాలు పలికిన జగన్ మాటలు నమ్మి ఘోరంగా మోసపోయామని... కోట్లు ఖర్చు చేసి కోలుకోలేనంతగా దెబ్బతిన్నామని వాపోతున్నారు. "డబ్బులు ఇచ్చినా అప్యాయతలు ఏమయ్యాయో! అభిమానం ఏమైందో' అంటూ నాటకీయ స్వరంతో జగన్ జనంపైనే నిందలు వేయడాన్ని ఉత్తరాంధ్రకు చెందిన ఒక సీనియర్ నాయకుడు, తాజా మాజీ మంత్రి తప్పుబట్టారు. ఈ పరిస్థితికి కారణం జగనే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానేపార్టీ క్యాడర్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఆయనకు చెప్పే అవకాశమే ఇవ్వలేదు" అని మండిపడ్డారు. ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య వారధిలా ఉండాల్సిన ఎమ్మెల్యేలకు జగన్ విలువే ఇవ్వలేదని కొందరు మాజీలు వాపోయారు. "ఎమ్మెల్యేలు, ఎంపీలను జగన్ ఏనాడూ పిలిచి మాట్లాడలేదు. ఐప్యాక్ బృందానికి ఇచ్చిన విలువ కూడా ఎమ్మెల్యేలకు ఇవ్వలేదు" అని ఒక అభ్యర్థి పేర్కొన్నారు. 'సంక్షేమ పథకాలు అమలు చేస్తే వాటంతట అవే ఓట్లు పడతాయని జగన్ భావించారు. సంక్షేమ పథకాలు ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ జమానా నుంచే అందుతున్నాయి.అయినా.. ఇవన్నీ తానే కొత్తగా అమలు చేస్తున్నట్లుగా జగన్ చెప్పుకొన్నారు. ఈ మాటలను జనం పట్టించుకోలేదు" అని కోస్తాలో ఓడిన వైసీపీ అభ్యర్థి ఒకరు అభిప్రాయపడ్డారు. జగన్ మాటలకు ప్రజలు స్పందించలేదంటే.. అసలు తమను పట్టించుకోలేదని అర్థమని వైసీపీ ముఖ్య నేత వ్యాఖ్యానించారు.

శాసనసభా పక్ష సమావేశం ఎప్పుడు?

ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి కాస్తా ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డిగా మారిపోయాక.. శాసనసభాపక్ష సమావేశం నిర్వహించడంపై పార్టీలో పెద్దగా ఆసక్తి కూడా కనిపించడం లేదు. కార్యాలయంలో వ్యక్తిగత సలహాదారులు తప్ప నేతల సందడే లేదు. శాసనసభా పక్ష సమావేశంపై గురువారం నిర్ణయం తీసుకునే వీలుందని పార్టీ నేతలు చెబుతున్నారు.

వైసీపీని నమ్మి.. నట్టేట మునిగి..!

- బెట్టింగ్‌ల్లో భారీగా నష్టపోయిన అభిమానులు
- అప్పులు చేసి మరీ భారీగా బెట్టింగులు
- ఓటమితో తీవ్ర నష్టం... అప్పులపాలై కొందరు ఆత్మహత్యలు

అమరావతి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో విజయంపై ఓట్ల లెక్కింపునకు ముందు రోజు కూడా వైసీపీ అధినాయకత్వం పూర్తి ధీమాగా ఉంది. ఈ సారి కూడా గెలుపు తమదేనని నమ్మకంగా చెప్పింది. నాయకత్వం ఇంత నమ్మకంగా చెబుతుంటే ఇక మనకు తిరుగేలేదని నమ్మిన వైసీపీ అభిమానులు భారీగా బెట్టింగులు పెట్టారు. అప్పులు తెచ్చి, ఆస్తులు తాకట్టు పెట్టి మరీ లక్షల్లో పందేలు కాశారు. కానీ.. ఫలితాల్లో సీన్ రివర్స్ అయింది. జగన్ నేతృత్వంలోని వైసీపీ చిత్తుగా ఓడిపోయింది. వైసీపీపై పందేలు కాసిన అభిమానులు ఘోరంగా నష్టపోయారు. కొన్నిచోట్ల కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణం ప్రకాశ్‌నగర్‌కు చెందిన బిక్కిన సురేశ్ (30) అనే వ్యక్తి వైసీపీ గెలుస్తుందని రూ.30 లక్షల వరకూ పందెం కాశాడు. ఈ మొత్తం పోవడంతో బుధవారం తెల్లవారుజామున ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

పందెం సొమ్ముతో పరార్..

పల్నాడు జిల్లా రొంపిచర్లలో వైసీపీ, టీడీపీ పార్టీల తరఫున భారీ సంఖ్యలో పందేలు సాగాయి. ఈ నేపథ్యంలో స్థానిక చెరువు కట్ట సెంటర్‌లో ఓ వ్యక్తిని మధ్యవర్తిగా ఎంపిక చేసుకుని అతని వద్ద సుమారు రూ.1.50 కోట్ల మేర నగదును ఉంచారు. ఫలితాలు వెలువడిన అనంతరం పందేలు కాసిన వ్యక్తులు సదరు వ్యక్తి వద్దకు వెళ్లగా.. అప్పటికే ఆయన కుటుంబ సభ్యులతో కలిసి నగదుతో ఉడాయించినట్లు తెలిసి అవాక్కయ్యారు. అలాగే గుంటూరు నగరంలో ఇలాగే రూ.50 లక్షలు పందెం కాసిన వ్యక్తి ఫలితాల తర్వాత అదృశ్యమమ్యాడు. అయితే ఆయన ఆత్మహత్య చేసుకొన్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అప్పు ఇచ్చిన వాళ్లు ఇది నిజమా.. కాదా అని ఆరా తీస్తున్నారు. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం రేగడికొత్తూరుకు చెందిన వైసీపీ నాయకుడు పందెం డబ్బులతో పారిపోయినట్లు సమాచారం. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఇరువర్గాల డబ్బులతో పరారయ్యాడా, టీడీపీ వారి సొమ్ముతో మాత్రమే పరారయ్యాడా అన్నది తెలియరాలేదు.

జగన్ కేసుల్లో విచారణ వేగవంతం!

(మొదటిపేజీ తరువాయి)

నిర్దీత గడువు విధించినా చివరి తేదీన తీర్పు వెలువడలేదని రికార్డు చేసింది. ఈ కేసుల్లో 2023 నవంబరు 24 తర్వాత ఎలాంటి తీర్పులు వెలువడలేదని పేర్కొంది. ప్రజాప్రతినిధుల కేసులను వేగవంతంగా విచారించడానికి సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను ఆయా ప్రత్యేక కోర్టులకు (సీబీఐ కోర్టు సహా) పంపాలని రిజిస్ట్రీకి బుధవారం స్పష్టంచేసింది. ఇవి తమ ఆదేశాలు కాదని.. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలుగా గుర్తుంచుకోవాలని హెచ్చరిక స్వరంతో పేర్కొంది. అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాల మేరకు తాము కేవలం ప్రజాప్రతినిధుల కేసుల విచారణను పర్యవేక్షిస్తున్నామని వ్యాఖ్యానించింది. కేసులు వేగంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. హైకోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో నాంపల్లి సీబీఐ కోర్టులో ఉన్న జగన్ అక్రమాస్తుల కేసుల్లో విచారణ వేగవంతమయ్యే అవకాశం ఏర్పడిందని న్యాయనిపుణులు పేర్కొంటున్నారు. అలాగే ప్రస్తుతం జగన్ ముఖ్యమంత్రిగా లేరు కాబట్టి విచారణకు ప్రత్యక్షంగా హాజరుకావాల్సిన అవసరం ఉంటుందా అనే అంశంపైనా చర్చ మొదలైంది. సీబీఐ వేగంగా స్పందించే తీరుపై ఇది ఆధారపడి ఉంటుంది. మరోవైపు, తెలంగాణలో ప్రజాప్రతినిధులపై ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్న అంశంపై హైకోర్టుకు రిజిస్ట్రీ ఓ నివేదికను సమర్పించింది. దాని ప్రకారం ఎంపీ, ఎమ్మెల్యేలకు సంబంధించి కొత్తగా 143 కేసులు ఆయా కోర్టుల్లో నమోదయ్యాయి. దీంతో పెండెన్సీ సంఖ్య 258కి పెరిగింది. వీటిలో 235 కేసుల్లో నిందితులకు సమన్లు జారీ అయ్యాయి. అందులో కేవలం రెండు కేసుల్లో మాత్రమే పోలీసులు నిందితులను కోర్టుల ఎదుట ప్రవేశపెట్టగలిగారు.

వివేకా హత్య కేసు సీబీఐ కోర్టులోనే

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు సైతం సుప్రీంకోర్టు ఆదేశాలతో కడప కోర్టు నుంచి నాంపల్లి సీబీఐ కోర్టుకు బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఇందులో ఎంపీ అవినాశ్‌రెడ్డి నిందితుడిగా ఉన్న నేపథ్యంలో దీనిని సైతం ప్రజాప్రతినిధుల కేసుగానే పరిగణించాల్సి ఉంటుంది. సుప్రీం మార్గదర్శకాల ప్రకారం.. మరణశిక్ష లేదా జీవిత ఖైదు పడే అవకాశం ఉన్న ఎంపీ, ఎమ్మెల్యేల క్రిమినల్ కేసులకు అత్యంత లేదా మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్షపడే కేసులకు ఆ తర్వాత ప్రాధాన్యమివ్వాలి. అరుదైన లేదా తప్పనిసరి సందర్భాల్లో మాత్రమే కేసు విచారణను వాయిదా వేయాల్సి ఉంటుంది. ఇలా ఏ కోణంలో చూసినా ఈ కేసులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది.



జగన్ కేసుల విచారణ 19కి వాయిదా

జగన్ అక్రమాస్తులకు సంబంధించిన కేసులు బుధవారం సీబీఐ కోర్టు ఎదుట మరోసారి విచారణకు వచ్చాయి. నిందితుల తరఫు న్యాయవాదులు సమయం కోరడంతో న్యాయమూర్తి టీ రఘురాం విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు. డిశ్చార్జి పిటిషన్లలో వాదనలు వినిపించడానికి సిద్ధంగా ఉండాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులకు ఆదేశాలు జారీ చేశారు.

ఏపీలో గెలుపొందిన లోక్‌సభ అభ్యర్థులు వీరే..

నియోజకవర్గం	అభ్యర్థి	మెజారిటీ
1.అరకు(ఎస్టీ)	గుమ్మా తనూజా రాణి	50,580
2. శ్రీకాకుళం	రామ్మోహన్‌నాయుడు	3,27,901
3. విజయనగరం	కలిశెట్టి అప్పలనాయుడు	2,49,351
4. విశాఖపట్నం	మతుకుమల్లి శ్రీభరత్	5,04,247
5. అనకాపల్లి	సీఎం రమేశ్	2,96,530
6. కాకినాడ	టి.ఉదయ్‌శ్రీనివాస్	2,29,491
7. అమలాపురం(ఎస్సీ)	గంటి హరీశ్ మాధుర్	3,42,196
8. రాజమండ్రి	దగ్గుబాటి పురందేశ్వరి	2,39,139
9. నరసాపురం	బిహెచ్.శ్రీనివాస్ వర్మ	2,76,802
10. ఏలూరు	పుట్టా మహేశ్ యాదవ్	1,81,857
11. మచిలీపట్నం	వల్లభనేని బాలశౌరి	2,23,179
12. విజయవాడ	కేశినేని శివనాథ్	2,82,085
13. గుంటూరు	పెమ్మసాని చంద్రశేఖర్	3,44,695
14.నరసరావుపేట	లావు శ్రీకృష్ణదేవరాయలు	1,59,729
15. బాపట్ల(ఎస్సీ)	టి.కృష్ణప్రసాద్	2,08,031
16. ఒంగోలు	మాగుంట శ్రీనివాసులరెడ్డి	48,911
17. నంద్యాల	బైరెడ్డి శబరి	1,11,975
18. కర్నూలు	బి.నాగరాజు	1,11,298
19. అనంతపురం	అంబికా లక్ష్మీనారాయణ	1,88,555
20. హిందూపురం	బీకే పార్థసారథి	1,32,427
21. కడప	వై.యస్.అవినాశ్ రెడ్డి	62,695
22. నెల్లూరు	వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి	2,45,902
23. తిరుపతి (ఎస్సీ)	మద్దిల గురుమూర్తి	14,569
24. రాజంపేట	పి.మిథున్‌రెడ్డి	76,071
25. చిత్తూరు (ఎస్సీ)	దగ్గుమళ్ల ప్రసాదరావు	2,20,479

తెలంగాణ తల్లి ఉత్సవం

- ఇకపై ఏటా డిసెంబరు 9న నిర్వహణ: సీఎం రేవంత్
- ఈ ఏడాది ఆ రోజున తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- సోనియాగాంధీని ఆహ్వానిస్తామన్న సీఎం

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతీ ఏడాది డిసెంబరు 9న సచివాలయం సహా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 'తెలంగాణ తల్లి ఉత్సవం' నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రకటించారు. ఇందులో భాగంగా వచ్చే డిసెంబరు 9న సచివాలయంలో నిర్వహించే కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని ఆహ్వానిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉత్సవంలో భాగంగా సచివాలయంలో ఆ రోజు సోనియాగాంధీ చేతుల మీదుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఆయన వివరించారు. అయితే, తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర చిహ్నంపై ప్రభుత్వం ఇటీవల అఖిలపక్ష సమావేశాన్ని కూడా నిర్వహించింది. మార్పులు చేసిన చిహ్నం, విగ్రహ రూపం, రాష్ట్ర గీతాన్ని ఈ నెల 2న రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డి తొలుత అనుకున్నారు. కానీ, రాష్ట్ర చిహ్నం విషయంలో బీఆర్ఎస్ నేతలు, ఇతర ప్రముఖులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పునరాలోచనలో పడ్డ ప్రభుత్వం జూన్ 2న రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను మాత్రమే ఆవిష్కరించింది. రాష్ట్ర చిహ్నం విషయమై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటించారు. ఇదే సందర్భంలో తెలంగాణ తల్లి విగ్రహ రూపంపైనా చర్చించే అవకాశాలున్నాయి. డిసెంబరు 9న ఆవిష్కరించే తెలంగాణ తల్లి విగ్రహం కొన్ని మార్పులతో కొత్త రూపంతో ఉండనుందని తెలుస్తోంది.

'మాదిగల జన సభ' పోస్టర్ ఆవిష్కరణ

- రేపు 'మాదిగల జనసభ': పిడమర్తి రవి

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): 'మాదిగల జనసభ' పోస్టర్‌ను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి అధ్యక్షతన బుధవారం మాదిగల జనసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ.. మాదిగలకు 12శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా అన్ని జిల్లా కేంద్రాల్లో జూన్ 7 నుంచి జరుగనున్న మాదిగల జనసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

'మొగిలయ్య'కు మెరుగైన చికిత్స అందించాలి

- అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బలగం సినిమాలో నటించి ప్రజల ఆదరాభిమానాలు సంపాదించుకున్న నటుడు, బుడగ జంగాల కళాకారుడు బలగం మొగిలయ్య తీవ్ర అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి దామోదర రాజనర్సింహ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మొగిలయ్య ఆరోగ్య పరిస్థితిపై వరంగల్ జిల్లా వైద్య శాఖ అధికారులతో మంత్రి మాట్లాడారు. మంత్రి ఆదేశాలతో వరంగల్‌లోని సంరక్ష ఆసుపత్రిలో జిల్లా అధికారులు మొగిలయ్యకు డయాలసిస్ చికిత్స అందిస్తున్నారు. అలాగే అవసరమైన మందులను కూడా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అందించారు.

నేటి నుంచి 19 వరకు బడిబాట

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గురువారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు బుధవారం విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం పాల్గొనే అవకాశం ఉంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. బడిబాటలో భాగంగా 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న బాలికల కోసం చైల్డ్ ఎడ్యుకేషన్ పేరిట ప్రత్యేక కార్యక్రమం, 18న చెట్ల పెంపకం, క్లాస్‌రూంలో డిజిటలైజేషన్‌పై కార్యక్రమం ఏర్పాటు చేస్తారు. 19వ తేదీన విద్యార్థులకు స్పోర్ట్స్ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మరోవైపు పాఠశాలలు ప్రారంభమయ్యే జూన్ 12వ తేదీ నాటికి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫామ్‌లను సిద్ధంగా ఉంచాలని అధికారులు నిర్ణయించారు.

కలెక్టరేట్లలోని స్టోరేజీ కేంద్రాలకు ఈవీఎంలు

హైదరాబాద్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): తాజా లోక్‌సభ ఎన్నికల్లో వినియోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) స్టోరేజీ కేంద్రాలకు చేరిపోయాయి. ఈవీఎం బ్యాలెట్ యూనిట్, ఈవీఎం కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్‌లను బాక్సుల్లో భద్రపరచి మళ్లీ ఎన్నికల వరకు సురక్షితంగా ఉంచనున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిశాక బుధవారం ఉదయం వరకు ఒక్కో కౌంటింగ్ కేంద్రం నుంచి సంబంధిత అధికారులు భద్రతా ఏర్పాట్ల మధ్య ఈవీఎంలను తరలించారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలు, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కోసం ఎన్నికల విభాగం 44,906 ఈవీఎం కంట్రోల్ యూనిట్లు, 1,09,941 బ్యాలెట్ యూనిట్లు, 50,135 వీవీప్యాట్‌లను వినియోగించినట్లు తెలుస్తోంది. లెక్కింపు తర్వాత వీటన్నింటినీ 33 జిల్లాల కలెక్టరేట్‌లలోని స్టోరేజీ కేంద్రాలకు, అవి లేనిచోట భద్రతా కేంద్రాలకు చేర్చారు.

మొక్కలు నాటిన మంత్రులు పొన్నం, సీతక్క

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం తన నివాసంలో, మంత్రి సీతక్క ప్రజాభవన్‌లో, కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి గాంధీభవన్ ఆవరణలో మొక్కలు నాటారు. భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి పౌరుడూ విధిగా మొక్కలు నాటాలని పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. గ్లోబల్ వార్మింగ్ నుంచి పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సీతక్క కోరారు. పర్యావరణంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు.

అనర్హత పిటిషన్లు ఏ దశలో ఉన్నాయో చెప్పండి

- అడ్వకేట్ జనరల్‌కు హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద దాఖలు చేసిన అనర్హత పిటిషన్లు ఏ దశలో ఉన్నాయో చెప్పాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. ప్రస్తుత పరిస్థితి ఏంటో వివరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. తదుపరి విచారణ 10వ తేదీకి వాయిదా పడింది.



నీట్‌లో శ్రీచైతన్య సరికొత్త రికార్డు

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): నీట్ ఫలితాల్లో తమ విద్యార్థులు సరికొత్త రికార్డును నెలకొల్పారని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి 720కి 720 మార్కులతో ఓపెన్ కేటగిరిలో 9 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులను సాధించినట్టు ఆమె చెప్పారు. 9 మంది 720 మార్కులు, 30 మంది 715 కు పైగా, 57 మంది 710 కి పైగా, 132 మంది 700 కు పైగా, 852 మంది 650 కు పైగా మార్కులు సాధించి సత్తా చాటారని వివరించారు. అలాగే ఈ ఏడాది నీట్‌లో 22 వేల మంది విజయం సాధించడంతో పాటు, 9,512 మందికి పైగా మంది డాక్టర్లు కావడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. నీట్‌లో తమ విద్యార్థులు చూపిన అసాధారణ ప్రతిభకు గర్విస్తున్నట్లు సుష్మ తెలిపారు.

నడుచుకోండి

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ.. ఆత్మప్రబోధానుసారం

(మొదటిపేజీ తరువాయి)

అర్థమవుతుందన్నారు. కేసీఆర్ 2001లో టీడీపీకి రాజీనామా చేసి.. పోటీ చేసిన దగ్గర్నుంచి 2023 అసెంబ్లీ ఎన్నికల వరకూ సిద్దిపేటలో బీఆర్ఎస్‌కు ఏనాడూ 30 వేల కన్నా తక్కువ మెజారిటీ రాలేదని రేవంత్ పేర్కొన్నారు. లక్ష ఓట్ల మెజారిటీ వచ్చిన సందర్భం కూడా ఉందన్నారు. కానీ, తాజా లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థికి సిద్దిపేట సెగ్మెంట్‌లో కేవలం 2500 ఓట్ల మెజారిటీ మాత్రమే వచ్చిందని తెలిపారు. సిద్దిపేటలో వెంకట్రామిరెడ్డికి 65 వేల ఓట్లు వస్తే.. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావుకు 62,500 ఓట్ల వరకు వచ్చాయని పేర్కొన్నారు.

సిద్దిపేట సెగ్మెంట్ వల్లే ఓడాం..

హరీశ్‌రావు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థికి మెజారిటీ తగ్గడం వల్లే మెదక్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ ఓటమిపాలైందని రేవంత్ అన్నారు. సిద్దిపేటలో బీఆర్ఎస్.. వారి ఓట్లను బీజేపీ అభ్యర్థికి బదిలీ చేయడం ద్వారా బలహీన వర్గానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న వెంకట్రామిరెడ్డిని కూడా మోసం చేశారని అన్నారు. 2003 అసెంబ్లీ ఎన్నికల్లో 37.5 శాతం ఓట్లు తెచ్చుకున్న బీఆర్ఎస్.. ఈ లోక్‌సభ ఎన్నికల్లో 16.5 శాతానికి పడిపోయిందని, దాదాపు 22 శాతం ఓట్లను బీజేపీకి బదిలీ చేసిందని అన్నారు. దీంతో.. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 13 శాతం ఓట్లు సాధించిన బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది సీట్లు వచ్చాయన్నారు. 39 ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్‌కు.. ఈ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్లలో మాత్రమే మెజారిటీ దక్కిందని తెలిపారు. బీఆర్ఎస్ పుట్టినప్పటి నుంచి ఆ పార్టీకి పార్లమెంటులో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని రేవంత్ గుర్తు చేశారు. ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేల ఆత్మగౌరవాన్ని కేసీఆర్ బీజేపీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. "ఫీనిక్స్ పక్షిలా బూడిద నుంచి మళ్లీ పుడతామని కేటీఆర్ అంటున్నారు. కానీ, బూడిద నుంచి మళ్లీ పుట్టేదేమీ లేదు. ఆ బూడిదను తీసుకెళ్లి వాళ్ల నాయన కేసీఆర్‌కు, బావ హరీశ్‌రావు ముఖాలకు పూస్తే కథ సుఖాంతమవుతది" అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. ఆరు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంపై, పార్టీ నాయకత్వంపై బీఆర్ఎస్ వాళ్లు ఎన్నెన్నో ఆరోపణలు చేశారని, చివరికి ప్రజలు ఈ ఎన్నికల్లో వారికి గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొట్టాలనే కుట్రతో వ్యవహరిస్తే ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారనే దానికి ఇది నిదర్శనమన్నారు. "ప్రధాన ప్రతిపక్షనేత అయి ఉండి.. రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొకుండా ప్రజాస్వామిక వ్యవస్థను కేసీఆర్ అవమానిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నరు. ఇప్పటికైనా వారి వ్యవహార శైలి మార్చుకోవాలి. ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించాలి" అని రేవంత్ సూచించారు.

కేసీఆర్ రాజకీయ జూదగాడు..

కేసీఆర్ ఒక రాజకీయ జూదగాడు అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. రాజకీయ ముఖచిత్రంపై కేసీఆర్ ఉన్నంతకాలం కుట్రలు, కుతంత్రాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. అయితే మహారాష్ట్రలో ఈ కుట్రలు, కుతంత్రాలతోనే శివసేన, ఎన్సీపీలను చీల్చిన మోదీ.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాననుకున్నారని, కానీ.. లోక్‌సభ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ప్రజల తిరస్కారానికి గురయ్యారన్నారు. తెలంగాణలోనూ మోదీ ఇదే రకమైన ప్రయోగం చేస్తారా లేదా అన్నది చూడాలన్నారు. "ప్రపంచంలోనే అత్యంత అవినీతిపరుడు కేసీఆర్, ఆయన కుటుంబమని ఆరోపణలు చేసిన బీజేపీ.. వారితో ఎలా జట్టు కడుతుందన్నదీ ఆ పార్టీ నేతలు ప్రజలకు చెప్పాలి. వీటన్నింటినీ విశ్లేషించడానికి సమయం పడుతుంది" అని రేవంత్ అన్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలను ఉగాది పచ్చడిలా స్వీకరిస్తానన్నారు. పార్టీకి సంతోషకరమైన ఫలితాలు వచ్చినట్లుగానే భావిస్తున్నామని చెప్పారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 39.5 శాతం ఓట్లు వచ్చాయని, ఇప్పుడు 41 శాతం వచ్చాయని వివరించారు. ఈ ఎన్నికలను తమ వంద రోజుల పాలనకు రెఫరెండంగా భావించి తీర్పు ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రజలను కోరానని, దానిని స్వీకరించిన ప్రజలు.. 8 సీట్లు ఇచ్చారని తెలిపారు. తమ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. సీఎంగా, పీసీసీ అధ్యక్షుడిగా రాష్ట్రంలో ఏ సీటు గెలిచినా, ఏ సీటు ఓడినా బాధ్యత తనదేనన్నారు. ఇప్పటిదాకా రోజుకు 18గంటలు పని చేస్తున్న తాము మరో రెండు గంటలు అదనంగా పని చేసి ప్రజల్ని మెప్పించే ప్రయత్నం చేస్తామన్నారు.



బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అభినందిస్తున్న టీపీసీసీ కార్యవర్గ సభ్యులు

సీఎంకు టీపీసీసీ అభినందన

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఫలితాలపై టీపీసీసీ కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, హర్కార వేణుగోపాల్, వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఈరవత్రి అనిల్ తదితరులు సీఎం రేవంత్‌ను కలిసి అభినందనలు తెలిపారు. రేవంత్ కృషి ఫలితంగానే 8 సీట్లు వచ్చాయంటూ కొనియాడారు. భువనగిరి ఎంపీగా గెలిచిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, వరంగల్ ఎంపీగా గెలిచిన కడియం కావ్య..రేవంత్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఏపీతో సమస్యలు పరిష్కరించుకుంటాం..

ఏపీలో ఏ ప్రభుత్వం ఏర్పడినా స్నేహపూర్వక వాతావరణంలో చర్చించి సమస్యలను పరిష్కరించుకుంటామని రేవంత్ అన్నారు. ఉమ్మడి రాజధాని అంశం చట్టపరంగానే పరిష్కారమైపోయిందని, ఇప్పుడు హైదరాబాద్.. తెలంగాణకు మాత్రమే రాజధాని అని పేర్కొన్నారు. ఆస్తులు, నీటి పంపకాలపై తప్పకుండా చర్చించుకుంటామని, ఇందులో తమకు బేషజాలేమీ లేవని స్పష్టంచేశారు. ఇక ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటులో అప్పటి ప్రధాని చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నామని రాహుల్‌గాంధీ విస్పష్టంగా చెప్పారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అదేమీ ఎన్నికల హామీ కాదని, చట్టబద్ధతతో కూడిన హామీ అని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏపీ ప్రభుత్వం ఆహ్వానిస్తే.. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, ఇది వ్యక్తిగా తాను తీసుకునే నిర్ణయం కాదని అన్నారు.

మోదీని ప్రజలు తిరస్కరించారు

లోక్‌సభ ఎన్నికల్లో మోదీ గ్యారెంటీని ప్రజలు తిరస్కరించారని, ఆయన మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదని రేవంత్‌రెడ్డి అన్నారు. "పార్టీ మేనిఫెస్టో, పది మంది నాయకుల ఫొటోలతో 2014 ఎన్నికలకు బీజేపీ వెళ్తే 273 సీట్లు వచ్చాయి. 2019లోనూ ముగ్గురు, నలుగురు నేతల ఫొటోలు, మేనిఫెస్టోతో వెళ్తే 303 సీట్లు వచ్చాయి. కానీ, 2024 ఎన్నికల్లో పార్టీని, ఆ పార్టీలోని ఇతర నాయకత్వాలను పక్కన పెట్టి.. మోదీ గ్యారెంటీ పేరుతో ప్రజల దగ్గరికి వెళ్లారు. దీంతో 303 సీట్ల నుంచి 240 సీట్లకు పడిపోయింది. మోదీ గ్యారెంటీని దేశ ప్రజలు తిరస్కరించారు" అని రేవంత్ అన్నారు. రాజకీయాల్లో ఆదర్శంగా ఉండాల్సిన మోదీ.. స్వయంగా తప్పుకొంటే గౌరవం దక్కుతుందని, లేదంటే ప్రజల తీర్పును గౌరవించి.. బీజేపీనే ఆయనతో రాజీనామా చేయించాలని సూచించారు. రాముడి పేరుతో ఓట్లు యాచించడాన్ని ఆ రాముడు కూడా క్షమించలేదని, అందుకే అయోధ్య ఉన్న నియోజకవర్గం ఫైజాబాద్‌లోనూ బీజేపీ ఓడిందని అన్నారు.



రోడ్ల నిర్మాణంలో అలసత్వం వద్దు

- పనులు చేపట్టి.. పూర్తి చేయాలి
- 4 టిమ్స్ పనుల్లో వేగం పెంచండి
- సమీక్షలో మంత్రి కోమటిరెడ్డి ఆదేశం
- సచివాలయంలో పార్కింగ్‌పైనా చర్చ
- వెంటనే టెండర్లు పిలవాలని ఆదేశం

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్లలో రోడ్ల నిర్మాణం జరగకపోవడం వలన రోడ్లు అధ్వాన్నంగా మారి.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వరుసగా ఎన్నికల కోడ్‌లు రావడంతో పనులన్నీ పెండింగ్‌లో ఉండిపోయాయన్నారు. ఇకపై రోడ్ల నిర్మాణంలో అలసత్వం వహించొద్దని, పనులను వెంటనే ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సచివాలయంలో ఆ శాఖ కార్యదర్శి విజయేందిర బోయి సహా అధికారులతో బుధవారం మంత్రి సమీక్షించారు. రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు 24 గంటలు పనిచేసేలా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్‌కు నాలుగువైపులా రూ.5వేల కోట్లతో నిర్మిస్తున్న 4 టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణ పురోగతిని ఆరా తీశారు. నిధుల కొరత లేకపోయినప్పటికీ పనుల్లో జాప్యం జరగడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఉస్మానియా, నిమ్స్, గాంధీ ఆస్పత్రులకు రోగుల తాకిడి ఎక్కువగా ఉందని, కొత్త ఆసుపత్రుల్లో సగం అంతస్తులనైనా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.2వేల కోట్లతో చేపట్టిన సీఆర్ఐఎఫ్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాగా, అమెరికన్ తెలుగు అసోసియేషన్ కార్యక్రమం సహా వివిధ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గురువారం తాను అమెరికా వెళ్తున్నానని, ఆరు రోజులు అక్కడే ఉంటానని మంత్రి తెలిపారు. తిరిగి వచ్చేసరికి పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

సచివాలయంలో పార్కింగ్‌పై చర్చ

సచివాలయంలో పార్కింగ్, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంపై ఆరా తీసిన మంత్రి కోమటిరెడ్డి.. పార్కింగ్ షెడ్స్ లేకుండా ప్లాన్‌కు ఎలా అనుమతిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, ఉద్యోగులు సహా ఇతరత్రా వాహనాల డ్రైవర్లకు టాయిలెట్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆదేశించారు. సచివాలయంలో పార్కింగ్‌కు సంబంధించి సోలార్ రూఫ్‌టాప్ విధానాన్ని రూపొందించామని అధికారులు వివరించగా.. వెంటనే టెండర్లు పిలిచి, నిర్మాణం ప్రారంభించాలని ఆదేశించారు.

రేపట్నుంచి ప్రపంచ వరి సదస్సు

- హైదరాబాద్‌లో రెండ్రోజుల పాటు నిర్వహణ
- రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యం: తుమ్మల

హైదరాబాద్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రపంచ వరి సదస్సును నిర్వహిస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ప్రపంచ వరి సదస్సుకు తెలంగాణ ఆతిథ్యం ఇస్తోంది. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో జూన్ 7, 8 తేదీల్లో ప్రపంచ వరి సదస్సు-2024 జరగనుంది. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ(ఫిలిప్పైన్స్), అంతర్జాతీయ కమోడిటీస్ సంస్థ, తెలంగాణ ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో ఉత్పత్తయ్యే సన్నాలకు విదేశాల్లో భారీ డిమాండ్ ఉందని చెప్పారు. ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని కొన్ని దేశాలు వరి దిగుమతుల కోసం భారత్ వైపు చూస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని తెలంగాణ రైతులు ఉపయోగించుకోవాలనే లక్ష్యంగా ప్రపంచ వరి సదస్సును హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ వ్యవసాయ వర్సిటీల నిపుణులు, శాస్త్రవేత్తలు, 30దేశాలకు చెందిన ఎగుమతి, దిగుమతిదారులు, మార్కెటింగ్ సంస్థల ప్రతినిధులు, రాష్ట్రంలోని ఆదర్శ రైతులు ఈ సదస్సులో పాల్గొంటారని మంత్రి తుమ్మల తెలిపారు.

'సమ్మక్కసాగర్' నీటి వినియోగం, లభ్యతపై నివేదిక ఇవ్వండి

- తెలంగాణకు సీడబ్ల్యూసీ లేఖ

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): గోదావరి నదిపై ములుగు జిల్లాలో నిర్మిస్తున్న తుపాకులగూడెం(సమ్మక్క సాగర్) బ్యారేజీ నీటి వినియోగం/లభ్యతపై తాజాగా అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ) తెలంగాణను కోరింది. ఈమేరకు నీటిపారుదల శాఖ అధికారులకు సీడబ్ల్యూసీ లేఖ రాసింది. సమ్మక్క సాగర్ బ్యారేజీ బ్యాక్ వాటర్ నుంచి దేవాదుల ఎత్తిపోతల పథకం కింద 38 టీఎంసీలు తరలించేలా దీన్ని డిజైన్ చేసి అనుమతుల కోసం డీపీఆర్‌ను సమర్పించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం డీపీఆర్.. సీడబ్ల్యూసీలోని అన్ని డైరెక్టరేట్ల పరిశీలన పూర్తయి కీలకమైన హైడ్రాలజీ, అంతరాష్ట్ర విభాగం వద్ద పెండింగ్‌లో ఉంది. బ్యారేజీ నుంచి నీటి వినియోగం, నీటి లభ్యతపై సీడబ్ల్యూసీ అనుమానాలు వ్యక్తం చేస్తూ ఇటీవలే లేఖ రాసింది. తాజాగా సిమ్యులేషన్ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని కోరింది. రూ.9,257 కోట్లతో చేపట్టిన తుపాకులగూడెం బ్యారేజీ పనులు 95శాతం మేర పూర్తయ్యాయి. ఈ బ్యారేజీ బ్యాక్‌వాటర్‌ను దేవాదుల ఎత్తిపోతల పథకం కింద ఎత్తిపోయడం ద్వారా పూర్వ ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలకు నీరందించనున్నారు. ఈ బ్యారేజీకి సీడబ్ల్యూసీ కీలక అనుమతి దక్కాలంటే ఛత్తీస్‌గఢ్ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) పొందాల్సి ఉంది. తుపాకులగూడెం బ్యారేజీకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వరాదని, ఆ బ్యారేజీతో తమ ప్రాంతంలో ముంపు సమస్య తీవ్రంగా ఉంటుందని గతంలోనే సీడబ్ల్యూసీకి ఛత్తీస్‌గఢ్ ఫిర్యాదు చేసింది. 2021 సెప్టెంబరులో తెలంగాణ ప్రభుత్వం డీపీఆర్‌ను దాఖలు చేయగా.. ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలతో ముందుకు కదల్లేదు.

కేంద్ర మంత్రి పదవులు ఎవరెవరికి?

- బీజేపీలో జోరుగా సాగుతున్న చర్చ
- 2-3 పదవులు దక్కే అవకాశం
- కిషన్‌రెడ్డికి ఈసారి కీలకశాఖ!
- ఇతరుల్లో బండి, డీకే అరుణ, ఈటల
- త్వరలోనే పార్టీకి రాష్ట్ర నూతన సారథి
- మంత్రి పదవి రాకుంటే ఈటలకు చాన్స్

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీజేపీ అనూహ్యంగా 8 ఎంపీ స్థానాలను గెలుచుకున్న నేపథ్యంలో కేంద్ర క్యాబినెట్‌లో ఎవరెవరికి బెర్త్ లభించనుంది? మోదీ తన క్యాబినెట్‌లో తెలంగాణ నుంచి ఎవరికి అవకాశం ఇవ్వబోతున్నారు? ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి భారీ విజయం సాధించిన దృష్ట్యా, కేంద్ర క్యాబినెట్ కూర్పునకు సంబంధించి తెలంగాణ కోటాపై ఎలాంటి ప్రభావం పడనుంది? వంటి ప్రశ్నలపై రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. మరోవైపు, దీనిపై రాష్ట్ర బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. భవిష్యత్తులో తెలంగాణలో అధికారం కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ అగ్రనాయకత్వం కేంద్ర క్యాబినెట్ పదవుల కేటాయింపు, రాష్ట్ర పార్టీ సారథ్య బాధ్యతలపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ 4 ఎంపీ సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. దీంతో కేంద్ర మంత్రివర్గంలో ఒక పదవి (కిషన్‌రెడ్డికి) లభించింది. ఈసారి 8 సీట్లు గెలుచుకున్నందున మంత్రి పదవులు కూడా రెట్టింపు అవుతాయని బీజేపీ నేతలు ఆశిస్తున్నారు. పార్టీ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం ప్రకారం, ఒక క్యాబినెట్ మంత్రి పదవితో పాటు ఒకటి లేదా రెండు సహాయ మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. మంత్రి పదవులకు సంబంధించి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, డీకే అరుణ, ఈటల రాజేందర్ పేర్లు పరిశీలించవచ్చన్న అభిప్రాయాలున్నాయి. సికింద్రాబాద్ నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించిన కిషన్‌రెడ్డికి ఈసారి కేంద్ర క్యాబినెట్‌లో కీలకశాఖ లభించవచ్చని తెలుస్తోంది. బండి సంజయ్, డీకే అరుణ, ఈటలల్లో ఒకరికి లేదా ఇద్దరికి పదవులు లభించవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

కేసీఆర్ మెజారిటీని అధిగమించిన బండి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండి సంజయ్, కరీంనగర్ నుంచి వరుసగా రెండోసారి గెలవడంతో పాటు క్రితంసారి కంటే ఈసారి మూడింతలు ఎక్కువ మెజారిటీ సాధించారు. అంతేగాక, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్ నుంచి పోటీ చేసి సాధించిన మెజారిటీని కూడా సంజయ్ అధిగమించారు. నాడు కేసీఆర్ 2 లక్షల మెజారిటీ సాధించగా బండి సంజయ్ 2,25,509తో గెలిచారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలుగా ఉన్న డీకే అరుణ, అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థిని సమర్థంగా ఢీకొని ఉత్కంఠ పోరులో విజయం సాధించారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నా, పలు మండలాల్లో బీజేపీ క్యాడర్ బలహీనంగా ఉన్నా.. వాటన్నింటినీ అధిగమించి డీకే అరుణ విజయ కేతనం ఎగురవేశారు. గత ఎన్నికల్లో 2 లక్షల ఓట్లు సాధించగా, తాజా ఎన్నికల్లో పోటాపోటీగా తలపడి 5 వేల పైచిలుకు మెజారిటీతో గెలిచారు. మరోవైపు, దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరి నుంచి బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు ఈటల రాజేందర్ 3 లక్షలకు పైగా మెజారిటీతో విజయం సాధించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం మంత్రిగా కొనసాగిన అనుభవం ఆయనకు ఉంది. పార్టీ అగ్రనేతలు మోదీ, అమిత్‌షాలతో సాన్నిహిత్యం ఉంది.

కొత్త సారథి నియామకం త్వరలో..

రాష్ట్ర బీజేపీ నూతన సారథి నియామకం త్వరలో ఉంటుందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి గత జూలైలో నియమితులయ్యారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో, మరో సీనియర్ నేతకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించవచ్చని సమాచారం. ఈటల రాజేందర్‌కు కేంద్ర క్యాబినెట్‌లో బెర్త్ దక్కకపోతే రాష్ట్ర పార్టీ సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

చంపి పీక్కు తిన్నాయి!!

- వీధి కుక్కల దాడి.. ఆరేళ్ల బాలుడి మృతి

మియాపూర్/హైదరాబాద్ సిటీ, జూన్5(ఆంధ్రజ్యోతి): వీధి కుక్కల దాడికి మరో పసిప్రాణం బలైంది. హైదరాబాద్‌లోని మియాపూర్ ప్రాంతానికి చెందిన ఓ ఆరేళ్ల బాలుడిపై దాడి చేసిన వీధి కుక్కలు.. ఆ చిన్నారిని చంపి శరీర భాగాలను పీక్కుతిన్నాయి. ఈ హృదయవిదారక ఘటన మియాపూర్ పోలీసుస్టేషన్ పరిధి మక్తాలో బుధవారం ఉదయం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం.. మియాపూర్ మక్తామహబూబ్‌పేటకు చెందిన సురేష్, శిరీష దంపతులకు సాత్విక్(6) అనే కుమారుడు ఉన్నాడు. శిరీష రెండేళ్ల క్రితం మరణించగా కొడుకు సాత్విక్, తల్లి దేవమ్మతో కలిసి సురేష్ నివాసముంటున్నాడు. సురేష్ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుండగా దేవమ్మ భిక్షాటన చేస్తుంటోంది. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న సాత్విక్ వేసవి సెలవులు కావడంతో ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటున్నాడు. సురేష్ ఉదయాన్నే పనికి వెళ్లిన తర్వాత సాత్విక్‌ను మక్తా వెనక ఉండే చెత్తకార్మికుల పిల్లల వద్ద వదిలేసి దేవమ్మ భిక్షాటనకు వెళుతుంటోంది. సాత్విక్, ఇతర చిన్నారులు అక్కడి డంపింగ్ యార్డ్ పరిసరాల్లో ఆడుకుంటూ ఉంటారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేటప్పుడు దేవమ్మ సాత్విక్‌ను తిరిగి తీసుకొస్తోంది. అయితే, రోజులాగే మంగళవారం సాయంత్రం ఇంటికి తిరిగొచ్చిన దేవమ్మకు సాత్విక్ జాడ తెలియలేదు. కొడుకు సురేష్‌తో కలిసి చుట్టుపక్కల గాలించినా ఫలితం దక్కలేదు. అయితే, బుధవారం ఉదయం స్థానిక డంపింగ్ యార్డులో చెత్తను వేసేందుకు వచ్చిన కార్మికులు నిర్మానుష్య ప్రదేశంలో ఓ బాలుడిని మృతదేహాన్ని చూశారు. స్థానికుడే కావడంతో అది సాత్విక్ మృతదేహంగా గుర్తించిన చెత్త కార్మికులు విషయాన్ని దేవమ్మ, సురేష్‌తోపాటు పోలీసులకు తెలియజేశారు సాత్విక్ శరీరంపై కుక్కల పంటి గాట్లు ఉండగా పొట్ట చీలి పేగులు బయటకి వచ్చాయి. ఆ గాయాలు, ఘటనా స్థలంలో పరిస్థితులు ఆధారంగా కుక్కల దాడిలో సాత్విక్ మరణించినట్టు నిర్ధారణకు వచ్చారు.

బాలుడిపై కుక్కల దాడి.. తీవ్ర గాయాలు

చిట్యాల:ఇంటి ముందు ఆడుకుంటున్న నాలుగేళ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని భీష్మనగర్‌లో బుధవారం ఈ సంఘటన జరిగింది. భీష్మనగర్‌కు చెందిన స్వరూప, సంపత్ దంపతుల కుమారుడు శివ ఆడుకుంటుండగా రెండు వీధి కుక్కలు దాడిచేశాయి. తీవ్రంగా గాయపడ్డ బాలుడిని ఆస్పత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

సీఎం రేవంత్‌ను కలిసిన సీపీఐ ప్రతినిధి బృందం

హైదరాబాద్, జూన్ 5(ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిని సీపీఐ ప్రతినిధి బృందం బుధవారం కలిసింది. కూటమి తరఫున 8 లోక్‌సభ స్థానాలు, ఉప ఎన్నికలో ఒక ఎమ్మెల్యే స్థానం గెలవడం పట్ల రేవంత్‌కు బృందం అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు ఇండియా కూటమిలోకి రావాలని సూచించారు.

బాబు, నితీశ్ మద్దతే కీలకం

- లేదంటే మోదీ ప్రధాని కాలేరు: నారాయణ

మోదీ ఎన్ని వేషాలు వేసినా బీజేపీ ప్రచారం చేసుకున్నట్లు 400 స్థానాలు సాధించలేకపోయిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, నితీశ్ కుమార్ మద్దతు లేకుండా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి లేదని, మోదీ ప్రధాని అయ్యే అవకాశం లేదని చెప్పారు. రామాలయం నిర్మించామని గొప్పగా ప్రచారం చేసుకున్నా.. అయోధ్యలో కూడా బీజేపీ ఓడిపోయిందని విమర్శించారు. జగన్ దుష్ట పాలన వల్లనే చంద్రబాబు గెలిచారని, పైగా అగ్గిలాంటి టీడీపీకి ఆజ్యం లాంటి పవన్ తోడయ్యారని వ్యాఖ్యానించారు. అప్రజాస్వామిక విధానాలు, నియంత పోకడలే జగన్ ఓటమికి కారణమని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు.

మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేయను

» పార్టీ ఏ పదవి అప్పగించినా పనిచేస్తా: డీకే అరుణ



హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రి పదవి కోసం తాను లాబీయింగ్ చేయనని, పార్టీ ఏ బాధ్యత అప్పగించినా పని చేస్తానని బీజేపీ సీనియర్ నేత, ఆ పార్టీ నుంచి ఎంపీగా గెలిచిన డీకే అరుణ అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఎన్నికలు అయిపోయాయని, రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రతి ఇంటికీ బీజేపీ చేరిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన బీజేపీ.. ముఖ్యమంత్రి రేవంత్ రాజీనామా చేయాలని కోరడం లేదన్నారు. హద్దులు దాటి సీఎం రేవంత్ రిజర్వేషన్లపై అబద్ధాలు ప్రచారం చేశారని విమర్శించారు. ఈ నెల 8వ తేదీన పార్లమెంట్ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేస్తానని ఆమె తెలిపారు.

గెలవడం చేతకాక ఉద్దెర మాటలు: రఘునందన్



హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): సొంత జిల్లాలో, తాను ఇన్‌చార్జిగా ఉన్న చేవెళ్ల, తాను ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గాల్లో గెలిపించుకోని చేతకాని వ్యక్తి ఉద్దెర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. నోట్ల కట్టలతో దొరికిన దొంగకు బీజేపీని విమర్శించే స్థాయి లేదన్నారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి ఎలా పడతాయని ప్రశ్నించారు. ఒకే విమానంలో హరీశ్‌రావు, రేవంత్ రెడ్డి ప్రయాణం చేశారని, దీనిపై ఇంతవరకు ఎందుకు సమాధానం చెప్పడంలేదని నిలదీశారు. రేవంతే బీఆర్ఎస్ నాయకులతో ములాఖత్ అయ్యారని ఆరోపించారు. తనను విమర్శించే ముందు నోరు, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.

మావోలకు వ్యతిరేకంగా...
ములుగు ఏజెన్సీ ప్రజల భారీ ర్యాలీ

» అమాయకులను బలి తీసుకోవద్దని నినాదాలు

వాజేడు, జూన్ 5: "పోరాటమంటే మనుషులను చంపడమేనా..? అమాయకులను బలితీసుకోవద్దు" అంటూ మావోయిస్టులకు వ్యతిరేకంగా ములుగు జిల్లా ఏజెన్సీలోని పలు మండలాలకు చెందిన ప్రజలు నినదించారు. మావోయిస్టులకు వ్యతిరేకంగా వాజేడు మండలం జగన్నాథపురంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. జగన్నాథపురం గ్రామానికి చెందిన ఇల్లెందుల ఏసు సోమవారం కట్టెల కోసం వెళ్లి మావోయిస్టులు అమర్చిన మందుపాతరకు బలయ్యాడు. ఈ ఘటనపై ఏజెన్సీ గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వాజేడు, వెంకటాపురం (నూగూరు), ఏటూరునాగారం, మంగపేట మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు బుధవారం జగన్నాథపురంలో జాతీయ రహదారిపైకి వచ్చి నక్సల్స్‌కు వ్యతిరేకంగా భారీ ప్రదర్శన, నినాదాలు చేశారు.

బీడీ ఆకుల సేకరణకు రేటు ఖరారు

» 50 ఆకుల వెయ్యికట్టలకు రూ.3 వేలు

హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): బీడీ ఆకుల సేకరణ, వాటికి ధరల నిర్ణయానికి ప్రభుత్వం నియమించిన సలహా సంఘం(అడ్వైజరీ కమిటీ) బీడీ ఆకుల సేకరణ రేట్లను ఖరారు చేసింది. ఈమేరకు అడవులు, పర్యావరణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ ప్రభుత్వానికి అందించిన నివేదిక ఉన్నతాధికారులు పరిశీలించిన అనంతరం ధరలను ఖరారు చేశారు. 50 బీడీ ఆకులతో ఒక కట్ట కడతారు. అలా కట్టిన వెయ్యి కట్టలకు రూ.3 వేల చొప్పున ధర చెల్లించాలని నిర్ణయించారు. జూన్ 30తో బీడీ ఆకుల సేకరణ సీజన్ ముగుస్తున్న నేపథ్యంలో ఈ రేటు ఖరారు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చిత్రపురి కేసుపై పోలీసుల సీరియస్

» పరారీలో కమిటీ సభ్యులు

» ఆర్థిక నేరాల పరిశోధనా విభాగానికి బదిలీ చేసే యోచన

రాయదుర్గం, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): చిత్రపురి కాలనీ హౌసింగ్ సొసైటీలో జరిగిన అక్రమాల్లో నిందితులైన కమిటీలోని కొందరు సభ్యులు ఇంకా పరారీలో ఉన్నారు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారు. దీంతో పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకోవడంతో పాటు ఆర్థిక నేరాల పరిశోధనా విభాగానికి బదలాయించేందుకు యోచిస్తున్నట్లు తెలిసింది. చిత్రపురిలో ప్లాట్ల కోసం సొసైటీకి డబ్బులు కట్టి మోసపోయిన బాధితులు రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. విచారణలో సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ అక్రమాలు తేలడంతో గత నెలలో ఆయన్ను అరెస్టు చేశారు. ఈ కేసులో అనేకమైన అంశాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. చిత్రపురి కాలనీలో సుమారు 4300 ప్లాట్లు నిర్మాణం చేయగా, వాటిని సొసైటీలోని సభ్యులకు కేటాయించకుండా అక్రమంగా ఇతరులకు కేటాయించినట్లు విచారణలో తేలినట్లు తెలిసింది. పోలీసుల విచారణలో ఇప్పటి వరకు వచ్చిన లెక్కల ప్రకారం సుమారు మూడు వందల మందిని అక్రమంగా సభ్యులుగా చేర్చుకుని వారి నుంచి రూ.15 లక్షల నుంచి రూ. 40 లక్షల మేర సుమారు రూ. 100 కోట్ల వరకు వసూళ్లు చేసినట్లుగా తెలిసింది. ఓ వైపు సొసైటీ సభ్యుల నుంచి డబ్బులు వసూలు చేసి అక్రమ మార్గంలో వాటిని ఇతర ఖాతాలోకి తరలించడం, సొసైటీ ఖజానా ఖాళీ చేయడం చేశారు. అయితే నిందితుల నుంచి డబ్బులు రాబట్టి బాధితులకు న్యాయం చేయాలంటే మరింత లోతైన విచారణ చేయాల్సి ఉందని, అన్ని కోణాల్లో కేసును విచారించేందుకు ఆర్థిక నేరాల పరిశోధన విభాగానికి కేసును బదిలీ చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు సమాచారం.

నా ఎత్తు ఎంతో నాకు తెలుసు..!

కూటమి ప్రధాని అభ్యర్థి రేసుపై స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు



చెన్నై, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించినప్పటికీ.. ఊహించని పరిణామాలు ఎదురైతే ఇండియా కూటమి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే ప్రధాని మంత్రి ఎవరు..? అనే చర్చ కూడా నడుస్తోంది. దీని గురించి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను ప్రశ్నించగా ఆయన 'నా ఎత్తు ఎంతో నాకు తెలుసు' అంటూ ఆసక్తికర సమాధానమిచ్చారు. ఢిల్లీలో 'ఇండియా' కూటమి సమావేశంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం చెన్నై విమానాశ్రయానికి వచ్చిన స్టాలిన్‌ను 'ఒకవేళ ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. మిమ్మల్ని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించే అవకాశముందా..?' అని మీడియా ప్రశ్నించగా.. 'నా ఎత్తు ఎంతో నాకు తెలుసు..' అంటూ ఆయన బదులిచ్చారు. దివంగత కరుణానిధిని కూడా ఎవరైనా ఇలాగే అతిశయోక్తులతో ప్రశంసిస్తే.. 'నా ఎత్తు నాకు తెలుసు' అంటూ సున్నితంగా తోసిపుచ్చేవారు. ఇప్పుడు స్టాలిన్ కూడా తన తండ్రిలాగే వ్యాఖ్యానించడంతో మీడియా ప్రతినిధులు ఆశ్చర్యపోయారు.

కాంగ్రెస్ స్థానం పదిలం!

అప్పుడూ.. ఇప్పుడూ 64 సెగ్మెంట్లలో ఆధిక్యం.. కంటోన్మెంట్ గెలుపుతో 65కు పెరిగిన బలం

» కమలం కమాల్.. కారు ఢమాల్

» లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో..

» రాష్ట్రంలో మారిన 2 పార్టీల స్థానాలు



హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల అధికారంలో ఉండి.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా గౌరవప్రదమైన స్థానాలు గెలుచుకున్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికలకు వచ్చేసరికి పాతాళానికి పడిపోయింది. ఆరు నెలల వ్యవధిలో ఆ పార్టీ గ్రాఫ్ గణనీయంగా తగ్గిపోంది. మరోవైపు బీజేపీ గ్రాఫ్ అనూహ్యంగా పైకి ఎగబాకింది. అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం తన స్థానాన్ని నిలబెట్టుకుంది. అంతేకాదు.. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో గెలుపుతో అసెంబ్లీలో తమ సభ్యుల సంఖ్యనూ 65కు పెంచుకుంది. మజ్లిస్ కూడా ఏడు అసెంబ్లీ స్థానాల్లో మెజార్టీ సాధించి పట్టు నిలబెట్టుకోగా.. బీఆర్ఎస్ మాత్రం మూడు స్థానాల్లోనే మెజారిటీ ఓట్లు సాధించగలిగింది. దీంతో మెజారిటీల పరంగా రాష్ట్రంలో నాలుగో స్థానానికి పడిపోయింది. గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక సెగ్మెంట్లలో మాత్రమే బీఆర్ఎస్ మెజార్టీ సాధించింది. ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెలుచుకోగా, బీఆర్ఎస్ 39, బీజేపీ 8, ఎంఐఎం 7 సీట్లలో, సీపీఐ ఒక సీటు గెలుచుకున్న విషయం తెలిసిందే. కానీ, తాజా లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకారం చూస్తే మాత్రం.. సీట్ల లెక్కలన్నీ తారుమారయ్యాయి. కాంగ్రెస్ పార్టీ 2019 పార్లమెంటు ఎన్నికల్లో 3 ఎంపీ సీట్లు గెలుచుకోగా.. ఈసారి మరో ఐదు సీట్లు పెరిగాయి. 8 ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలుచుకొంది.

కాంగ్రెస్ బలం యథాతథం..

రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఓట్లను పరిశీలిస్తే.. తాజాగా గెలిచిన కంటోన్మెంట్‌తో కలిపి 64 అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ ఆధిక్యతను కనబరిచింది. అప్పటికీ ఇప్పటికీ కాంగ్రెస్ బలంలో పెద్దగా మార్పులేదు. భువనగిరి, ఖమ్మం, నల్లగొండ, మహబూబాబాద్ లోక్‌సభ స్థానాల్లో ఆయా నియోజకవర్గాల్లోని మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లలోనూ కాంగ్రెస్ మెజారిటీ సాధించింది. ఇక పెద్దపల్లి, వరంగల్ స్థానాల్లో 6 చొప్పున సెగ్మెంట్లలో, జహీరాబాద్‌లో 5, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లలో 3, సికింద్రాబాద్, మెదక్‌లలో 2 చొప్పున అసెంబ్లీ సెగ్మెంట్లలో, ఆదిలాబాద్, కరీంనగర్, చేవెళ్లలో.. ఒక్కో సెగ్మెంట్‌లో కాంగ్రెస్‌కు ఆధిక్యం దక్కింది. అదనంగా కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలోనూ గెలిచింది. అయితే సీఎం రేవంత్ సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 1,07,429 ఓట్లు రాగా... లోక్‌సభ ఎన్నికల్లో ఈ సెగ్మెంట్‌లో 84,414 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 3,988 ఓట్లు రాగా... లోక్‌సభ ఎన్నికల్లో 62,560 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లోలో 74,897 ఓట్లు రాగా... ఇప్పుడు 15,958 ఓట్లే రావటం గమనార్హం.

బీఆర్ఎస్ ఆధిక్యం మూడు స్థానాల్లోనే...

బీఆర్ఎస్‌కు గత అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు రాగా, తాజా లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేకపోయింది. అయితే పైగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో మాత్రమే ఆధిక్యం పొందగలిగింది. అవి కూడా మెదక్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోనివే! పార్టీ అధినేత కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లో... అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 1,11,648 ఓట్లు రాగా... లోక్‌సభ ఎన్నికల్లో 85,432 ఓట్లే వచ్చాయి. 26,216 ఓట్లు తగ్గినా... ఆధిక్యం మాత్రం గులాబీ పార్టీకే లభించింది. హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేటలో... అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 1,05,514 ఓట్లు రాగా... లోక్‌సభ ఎన్నికల్లో 65,501 ఓట్లు వచ్చాయి. 40,013 ఓట్లు తగ్గాయి. అయినా బీఆర్ఎస్‌కే ఆధిక్యం వచ్చింది. బీజేపీకి అసెంబ్లీ ఎన్నికల్లో 23,201 ఓట్లు వస్తే... లోక్‌సభ ఎన్నికల్లో 62,823 ఓట్లకు పెరిగాయి. కాంగ్రెస్‌కు 10 వేల ఓట్లు పెరిగాయి. ఇక కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న దుబ్బాకలో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 97,879 ఓట్లు.. ఇప్పుడు 66,714 ఓట్లు వచ్చాయి. అయినా బీఆర్ఎస్‌కే ఆధిక్యం లభించింది. ఇక్కడ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 50,873 ఓట్లు, కాంగ్రెస్‌కు 31,641 ఓట్లు వచ్చాయి.

కేటీఆర్ ఇలాకాలో బీజేపీకి ఆధిక్యం..

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య ఫలితాలు సాధించింది. 2019 ఎన్నికల్లో 4 ఎంపీ సీట్లు గెలుచుకున్న ఆ పార్టీ.. ఇప్పుడు ఆ సంఖ్యను రెట్టింపు (8) చేసుకుంది. ఏకంగా 45 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆధిక్యం సాధించింది. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో, చేవెళ్ల, కరీంనగర్, ఆదిలాబాద్‌లలో 6 చొప్పున సెగ్మెంట్లలో, మహబూబ్‌నగర్, నిజామాబాద్, సికింద్రాబాద్‌లలో 4 చొప్పున సెగ్మెంట్లు, మెదక్, జహీరాబాద్‌లలో 2 చొప్పున, పెద్దపల్లి, వరంగల్, నాగర్‌కర్నూల్, హైదరాబాద్‌లలో ఒక్కొక్కటి చొప్పున అసెంబ్లీ సెగ్మెంట్లలో బీజేపీకి మెజార్టీ లభించింది. బీఆర్ఎస్ నుంచి బీజేపీకి క్రాస్ ఓటింగ్ జరగగా, కొంతమేరకు కాంగ్రెస్ ఓట్లు కూడా క్రాస్ అయ్యాయి. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంటులోనూ బీజేపీ ఆధిక్యం సాధించింది. సిరిసిల్లలో బీజేపీకి 72,559 ఓట్లు వచ్చాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 18,326 ఓట్లు రాగా.. ఇప్పుడు 54,231 ఓట్లు పెరిగాయి. బీఆర్ఎస్‌కు అప్పుడు 89,224 ఓట్లు రాగా... ఇప్పుడు 65,811 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 59,557 ఓట్లు రాగా... లోక్‌సభ ఎన్నికల్లో 33,610 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలుండగా.. లోక్‌సభ ఎన్నికల్లోనూ ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆధిక్యం లభించింది. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో 6, సికింద్రాబాద్‌లో ఒక సెగ్మెంట్‌లో మెజారిటీ దక్కింది.



ఓట్ల లెక్కింపు చేపడుతున్న అధికారులు

తొలి రౌండ్‌లో 7670 ఓట్లతో తీన్మార్ మల్లన్న ముందంజ

» కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

నల్లగొండ, జూన్ 5: వరంగల్- ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. తొలిరౌండ్ పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) 7670 ఓట్లతో ముందంజలో ఉన్నారు. తొలిరౌండ్‌లో తీన్మార్ మల్లన్నకు 36,210, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి 28,540, బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి 11,395, స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్‌కు 9109 ఓట్లు వచ్చాయి. నల్లగొండ సమీపంలోని అనిశెట్టిదుప్పలపల్లి గోదాముల వద్ద ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ బుధవారం ఉదయం 8 గంటలకు మొదలైంది. గత నెల 27న జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తోపాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 52 మంది పోటీ చేశారు. మొత్తం 3,36,013 ఓట్లను లెక్కించాల్సి ఉంటుంది. ఓట్ల లెక్కింపు కోసం 96 టేబుళ్లు ఏర్పాటు చేసిన అధికారులు ఒక్కో టేబుల్‌పై వెయ్యి ఓట్ల చొప్పున లెక్కిస్తున్నారు. ప్రతీ రౌండ్‌లో 96 వేల ఓట్లు లెక్కింపు పూర్తి అవుతుంది. ఈ లెక్కన నాలుగు రౌండ్లలో మొదటి ప్రాధాన్య ఓట్ల ఫలితం రానుంది. 25 ఓట్లను ఓ కట్టగా కట్టే ప్రక్రియ బుధవారం సాయంత్రం నాలుగింటికి పూర్తవ్వగా.. ఓట్ల లెక్కింపు సాయంత్రం ఐదు గంటలకు మొదలైంది. ముందుగా తొలి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత ఫలితాలను వెల్లడిస్తారు. ఇందులో విజేత ఎవరో తేలకపోతే నిబంధనల ప్రకారం ద్వితీయ, తృతీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపును ఎలిమినేషన్ ప్రక్రియలో చేపడతారు.

భవిష్యత్తులో బీజేపీ ప్రభుత్వమే

» లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే సంకేతం

» ఇక్కడ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే

» మా ఓటు బ్యాంకు 35శాతానికి పెరిగింది

» రాష్ట్ర అభివృద్ధికి మా వంతు కృషి చేస్తాం

» రేవంత్ ఆరు నెలల్లోనే చీకొట్టించుకున్నారు: ఈటల



హైదరాబాద్, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): "రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. డబ్బు పంపిణీ చేసినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా ఆ పార్టీ ఓటు బ్యాంకు పెరగలేదు. 8 ఎంపీ స్థానాల్లో బీజేపీని గెలిపించిన ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఈ ఫలితాలు భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందనేదానికి సంకేతం. ఇక్కడ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే" అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎంపీగా గెలిచిన ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యావత్ ప్రజానీకం మూడోసారి మోదీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుందని తెలిపారు. రాష్ట్రం నుంచి బీజేపీ ఎంపీలు ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని భావించిన ప్రజలు తమకు 8 స్థానాలు ఇచ్చారన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో 14శాతం ఉన్న బీజేపీ ఓటు బ్యాంకు లోక్‌సభ ఎన్నికల నాటికి 35 శాతానికి పెరిగిందని చెప్పారు. ఆరు నెలల్లోనే సీఎం రేవంత్ ప్రజలతో చీకొట్టించుకున్నారని విమర్శించారు. మల్కాజిగిరి తన సొంత లోక్‌సభ నియోజకవర్గం అని, మహబూబ్‌నగర్ సొంత జిల్లా అని విర్రవీగినా ప్రజలు రేవంత్‌ను నమ్మలేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునేందుకు తన శక్తినంతా వాడినా భంగపాటు తప్పలేదని పేర్కొన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారం చేపడుతుందని వెకిలి మాటలు మాట్లాడటం తగదన్నారు. ఏ స్థానం కూడా పార్టీలకు, వ్యక్తులకు జాగీరు కాదని, బీజేపీ తరఫున గెలిచిన వారంతా అనుభం ఉన్నవారేనని తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ తప్ప మిగతా స్థానాల్లో బీజేపీ రెండో స్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందే చంద్రబాబు ఎన్డీయే కూటమిలో చేరారని.. ఎవరి డిమాండ్లు వారికి ఉన్నాయని పేర్కొన్నారు. సంపూర్ణ మెజారిటీతో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేకపోతే ప్రజలే ఎన్నికల సమయంలో బండకేసి కొడతారని, ఇందుకు పక్క రాష్ట్రంలో వచ్చిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని ఆయన అన్నారు.

అడిగితే మంత్రి పదవి ఇస్తారా..?

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మీరు మంత్రి పదవి అడుగుతారా అని ఈటలను విలేకరులు ప్రశ్నించగా.. అడిగితే మంత్రి పదవి ఇస్తారా అని ఆయన ప్రశ్నించారు. అలాంటి ప్రశ్నలు తనను అడగొద్దని చెప్పారు. పదవులు ఇవ్వడానికి ఒక లెక్క, పత్రం ఉంటుందని, ప్రయత్నిస్తే పదువులు రావని ఆయన అన్నారు.

తొలకరి పలకరింపు

హైదరాబాద్‌లో భారీ వర్షం.. సంగారెడ్డిలో గంటపాటు ఎడతెరిపి లేని వాన

» హైదరాబాద్‌లో రోడ్లను ముంచెత్తిన వరద.. స్తంభించిన ట్రాఫిక్

» మైత్రీవనంలో మునిగిన కార్లు, బైక్‌లు

» ఎర్రమంజిల్‌లో తెరుచుకోని మెట్రో తలుపులు.. ఎల్బీనగర్‌లో ఎగ్జిట్ కష్టాలు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)



అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాను ముంచెత్తిన వరద

నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్రాన్ని తొలకరి పలకరించింది. పలు జిల్లాల్లో బుధవారం వర్షాలు కురిశాయి. సాయంత్రం వేళ గంటన్నర పాటు కుండపోత వానతో హైదరాబాద్ తడిసి ముద్దయింది. ప్రధాన రహదారులను వరద ముంచెత్తింది. బేగంబజార్‌లో అత్యధికంగా 8.8, బండ్లగూడలో 8.1, సర్దార్ మహల్‌లో 8 సెం.మీ. వర్షపాతం నమోదైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలుచోట్ల భారీ వర్షం పడింది. సూర్యాపేట జిల్లా మద్దిరాల (5 సెంమీ.), యాదాద్రి జిల్లా చౌటుప్పల్ (4 సెం.మీ.)లో రెండు గంటల పాటు ఎడతెరిపి లేని వాన కురిసింది. వలిగొండలో మోస్తరు వర్షం పడింది. సంగారెడ్డిలో ఉరుములు, మెరుపులతో గంటసేపు వాన కురవడంతో రోడ్లన్నీ జలమయ్యాయి.

నాలుగు గంటలు ట్రాఫిక్ నరకం

భారీ వర్షం హైదరాబాద్‌లో చిక్కులు తెచ్చిపెట్టింది. హయత్‌నగర్ నుంచి కూకట్‌పల్లి వరకు, ఉప్పల్ నుంచి గచ్చిబౌలి దాక కిలోమీటర్ల మేర వాహనాలు భారీగా బారులు తీరాయి. మైత్రీవనం చౌరస్తాను వరద ముంచెత్తింది. కార్లు, ద్విచక్ర వాహనాలు సగానికిపైగా మునిగాయి. రెండు గంటలకు పైగా ట్రాఫిక్ జామ్ అయింది. సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ట్రాఫిక్ సమస్య నెలకొంది. బేగంబజార్, బండ్లగూడ, కూకట్‌పల్లి, యూసుఫ్‌గూడ, కృష్ణానగర్, ఖైరతాబాద్, విజయ్‌నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మోతీనగర్, బాచుపల్లి, శేరిలింగంపల్లి, బేగంబజార్‌లో విద్యుత్తుకు అంతరాయం వాటిల్లింది.

చుక్కలు చూపిన మెట్రో



వర్షం నేపథ్యంలో ప్రజలు మెట్రో రైల్ వైపు మొగ్గుచూపారు. పరిమితికి మించడంతో ఊపిరాడని పరిస్థితి నెలకొంది. రాత్రి 10.30 వరకు రద్దీ కొనసాగింది. ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వెళ్తున్న సర్వీస్.. ఎర్రమంజిల్ స్టేషన్‌లో ఆగాక 10 నిమిషాలు డోర్లు తెరుచుకోలేదు. ప్రయాణికులు డోర్లు కొడుతూ కేకలు వేయడంతో ఆందోళన నెలకొంది. కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. ఇక్కడ సమస్య పరిష్కరించినప్పటికీ సిగ్నలింగ్ ఇబ్బందితో మిగతా రైళ్లు నెమ్మదిగా నడిచాయి. ఎల్బీనగర్ స్టేషన్‌లో రాత్రి ప్లాట్‌ఫారంలపై నుంచి బయటకు వెళ్లే మెషిన్లు పనిచేయకపోవడంతో 20 నిమిషాలు ప్రయాణికులు ఆగిపోయారు.

మామిడి చెట్టుపై పిడుగుతో బాలుడు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం సీతానగరం గ్రామానికి చెందిన బదిర బాలుడు మేకల సంతోష్ (13) పిడుగుపాటుతో చనిపోయాడు. సమీప బంధువులు గొగ్గల రంజిత్, శివశంకర్, శివశంకర్‌తో మామిడి చెట్టు నీడలో ఆడుకుంటూ కాయలు సేకరిస్తుండగా.. గాలి, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసి పిడుగుపడింది. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సంకేపల్లిగూడలో బేగరి వెంకటయ్య (45) పిడుగుపాటుతో చనిపోయాడు. చేవెళ్ల మండలం గుండాలకు చెందిన ఇతడు పనికోసం షాద్‌నగర్ వచ్చాడు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లిలో పిడుగు పడి ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలం కొత్తగూడెంలో పిడుగు పడి మూడు ఎద్దులు, నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం పూల్యాతండా, నీరుటువానిగూడెంలో 20 మేకలు మృత్యువాత పడ్డాయి.



మంగళ్‌హాట్ ఆళ్లబండ గుట్టల్లో బండరాయి పడి మృతి చెందిన చిన్నారి

వలస కూలీ ఇంట్లో విషాదం..

నిద్రిస్తున్న చిన్నారిపై రాయి పడి మృతి చెందిన ఘటన హైదరాబాద్ మంగళ్‌హాట్‌లో జరిగింది. ఆళ్లబండ గుట్టలో బిహార్‌కు చెందిన మహ్మద్ షౌకత్ భార్య తంజీర్ బేగంతో జీవిస్తున్నాడు. మంగళవారం అర్ధరాత్రి భారీ వర్షానికి గుట్టపై నుంచి దొర్లిన బండరాయి షౌకత్ కూతురు (2)పై పడడంతో తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు చిన్నారులకు గాయాలయ్యాయి.

ఐదు జిల్లాలకు భారీ వర్షాలు

నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని నారాయణపేట, ఏపీలోని నర్సాపూర్ మీదుగా వెళ్తున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే 3-4 రోజుల్లో కర్ణాటకలోని ఇతర ప్రాంతాలు, తెలంగాణ, కోస్తాంధ్రలోని మరికొన్ని ప్రాంతాల్లో ప్రవేశించ వచ్చని వెల్లడించింది. వచ్చే రెండు రోజుల్లో తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. నల్లగొండ, సంగారెడ్డి, మెదక్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడా పది సెంటీమీటర్ల లోపు వర్షాలు కురవొచ్చని చెప్పింది.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No. 70, Jubilee Hills, Hyderabad-500033. Editor: **K. Srinivas**. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. **Managing Director: Vemuri Radha Krishna**, Founder: K.L.N.Prasad.*


సిడాక్‌లో పీజీ డిప్లొమాలు

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
హైదరాబాద్ ● గురువారం 6 జూన్ 2024
diksuchi@andhrajyothy.com

పుణెలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్(సిడాక్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా(పీజీ డిప్లొమా) ఆగస్టు సెషన్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇవి 24 వారాల వ్యవధి గల ఫుల్ టైం ప్రోగ్రామ్‌లు. సంస్థ నిర్దేశించిన మేరకు కోర్సులను ఆన్‌లైన్/ఫిజికల్ మోడ్‌లో నిర్వహిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా థియరీ సెషన్స్, ల్యాబ్ సెషన్స్, ప్రాజెక్ట్ వర్క్‌లు ఉంటాయి. వీటిని సి-డాక్, ఐసీటీ సంస్థలకు చెందిన నిపుణులు నిర్వహిస్తారు. ఆప్టిట్యూడ్, కమ్యూనికేషన్ అండ్ ఇంటర్వ్యూ స్కిల్స్ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఉంటుంది. సంస్థ నిర్వహించే కామన్ అడ్మిషన్ టెస్ట్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్ సౌకర్యం ఉంది. హైదరాబాద్ సెంటర్లో మహిళలకు మాత్రమే హాస్టల్ అందుబాటులో ఉంది.

కోర్సులు

- పీజీ డిప్లొమా ఇన్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (పీజీ-డీఏసీ)
- పీజీ డిప్లొమా ఇన్ బిగ్ డేటా అనలిటిక్స్(పీజీ-డీబీడీఏ)
- పీజీ డిప్లొమా ఇన్ ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్ (పీజీ-డీఈఎస్‌డీ)
- పీజీ డిప్లొమా ఇన్ ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ(పీజీ-డీఐటీఐఎస్ఎస్)
- పీజీ డిప్లొమా ఇన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (పీజీ-డీఏఐ)
- పీజీ డిప్లొమా ఇన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(పీజీ-డీఐఓటీ)
- పీజీ డిప్లొమా ఇన్ వీఎల్ఎస్ఐ డిజైన్(పీజీ-డీవీఎల్ఎస్ఐ)



- పీజీ డిప్లొమా ఇన్ మొబైల్ కంప్యూటింగ్(పీజీ-డీఎంసీ)
- పీజీ డిప్లొమా ఇన్ అడ్వాన్స్‌డ్ సెక్యూర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్(పీజీ-డీఏఎస్ఎస్‌డీ)
- పీజీ డిప్లొమా ఇన్ రోబోటిక్స్ అండ్ అలైడ్ టెక్నాలజీస్(పీజీ-డీఆర్ఏటీ)
- పీజీ డిప్లొమా ఇన్ హెచ్‌పీసీ సిస్టం అడ్మినిస్ట్రేషన్(పీజీ-డీహెచ్‌పీసీఎస్ఏ)
- పీజీ డిప్లొమా ఇన్ ఫిన్‌టెక్ అండ్ బ్లాక్ చెయిన్ డెవలప్‌మెంట్(పీజీ-డీఎఫ్‌బీడీ)
- పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఫోరెన్సిక్స్(పీజీ-డీసీఎస్ఎఫ్)
- పీజీ డిప్లొమా ఇన్ అన్‌మాన్‌డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ ప్రోగ్రామింగ్(పీజీ-డీయూఏఎస్‌పీ)

ట్రెయినింగ్ సెంటర్లు: హైదరాబాద్, బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, ఇండోర్, గువహటి, జైపూర్, కరాడ్, కొచ్చి, కోల్‌కతా, ముంబై, నవీ ముంబై, నాగ్‌పూర్, నాసిక్, న్యూఢిల్లీ, నోయిడా, పట్నా, పుణె, సిల్చార్, తిరువనంతపురం.

సీట్ల వివరాలు: హైదరాబాద్ సెంటర్లో మొత్తం 540 సీట్లు ఉన్నాయి. అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ 140, బిగ్ డేటా అనలిటిక్స్‌లో 60, ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్ 120, ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ 40, వీఎల్ఎస్ఐ డిజైన్ 40, అడ్వాన్స్‌డ్ సెక్యూర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ 80 సీట్లు, అన్‌మాన్‌డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ ప్రోగ్రామింగ్ 60 సీట్లు ఉన్నాయి. ఈ కోర్సులను ఫిజికల్ మోడ్‌లో నిర్వహిస్తారు.

- ఇతర సెంటర్లలోని కోర్సులు, సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

హైదరాబాద్ సెంటర్ కోర్సుల అర్హత వివరాలు: గుర్తింపు పొందిన కళాశాల నుంచి ఐటీ/కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్/టెలి కమ్యూనికేషన్స్/ఎలక్ట్రికల్/ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగాల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు; కంప్యూటర్ సైన్స్/ఐటీ/ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో ఎమ్మెస్సీ/ఎంఎస్ పూర్తిచేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. అడ్వాన్స్‌డ్ సెక్యూర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ కోర్సుకు ఎంసీఏ ఉత్తీర్ణులు; అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ కోర్సులకు ఏదేని ఇంజనీరింగ్ డిగ్రీ/ఎంసీఏ/ఎంసీఎం/డిగ్రీ(ఐటీ/కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్)/పీజీ (ఫిజిక్స్/మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్/మేనేజ్‌మెంట్) పూర్తిచేసినవారు; ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సిస్టమ్స్ అండ్ సెక్యూరిటీ కోర్సుకు పీజీ(మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్)/ఎంసీఏ ఉత్తీర్ణులు; అన్‌మాన్‌డ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్ ప్రోగ్రామింగ్‌కు ఏదేని ఇంజనీరింగ్ డిగ్రీ/ఎంసీఏ/ఎంసీఎం/పీజీ డిగ్రీ(ఫిజిక్స్/మేథమెటిక్స్/స్టాటిస్టిక్స్) / డిగ్రీ(ఐటీ/కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్)తో పాటు పీజీ(మేనేజ్‌మెంట్) పూర్తిచేసినవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. డిగ్రీ/పీజీ స్థాయిలో కనీసం 55 శాతం మార్కులు ఉండాలి. అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ కోర్సుకు మాత్రం 50 శాతం మార్కులు చాలు.

సిడాక్ కామన్ అడ్మిషన్ టెస్ట్ వివరాలు: ఇందులో ఎ, బి, సి అనే మూడు సెక్షన్‌లు ఉంటాయి. ఒక్కో సెక్షన్‌కు పరీక్ష సమయం గంట. ప్రతి సెక్షన్‌లో 50 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నలన్నీ ఆంగ్ల మాధ్యమంలో ఉంటాయి. 'ఎ' సెక్షన్‌లో ఇంగ్లీష్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, కంప్యూటర్ ఫండమెంటల్స్-ప్రోగ్రామింగ్ అంశాల నుంచి; 'బి' సెక్షన్‌లో సీ-ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, ఆబ్జెక్ట్ ఓరియంటెడ్ ప్రోగ్రామింగ్ కాన్సెప్ట్స్, ఆపరేటింగ్ సిస్టమ్స్, నెట్‌వర్కింగ్, బిగ్ డేటా&ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశాల నుంచి; 'సి' సెక్షన్‌లో కంప్యూటర్ ఆర్కిటెక్చర్, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, మైక్రో ప్రాసెసర్స్ అంశాలనుంచి ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు నిర్దేశించారు. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే ఒక మార్కు కోత విధిస్తారు. ఎంబెడెడ్ సిస్టమ్స్ డిజైన్, వీఎల్ఎస్ఐ డిజైన్ కోర్సులకు అన్ని సెక్షన్ల పేపర్లు; మిగిలిన కోర్సులకు 'ఎ', 'బి' సెక్షన్ల పేపర్లు రాయాల్సి ఉంటుంది.

- **దరఖాస్తు ఫీజు:** 'ఎ' సెక్షన్ + 'బి' సెక్షన్ పేపర్లకు రూ.1550; 'ఎ' సెక్షన్ + 'బి' సెక్షన్ + 'సి' సెక్షన్ పేపర్లకు రూ.1750
- **దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 26
- **అడ్మిట్ కార్డ్‌ల డౌన్‌లోడింగ్:** జూలై 2 నుంచి 6 వరకు
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, విజయవాడ
- **సిడాక్ కామన్ అడ్మిషన్ టెస్ట్ తేదీలు:** జూలై 6, 7
- **ఫలితాలు/ర్యాంక్‌లు విడుదల:** జూలై 19
- **మొదటి రౌండ్ కౌన్సెలింగ్:** జూలై 19 నుంచి 29 వరకు
- **రెండో రౌండ్ కౌన్సెలింగ్:** ఆగస్టు 16 నుంచి 22 వరకు
- **రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ:** ఆగస్టు 28
- **పీజీ డిప్లొమా కోర్సులు ప్రారంభం:** ఆగస్టు 29 నుంచి
- **వెబ్‌సైట్:** www.cdac.in

వేద విజ్ఞాన పీఠాల్లో అడ్మిషన్స్

తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)- తెలుగు రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న వేద విజ్ఞాన పీఠాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. వైదిక సంప్రదాయం ప్రకారం ఉపనయనం పూర్తిచేసుకొన్న బాలురు దరఖాస్తు చేసుకోవచ్చు. వేద సంబంధిత కోర్సులకు నిర్దేశించిన ప్రకారం వయసు, విద్యార్హతలు ఉండాలి. అభ్యర్థులు టీటీడీ వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి తాము చేర దలచుకొన్న వేద విజ్ఞాన పీఠానికి పంపుకోవాలి.

వేద విజ్ఞాన పీఠాలు

- ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం, ధర్మగిరి, తిరుమల
- ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం, కీసరగుట్ట, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
- ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం, ఐ.భీమవరం, ఆకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా
- ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం, శ్రీమద్రామాయణ ప్రాంగణం, రామనారాయణ సారిక దగ్గర, విజయనగరం జిల్లా
- ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం, ఎ.ఎం.ఆర్.ఎస్.ఎల్.బీ.సీ క్యాంపస్, పానగల్, రామగిరి, నల్లగొండ జిల్లా
- ఎస్.వి.వేద విజ్ఞాన పీఠం, శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం, కోటప్పకొండ, గురవాయపాలెం పోస్టు, వయా సాతులూరు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా

కోర్సులు-అర్హతలు: రుగ్వేదం(శాకల శాఖ), శుక్ల యజుర్వేదం(కాణ్వశాఖ), కృష్ణ యజుర్వేదం(తైత్తిరీయ శాఖ), సామవేదం (కౌథుమ శాఖ), సామవేదం(జైమినీయ శాఖ), సామవేదం (రాణాయనీయ శాఖ) కోర్సుల వ్యవధి పన్నెండేళ్లు. కృష్ణ యజుర్వేదం(మైత్రాయణీయ శాఖ), అథర్వణ వేదం(శౌనక శాఖ) కోర్సుల వ్యవధి ఏడేళ్లు. వీటికి అయిదోతరగతి ఉత్తీర్ణులైన బాలురు అప్లయ్ చేసుకోవచ్చు. వయసు పది నుంచి పన్నెండేళ్ల మధ్య ఉండాలి. దివ్య ప్రబంధం, వైఖానసాగమం, పాంచరాత్రాగమం, చాత్తాద శ్రీ వైష్ణవ ఆగమం, శైవాగమం, తంత్రసార ఆగమం, రుగ్వేద స్మార్తం(ఆశ్వలాయన), శుక్ల యజుర్వేద స్మార్తం(పారస్కర), కృష్ణయజుర్వేద స్మార్తం(ఆపస్తంబ), వైఖానస స్మార్తం, ఆపస్తంబ పౌరోహిత్యం(స్మార్తం), బోధాయనీయ పౌరోహిత్యం(స్మార్తం) కోర్సుల వ్యవధి ఎనిమిదేళ్లు. కనీసం ఏడోతరగతి ఉత్తీర్ణులు ఈ కోర్సులకు అప్లయ్ చేసుకోవచ్చు. వయసు 12 నుంచి 14 ఏళ్ల మధ్య ఉండాలి.

- **దరఖాస్తు చేరేందుకు చివరి తేదీ:** జూన్ 20
- **వెబ్‌సైట్:** www.tirumala.org

ఆంధ్ర యూనివర్సిటీలో బీఎస్సీ ఆనర్స్+ఎమ్మెస్సీ

ఆంధ్ర యూనివర్సిటీ(విశాఖపట్నం) ఆధ్వర్యంలోని కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ- 'నాలుగేళ్ల బీఎస్సీ ఆనర్స్+ఏడాది ఎమ్మెస్సీ' ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రోగ్రామ్ స్పెషలైజేషన్ 'ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ'. ఏడాదికి రెండు చొప్పున మొత్తం పది సెమిస్టర్లు ఉంటాయి. ఇది సెల్ఫ్ సపోర్ట్ ప్రోగ్రామ్. ఇందులో మొత్తం 44 సీట్లు ఉన్నాయి. వీటిలో నాలుగు సీట్లను ఈడబ్ల్యూఎస్ వర్గానికి కేటాయించారు. అకడమిక్ మెరిట్, కౌన్సెలింగ్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు. ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఉండవు. ఎన్ఈపీ నిబంధనల ప్రకారం ఏటా నిర్దేశిత కోర్సులు పూర్తిచేసి ప్రోగ్రామ్ నుంచి వైదొలగవచ్చు. మొదటి సంవత్సరం సర్టిఫికెట్, రెండో ఏడాది డిప్లొమా, మూడో ఏడాది డిగ్రీ, నాలుగో ఏడాది ఆనర్స్, అయిదో ఏడాది మాస్టర్స్ డిగ్రీ పొందవచ్చు.

అర్హత వివరాలు: గుర్తింపు పొందిన బోర్డు నుంచి మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ/బయాలజీ ప్రధాన సబ్జెక్టులుగా ఇంటర్/పన్నెండో తరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 50 శాతం మార్కులు ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాల అభ్యర్థులకు 45 శాతం చాలు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** రూ.2,000
- **కౌన్సెలింగ్ ఫీజు:** రూ.600
- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** జూన్ 12
- **కౌన్సెలింగ్:** జూన్ 14
- **దరఖాస్తు పంపాల్సిన చిరునామా:** డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్, ఆంధ్ర యూనివర్సిటీ, విజయనగర్ ప్యాలెస్, పెద వాల్తేర్, విశాఖపట్నం-530017
- **వెబ్‌సైట్:** www.andhrauniversity.edu.in

జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో డిప్లొమాలు

హైదరాబాద్-రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ(పీజేటీఎస్ఏయూ)- డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. అగ్రికల్చర్, ఆర్గానిక్ అగ్రికల్చర్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగాలు ఉన్నాయి. అగ్రికల్చరల్ స్ట్రీమ్‌లో తెలంగాణ పాలిసెట్ 2024 ర్యాంక్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలల్లో 260 సీట్లు, అనుబంధ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో 540 సీట్లు ఉన్నాయి. మొత్తం సీట్లలో 85 శాతం సీట్లను స్థానికులకు నిర్దేశించారు. గ్రామీణ పాఠశాలల్లో కనీసం నాలుగేళ్లు చదివిన విద్యార్థులకు ప్రతి విభాగంలో 60 శాతం సీట్లు కేటాయించారు. ఈ ప్రోగ్రామ్‌లను ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు. తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.



డిప్లొమా ఇన్ అగ్రికల్చర్: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ కళాశాలల్లో మొత్తం 240 సీట్లు ఉన్నాయి. జోగిపేటలో బాలికల పాలిటెక్నిక్; బసంత్‌పూర్, జమ్మికుంట, మల్‌తుమ్మెదలలో బాలుర పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయి. వీటితోపాటు పాలెం, పొలాస, కంపసాగర్, మధిర, సిరిసిల్లా, రుద్రూర్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఒక్కోదానిలో 20 సీట్లు; నారాయణపేట పాలిటెక్నిక్ కళాశాలలో 40 సీట్లు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో మొత్తం 390 సీట్లు ఉన్నాయి.

డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్: ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. సంగారెడ్డి-కందిలోని అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లో 20 సీట్లు ఉన్నాయి. మెదక్-తునికి, ఖమ్మం-సత్తుపల్లి, సంగారెడ్డి-తుర్కాల ఖానాపూర్‌లలో ఉన్న అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఒక్కోదానిలో 30 చొప్పున మొత్తం 90 సీట్లు ఉన్నాయి.

డిప్లొమా ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. వికారాబాద్-గింగుర్తిలోని ఏకలవ్య ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్‌లో 60 సీట్లు ఉన్నాయి.

అర్హత వివరాలు: ఆంధ్రప్రదేశ్/తెలంగాణ స్టేట్ బోర్డ్ నిర్వహించే పదోతరగతి పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఎన్ఐఓఎస్, తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీల అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. కనీసం 35 శాతం మార్కులు తప్పనిసరి. అగ్రికల్చరల్ విభాగంలో తెలంగాణ పాలిసెట్ 2024 ర్యాంక్ పొంది ఉండాలి. అభ్యర్థుల వయసు 2024 డిసెంబరు 31 నాటికి 15 ఏళ్లు నిండి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి 22 ఏళ్లు.

ముఖ్య సమాచారం

- **రిజిస్ట్రేషన్ ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1200; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600
- **రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించేందుకు చివరి తేదీ:** జూన్ 25
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 26
- **ఆన్‌లైన్ దరఖాస్తులో కరెక్షన్స్:** జూన్ 27
- **వెబ్‌సైట్:** diploma.pjtsau.ac.in

Kotak Junior Scholarship

Description: Under the CSR initiative on Education & Livelihood by the Kotak Mahindra Group Companies, Kotak Education Foundation invites applications for Kotak Junior Scholarship 2024-25 from Class 10 passed students within the Mumbai Metropolitan Region.

Eligibility: Applicants must have obtained over 85% marks in their Class 10 board examination (SSC/CBSE/ICSE) in 2024.



- They must have secured admission in Class 11 at junior colleges/schools for Arts, Commerce or Science streams in the Mumbai Metropolitan Region (MMR) for the academic year 2024-25.
- The annual family income of applicants must be INR 3,20,000 or below.
- Students must reside within the Mumbai Metropolitan Region (MMR).

Prizes & Rewards: Scholarship of INR 3,500 per month along with mentorship support, academic assistance, career guidance, and exposure visits.

Last Date to Apply: 30-06-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/KJSP2

Aspire Leaders Program

Description: The global Aspire Leaders Program is a fully funded 14-week online leadership program offered by the Aspire Institute. It has been designed to help students unlock their potential and become well-rounded professionals.

Eligibility: This program is open for students within the age group of 18-29 years. The annual household income of the applicants should be less than 8,00,000. Only first-generation learners are eligible to apply for the program.

Participants who have enrolled in or completed an undergraduate program in the last three years can apply. Applicants must have an intermediate level of proficiency in English.

Prizes & Rewards: Free access to training modules, live sessions by Havard faculty, and much more

Last Date to Apply: 03-07-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/ALPS1

SCHOLARSHIP ALERT

Mirae Asset Foundation Scholarship Program

Description: Mirae Asset Foundation invites applications from students who are currently pursuing undergraduate or postgraduate courses across India.

Eligibility: Open to students who are currently pursuing undergraduate or postgraduate courses across India. Applicants must have scored at least 60% in the previous academic year. The annual family income of the applicants must not exceed INR 8,00,000.

Prizes & Rewards: Scholarships up to INR 50,000

Last Date to Apply: 26-06-2024

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/MAFS1

buddy4study.com

లిటిల్స్



అత్యాశఫలం

చక్రపురం అనేఊరిలో గోవిందు అనే యువకుడు పశువులకాపరి ఉండేవాడు. రోజూ కొండ ప్రాంతానికి ఆవులను తోలుకుపోయి, వాటిని మేపి చీకటి పడే వేళకి తిరిగి తీసుకొచ్చేవాడు. వాటిలో తనకు బాగా ఇష్టమైన ఆవు మెడలో గోవిందు ఒక గంట కట్టాడు. ఆ గంట శబ్దం సహాయంతో ఆ ఆవు ఎక్కడున్నా ఎటూ తప్పిపోకుండా గోవిందు దగ్గరకు వచ్చేసేది. ఒక రోజు పక్క ఊరికి చెందిన రాజు అనే వ్యక్తి గోవిందు ఆవును ఎలాగైనా కొట్టేయాలి అనుకుని గోవిందు వద్దకు వచ్చి, నీ ఆవు మెడలో కట్టిన గంట చాలా బాగుంది. నువ్వు అడిగినంత సొమ్ము ఇస్తాను ఆ గంటను నాకు అమ్ముతావా అని అడిగాడు. గోవిందు అతని మాటలకు నవ్వుకుని, ఇతడెవరో ఉత్త వెర్రి బాగుల వాడిలాగా ఉన్నాడు,కేవలం గంట కొనేసి అడిగినంత సొమ్ము ఇస్తా అన్నాడు అనుకుంటూ గంట ఖరీదు కంటే ఎక్కువ సొమ్ము తీసుకుని గంటను అతనికి ఇచ్చివేశాడు. ఆ రోజు సాయంత్రం మిగతా ఆవులన్నీ ఇంటికి వచ్చాయి. కానీ మెడలో గంట లేనిఆవు మాత్రం. రాలేదు గంట కొన్న పక్క ఊరివ్యక్తే ఆవును తీసుకెళ్లి ఉంటాడని ఎంతో ఆలస్యంగా గోవిందుకు స్ఫురించింది. అత్యాశకు పోతే మన దగ్గర ఉన్నది కూడా పోతుంది అనుకుని అపుడు గోవిందు విచారించాడు కానీ ఫలితం లేక పోయింది.


సరైన నీడ ఏది?



7 తేడాలు గుర్తించండి







డైలీ సుడోకు - 325

8		1				5		2
				8		9		
2					1			4
			6				5	
5			8		2			3
	4				9			
6			3					9
		4		7				
1		3				8		6

సుడోకు - 324 సమాధానం

8	2	9	3	6	4	5	1	7
1	4	5	7	8	9	6	2	3
3	6	7	1	5	2	8	4	9
9	8	2	5	3	1	7	6	4
6	3	4	8	9	7	2	5	1
7	5	1	2	4	6	3	9	8
5	9	8	4	2	3	1	7	6
4	7	3	6	1	5	9	8	2
2	1	6	9	7	8	4	3	5

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్నీ బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.